ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 227 పేజీలు: 12 వెల: 6.50

రాష్ట్రపతి, ప్రధాని జోక్యానికి వైద్యుల లేఖ 5లో
టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ 4లో

## ఢిల్లీ లిక్కర్ కేసు
# కేజ్రీవాల్‌కు బెయిలు




### సిఎం ఆఫీసుకు వెళ్లొద్దు.. ఫైళ్లపై సంతకాలు చేయొద్దని షరతు విధించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించి సిబిఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సుమారు ఆరునెలల తర్వాత కేజ్రీవాల్ ఇపుడు తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు.మద్యం విధానానికిసంబంధించి సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్‌చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలుచేసారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వుచేసింది.

శుక్రవారం ఆయనకు షరతులతోకూడిన బెయిల్ మంజూరుచేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10 లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్‌మంజూరయింది. కేసుగురించి బహిరంగ వ్యాఖ్యలుచేయవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లవద్దని అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయవద్దని స్పష్టంచేసింది. కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలుచేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైనదే అయినప్పటికీ చేసిన సమయం మాత్రం సక్రమంగాలేదని, ఇడి కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ అరెస్టు చేయడం సమం >>2

# నష్టం అంచనా 17కు పూర్తి



### వరద ముంపునప్రాంతాల పరిస్థితి అతిజాగ్రత్తగా పరిశీలన
### ప్రతిబాధితునికి ప్రభుత్వసాయం అందుతుంది
### నీట మునిగిన రెండు లక్షలు పైగా ఇళ్లు
### కేంద్రానికి అందిన ప్రాథమిక నివేదిక: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు , అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సీఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే 17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సీఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు మొదటి ఫ్లోర్‌లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్ని పాడై పోయి మొదటి అంతస్తువారికి ఒక మొత్తం రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ.213456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇందులో వరకు 84505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు కార్లు ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 214698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు ఈ సమావేశంలో వివరించారు. ఏపీలో భారీ వర్షాలు,వరదల కారణంగా రూ. 6,882 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్ధంచేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్ అండ్ బీకి రూ. 2,164.5కోట్లు,నీటివనరులశాఖకు రూ.1568.5 కోట్లు, పురపాలకశాఖకు రూ.1,160 కోట్లు, రెవిన్యూ శాఖకు రూ.750 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.201 కోట్లు,పంచాయితీ రోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ. 157.86కోట్లు,గ్రామీణ నీటి సరఫరాకురూ.75.5కోట్లు, ఉద్యానశాఖకు 39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.ఈ అంశాలన్ని కేంద్ర బృందానికి వివరించామన్నారు. కచ్చితంగా కేంద్రం నుంచి మన అంచనాలకు అనుగుణంగా నిధులు వచ్చే విధంగా సమన్వయం చేసుకోవాలన్నారు.

**ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టండి:** వర్షాలు వరదలతో ధ్వంసమైన రోడ్లమరమ్మతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. >>2

## 18న కేబినెట్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం ఈ నెల 18వ తేదిన జరుగుతుంది.సీఎం చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో ఉదయం 11గంటలకు మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా అన్ని ప్రభుత్వ రంగం శాఖల నుంచి ఆయా ప్రతిపాదనలను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు. వీటన్నింటిని ఈ నెల 15వ తేది లోపుగా పంపాలని ఆదేశించారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు హైకోర్టులో ఊరట



**విజయవాడ, సెప్టెంబరు13,ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర భారీ ఊరట లభించింది. ఈయన పాస్‌పోర్టు ప్రక్రియను వెంటనే పరిష్కరించాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.ఆ మేరకు >>2

## విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఎన్ఎస్‌జీ-1 హోదా



**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడ రైల్వేస్టేషన్ కు మరో ఘనత దక్కింది. వార్షికాదాయం రూ.500 కోట్లు అధిగమించి ఎన్ఎస్‌జీ-1 హోదాను సొంతం చేసుకుంది. కీలకమైన అమరావతి రాజధాని పరిధిలోని ఈ >>2

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశంఉందని వాతావరణశాఖ వెల్లడిం >>2

## ఘోర ప్రమాదం
### చిత్తూరుజిల్లా మొగలిఘాట్ రోడ్డులో దుర్ఘటన
### ఏడుగురి మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం
### 33 మందికి తీవ్రగాయాలు




శుక్రవారం మొగలి ఘాట్‌లో ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఇనుప కమ్మీల లోడ్ లారీ

# రెండు లారీలు, బస్సు ఢీ

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిత్తూరు-బెంగళూరు జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్ రోడ్డులో రెండు లారీలు, ఒక బస్సు ఢీకొనడంతో 7మంది దుర్మరణం చెందారు. మరో ఏడు మంది పరిస్థితి విషమంగా వుండటంతో వారిని చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ ఘటనలో మరో 33 మందికి గాయాలు అయ్యాయి. వీరిని సైతం చికిత్స నిమిత్తం చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. బెంగళూరు నుండి చిత్తూరు వైపుకు భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో వస్తున్న లారీ అదుపు తప్పి తిరుపతి నుండి బెంగళూరు వైపుకు ప్రయాణీకులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో లారీ ఆర్టీసీ బస్సు ను ఢీకొనడంతో ఆర్టీసీ బస్సు తన వెనుకవైపు గ్రానైట్ లోడ్డుతో శ్రీకాకుళం నుండి పలమనేరుకు వస్తున్న మరో లారీని ఢీకొంది. ఒకేసారి రెండు లారీలు, ఒక ఆర్టీసీ బస్సు మొగలి ఘాట్‌లో ఢీకొనడంతో అక్కడ ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. ఇనుప కమ్మీల లారీ లోడ్డు ఆర్టీసీ బస్సు పై దూసుకు వెళ్ళడంతో ఆర్టీసీ బస్సు లో ప్రయాణీస్తున్న కొంతమంది ప్రయాణీకులు రోడ్డుపై పడ్డారు. రోడ్డుపై పడ్డ ప్రయాణీకులపై లారీలో వున్న ఇనుప కమ్మీలు ప్రయాణీకులపై పడటంతో ఇనుప కమ్మీల మధ్య కొంతమంది ప్రయాణీకులు చిక్కుకొని నలిగి మృతిచెందారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణీస్తున్న ప్రయాణీకులే అత్యధికులని భావిస్తున్నారు. మొగలి ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు హుటాహుటిన సంఘటనా స్థలంచేరుకున్నారు.కలెక్టర్, ఎస్పీ >>2

## జత్వానీ కేసులో బయల్పడిన
# పోలీసు కుట్ర

### డిజిపి నుండి ప్రభుత్వానికి రిపోర్టు?
### జత్వానీపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదివ్వడానికి ముందే విమాన టికెట్ బుకింగ్
### అడ్డంగా దొరికిన ఐపిఎస్‌లు?



**విజయవాడ క్రైం,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** సినీ నటి కాదండరి జత్వానీ కేసులో ఆమెను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనలో పోలీసుల కుట్ర బయటపడింది. దాంతో ఆ ముగ్గురు ఐపిఎస్‌లు అడ్డంగా దొరికారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ మేరకు డిజిపి ప్రభుత్వానికి రిపోర్టు పంపినట్లు సమాచారం.

**ఎఫ్ఐఆర్‌కు ముందే విమాన టిక్కెట్ల బుకింగ్?:** నటి కాదంబరి జత్వాని వ్యవహారంలో జత్వానీపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయక ముందే ముంబయికి పోలీసులు విమాన టిక్కెట్లు బుక్ చేసుకొని అడ్డంగా దొరికారు. కేసులో ఫిర్యాది అయిన వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు మేరకే ముంబయి నటి కాదంబరి జత్వానీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. అయితే కుక్కల విద్యాసాగర్ ఫిబ్రదరి 2న ఫిర్యాదు చేయగా, డిసిపి రమణమూర్తి,విశాల్‌గున్ని తదితరులతో కూడిన బృందం అదే రోజు 11.30కు ముంబయి బయలుదేరింది. అయితే ఇందులో ఆశ్చర్యపోయే విషయమేమిటంటే ఈ విమాన ప్రయాణ టిక్కెట్లు ఫిబ్రవరి 1న బుక్ చేసినట్లు తెలియవచ్చింది. అంటే పోలీసులు జత్వానీపై కేసు నమోదు చేయడానికి ముందు రోజే పోలీసులు ముంబయికి టిక్కెట్లు బుక్ ఎందుకు చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.దీనిని బట్టి ఇందులో కుట్ర జరిగిందనే విషయం తేటతెల్లమవుతోంది.దీనికి సంబంధించిన నివేదికను డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. కాదంబరి జత్వానీ ముంబయికి చెందిన బడా పారిశ్రామికవేత్తపై లైంగికదాడి కేసు >>2

# మరో 2 'వందేభారత్'లు
### 16న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వినాయక నవరాత్రులకు కానుకను అందించనున్నారు. ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రైలు కనెక్టివిటీని మరింత పెంచేందుకు తీసుకొచ్చిన వందేభారత్ రైళ్ల పరంపరలో భాగంగా మరో రెండు రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 4 వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషనన



నుంచి సేవలందిస్తుండగా... తాజాగా 5వ వందేభారత్ రైలును కూడా ప్రధానమంత్రి కేటాయించారు.ఈ రైలు సికింద్రాబాద్, >>2

# అమరావతిలో ప్రపంచ బ్యాంకు బృందం

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ బ్యాంకు సభ్యుల బృందం రాజధాని అమరావతిలో శుక్రవారం పర్యటించింది. తుళ్లూరులోని టిడ్కో గృహాలు, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ అఖిలభారత సర్వీసు ఉద్యోగులు, విభాగాధి పతులు, మంత్రుల నివాస సముదాయాల నిర్మాణాలు, హైకోర్టు సచివాలయం, సీడ్‌యాక్సెస్ రహదారిని పరిశీలించింది. మందడంలో నూతనంగా ప్రారంభించిన సీఆర్డీఏ కార్యాలయాన్ని బృంద సభ్యులు సందర్శించారు .రాజధానిలో భూసమీకరణ విధానం సీఆర్డీఏ ద్వారా రైతులకు ఇచ్చే వార్షిక కౌలు, రాజధానిలో భూమి లేని పేదలకు ఇచ్చే పింఛన్లు,రైతుల రిటర్న్‌బుల్ ప్లాట్ల గురించి తెలుసుకున్నారు. మందడంలో డ్వాక్రా మహిళలతో మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి వస్తున్న కార్మికుల ఇబ్బందులు, నిర్మాణాలపై అభిప్రాయాలను ప్రపంచ బ్యాంకు బృందం తెలుసుకుంది. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు తమకు సంతృప్తినిస్తున్నాయని రాజధాని రైతులు, రైతు కూలీల సభ్యులకు తెలియజేశారు. ప్రపంచ >>2



శుక్రవారం అధికారులతో సమావేశమైన ప్రపంచబ్యాంకు బృందం

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే
# ఏలేరు వరద
### వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన మాజీ సిఎం జగన్



శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఏలేరు వరద రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే సంభవించిందని మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలోని యు.కొత్తపల్లి మండలంలో ఏలేరు వరద ప్రభావ గ్రామాలైన పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేటలో పర్యటించారు. తొలుత పిఠాపురంలో హెలిపేడ్ వద్ద దిగి రోడ్డు మార్గం ద్వారా ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో అడుగడుగునా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి పిఠాపురం నియోజకవర్గ ప్రజలు నీరాజనం పట్టారు. పర్యటనలో అడుగడుగునా వరద బాధితులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకు >>2

# టిటిడి పాలకమండలి ఇంకెప్పుడు?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకం కావాల్సి న ధర్మకర్తలమండలి జాప్యమవుతుండటంతో, ప్రస్తుతానికి ఐఏఎస్ అధికారుల పాలనతో స్పెసిఫైడ్ అథారిటీ కమిటీనే శరణ్యమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర రెవెన్యూదేవాదాయశాఖ ప్రిన్సిపల్ ప్రధాన కార్యదర్శి, టిటిడి ఇఒ,అదనపు ఇఒలతో ఈ స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుచేసి మరో ఇరవైరోజుల్లో జరగాల్సి న దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారనే చర్చ టిటిడి వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో నూతన ధర్మకర్తలమండలి (టిటిడిబోర్డు)ఏర్పాటుకు మరింత సమయంపట్టే సూచనలున్నాయని, అందుకే దేవుని ఉత్సవాలను ఐఏఎస్ అధికారులతోనే జరిపించి ఆ తరువాత బోర్డు ఏర్పాటు కావచ్చునేది ప్రభుత్వ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో 2014లోనూ విభజన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టి



### స్పెసిఫైడ్ అథారిటీతోనే బ్రహ్మోత్సవాల నిర్వహణ!
### చైర్మన్, సభ్యుల ఎంపికలో ఒత్తిడులే జాప్యానికి కారణం!

ముఖ్యమంత్రిగా ఆ ఏడాది మేనెలలో చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అప్పట్లో కూడా నాలుగునెలల వరకు టిటిడిబోర్డు ఏర్పాటుకాలేదు. 2014 ఆగస్టు 26న అప్పటి రెవెన్యూ దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జగదీశ్ చంద్రశర్మ చైర్మన్‌గా, టిటిడి ఇఒ ఐవైఆర్ కృష్ణారావు కన్వీనర్‌గా 6వ స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటైంది. తదనంతరం తిరుపతికి చెందిన చదలవాడ కృష్ణమూర్తిని చైర్మన్‌గా నియమించిన విషయం విదితమే. 2021 జూన్‌నెలలో అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో తిరిగి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ స్పెసిఫైడ్ అథారిటీని నియమించారు. ఆ ఏడాది టిటిడి ఇఒ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చైర్మన్‌గా, అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డిని కన్వీనర్‌గా నియమించి పాలన సాగించారు. మళ్ళీ రెండు నెలలకు తిరిగి వైవి సుబ్బారెడ్డిని చైర్మన్‌గా నియమించిన విషయం విదితమే. ఇప్పటికే 1999లో ఒక సారి, 2010లో, 2014లో, 2021లో ఇలా ఇప్పటికే ఏడు దఫాలు స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటైంది. 2024 మేలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు మళ్ళీ ప్రమాణస్వీకారం చేసి నాలుగునెలలు కావస్తున్నా పూర్తిస్థాయిలో టిటిడి బోర్డు ఏర్పాటుపై జాప్యం జరుగుతూనే ఉంది. ఇదిగోఅదిగో బోర్డు అంటూ పలువురు ఆశావహులు ఎంతో ఉత్సాహం కనబరిచారు. టిటిడి చైర్మన్‌గా పలువురి పేర్లు పెద్దగా చర్చజరిగాయి. మాజీమంత్రి అశోక్‌గజపతిరాజు, ,ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయవాడ, విశాఖపట్నంకు చెందిన ప్రజాప్రతినిధులు పేర్లు, ఇంకో సినీ నిర్మాత, దర్శకుడు, ఓ టివి ఛానెల్ ఎండి పేరు పుకార్లు హోరెత్తాయి. ఇక సభ్యులుగా పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, మాజీఎమ్మెల్యేలు పేర్లు కూడా వినిపించాయి. అయితే అలాంటిదేమీలేదని, టిటిడి బోర్డు చైర్మన్, సభ్యులపదవుల కోసం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేనాని >>2



శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు

# రెండు లారీలు, బస్సు ఢీ

>> సంఘటనా స్థలంలో సహాయక చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూరు, పలమనేరు, బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రులకు 108 వాహనాల ద్వారా తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఏడు మందికి పైగా పరిస్థితి విషమంగా వుండటంతో వారిని చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర విభాగాల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చదోలు, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలు పరామర్శించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా:** మొగిలి ఘాట్‌లో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒకొక్కరి కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

**రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి**

చిత్తూరు జిల్లా మొగిలి ఘాట్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకుంటున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

**క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యేలు:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిత్తూరు, పలమనేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పరామర్శించారు. మొగలి ఘాట్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ఎమ్మెల్యేలు అమరనాథరెడ్డి, డాక్టర్ మురళీమోహన్‌లు సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యేలు కోరారు.

**చిత్తూరు ఎమ్మెల్యే దిగ్భ్రాంతి**

మొగలి ఘాట్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెగురైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆయన కోరారు.

## హైకోర్టులో ఊరట

>> మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసులు పెం డింగ్‌లో ఉన్నాయన్న కారణంగా తన పాస్ పోర్టు పునరుద్ధరించకపోవడం సరికాదని కొల్లు రవీంద్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు అమెరికాలో జరుగనున్న మైన్ ఎక్స్‌పో కార్యక్రమంలో తాను పాల్గొన వలసి ఉందని మంత్రి తరపున న్యాయవాది ఎంవీ రమణకుమారి హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో పాస్‌పోర్టును తిరస్కరించొద్దని సుప్రీం, హైకోర్టులు పలు సందర్భాల్లో తీర్పులు ఇచ్చాయని ఆయన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టిలో ఉంచారు.

# జత్వానీ కేసులో బయల్పడిన పోలీసు కుట్ర

>> పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సదరు పారిశ్రామిక వేత్త పేరు ఎక్కడా బయటకు రాకుండా జత్వానీపై ఒక తప్పుడు కేసును సృష్టించి దానిని ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి సదరు పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును ఉపసంహరించుకొనేలా చేయాలని 'ముఖ్య'నేత నుండి వచ్చిన ఆదేశాల మేరకు అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు రంగంలోకి దిగి, విజయవాడ సిపి క్రాంతి రాణాటాటాతో చర్చించి, ఆ చర్చల మేరకే విజయవాడ కమీషనరేట్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌లో కాదంబరి జత్వానీపై కేసు నమోదు చేసి, దాని ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి సదరు పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును ఉపసంహరించుకునేలా చేయాలనే కుట్రలో భాగంగా కథ నడిచిందనే విషయం తేటతెల్లమవుతోంది. దీనిలో భాగంగానే కుక్కల విద్యాసాగర్ ఫిబ్రవరి 2న జత్వానీపై తప్పుడు ఒప్పంద పత్రాన్ని సృష్టించి ఇతరులకు విక్రయించినట్లుగా తప్పుడు ఫిర్యాదును నమోదు చేసి తనను అరెస్ట్ చేశారని జత్వాని ఆరోపిస్తున్న ఆరోపణలకు బలం చేకూరుతోంది. జత్వానీ అరెస్ట్ వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణాటాటా తనకు అనుకూలురైన అధికారులను వినియోగించారని, ముంబయి నుండి జత్వానీని, ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకురావడం, రిమాండుకు పంపడాన్ని ఇద్దరు ఐపిఎస్ అధికారులు నేరుగా పర్యవేక్షించారనే వదంతులు వినవస్తున్నాయి. ఇందులో వైకాపాకు చెందిన ఒక న్యాయవాది కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అధికంగా ఆరోపణలు ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు పైనే వినవస్తున్నాయి. జత్వానీపై ఏం కేసు పెట్టాలి, ఎలా అరెస్ట్ చేయాలి మొత్తం కథ అంతటికీ స్క్రీన్‌ప్లే ఆయనే అనే గుసగుసలు వినవస్తున్నాయి. దీంతో ఆయనతో పాటు ఈ కేసులో ఇన్‌వాల్వ్ అయిన మరో ఇద్దరు ఐపిఎస్‌లు, ఇతర పోలీసు అధికారులందరిపైనా తీవ్రంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఈ వ్యవహారంలో ముఖ్య కుట్రదారులైన కొంత మంది పోలీసు అధికారులు తమకు తిప్పలు తప్పవని భావించి అప్రూవర్‌లుగా మారి, ఈ కేసులో ప్రస్తుతం దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్న ఎసిపి స్రవంతిరాయ్ ముందు సదరు ఘటనకు సంబంధించి మొత్తం వ్యవహారాన్ని పూసగుచ్చినట్లు వివరించారని తెలియవచ్చింది. జత్వానిపై కేసు విషయంలో సెర్చ్ వారెంట్, ట్రాన్సిట్ వారెంట్, ముంబయిలో స్థానిక పోలీసులతోనే మధ్యవర్తుల పంచనామా, తదితర అంశాలన్నీ పక్కాగానే చేసారని సమాచారం. అయితే ఒప్పంద పత్రం లోని అంశాలు, దానిపై సాక్షాలు పెట్టిన వారు వైసిపికి అనుకూలురవడంతోను, వారు ప్రస్తుతం వాస్తవాలను వెల్లడించడంతో అసలు కుట్రకోణం బయల్పడినట్లు సమాచారం. జత్వానీ ఆరోపించినట్లుగా ఆమె నుండి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను ఆమెకు ఇవ్వలేదు సరికదా వాటి లోంచి కొన్ని ఆధారాలను పోలీసులు అప్పట్లోనే ధ్వంసం చేసారని తెలియడంతో వాటిని పోలీసులు తాజాగా ఫోరెన్సిగ్ ప్రయోగశాలకు పంపినట్లు సమాచారం.

**విద్యాసాగర్‌కు బిగుసుకుంటున్న ఉచ్చు?:** తప్పుడు కేసులో జత్వానీ, ఆమె తల్లిదండ్రులను వేధించడమే కాక, జత్వానీని జైలుపాలు చేసిన ఉదంతంలో ఐపిఎస్‌లు సీతారామాంజనేయులు, క్రాంతిరాణా టాటా, విశాల్‌గున్నిలే కీలక వ్యక్తులను జత్వానీ ఎసిపి స్రవంతిరాయ్ దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ తనపై తప్పుడు కేసుపెట్టారని, అతనిపై కూడ చట్ట ప్రకారం కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆమె ఫిర్యాదు ఆధారంగా కుక్కల విద్యాసాగర్‌పై విజయవాడలో కేసు నమోదవనున్నట్లు సమాచారం. ఈ కేసులో విద్యా సాగర్‌కు ఉచ్చు బిగుసుకోనున్నట్లు తెలియవచ్చింది.

## విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఎన్ఎస్‌జీ-1 హోదా

>> రైల్వేస్టేషన్‌లో దేశంలోని టాప్ 28 స్టేషన్లలో ఎలైట్ గ్రూప్‌లో చేరింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ తరువాత ఈ హోదా సాధించిన రెండో స్టేషన్‌గా నిలిచింది. 2017-18 లో ప్రవేశపెట్టిన కొత్త విధానం ద్వారా రూ.500 కోట్ల కంటే ఎక్కువ వార్షికాదాయం లేదా 2 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న స్టేషన్‌కు ఎన్ఎస్‌జీ -1 హోదా ఇవ్వడం తప్పనిసరి. అప్పట్లో ఎన్ఎస్‌జీ -1 హోదా కొద్దిలో చేజారింది. ఐదేళ్ల తరువాత తాజా సమీక్షలో విజయవాడ రైల్వేస్టేషన్ రూ.528 కోట్ల ఆదాయం నమోదు చేసింది.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

>>చింది. అది క్రమంగా రెండు రోజుల్లో వాయు గుండంగా బలపడుతుందని తెలిపింది. దీని ప్రభావంతో పశ్చిమబెంగాల్ ఒడిశా, చత్తీస్‌గడ్, బిహార్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ దీని ప్రభావం స్వల్పంగానే ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసూ అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది.

ఈ నెల 20 నుంచి అక్టోబరు మొదటి వారం వరకు కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# ఏచూరికి చంద్రబాబు నివాళులు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్టత, నిబద్దతతో తుది దాకా సైద్దాంతికంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం శ్రమించిన కమ్యూనిస్టు యోధ సీతారామ్ ఏచూరి అని ఏపీ సీఎం చంద్రబాబు శ్లాఘించారు. తనతో సామాజిక, ప్రజా ఉద్యమాలకు సీతారాం ఏచూరి స్ఫూర్తి దాయకుడన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థివ దేహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. ఏచూరి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఏచూరి విద్యార్థి ఉద్యమ నాయకునిగా , ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పేద ప్రజల పక్షాన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళి చంద్రబాబు అక్కడి నుంచి నేరుగా ఏచూరి నివాసానికి వెళ్ళి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఏచూరి సేవలే అజరామరమని కొనియాడారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఏచూరికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## కేజ్రీవాల్‌కు బెయిలు

>> జసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతి వ్యక్తికి బెయిల్ అనేది నిబంధన జైలుమినహాయింపుగా ఉండాలనిమరోసారి వెల్లడించింది. సిబిఐ పంజరంలోచిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యలుచేసింది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21న ఇడి అధికారులు కేజ్రివాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా జైలునుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్‌రెండవ తేదీ మళ్లీ లొంగిపోయారు. కాగా ఈకేసులో జూన్ 20న రౌస్‌అవెన్యూకోర్టు ఢిల్లీ సిఎంకు సాధారణ బెయిల్ మంజూరుచేసింది. కానీ దీనిపై ఇడి అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటిరోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విదిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈడీకేసులో రౌస్ అవెన్యూకోర్టునుంచి బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ ఆయనను అరెస్టుచేసింది. దీనితో ఈడీ కేసులో ఊరట లభించిప్పటికీ ఆయన సిబిఐ జ్యుడిషియల్‌కస్టడీలోభాగంగా తీహార్‌జైలులో ఉండాల్సి వచ్చింది.

**నాకు నైతికస్థైర్యం 100 రెట్లుపెరిగింది: కేజ్రీవాల్**

తీహార్‌జైలునుంచి విడుదలయినవెంటనే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ తనలో నైతికస్థైర్యం వందరెట్లు పెరిగిందని అన్నారు. భగవంతుడు చూపిన మార్గంలోనే నడుస్తూ దేశసేవచేస్తూనే ఉంటానని, దేశాన్ని విభజించేందుకుప్రయత్నించే శక్తులపై పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# మరో 2 'వందేభారత్'లు

>> నాగ్‌పూర్ మధ్య పరుగులు పెట్టనుంది. అదే సమయంలో విశాఖపట్నం, దుర్గ(చత్తీస్‌గఢ్) మధ్య మరో వందేభారత్ రైలు సేవలందించనుంది. ఈ రెండు రైళ్లను ఈనెల 16న ప్రధాన మంత్రి అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఆ రోజు ప్రధానమంత్రి దేశ వ్యాప్తంగా 10 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. సామాన్యులు వందే భారత్ రైళ్లపై మక్కువ చూపుతుండటం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 100శాతం కంటే ఎక్కువ అక్యుపెన్సీ ఉండటం కారణంగా... కేంద్ర ప్రభుత్వం ఈ రైళ్లతో వీలైనన్ని ప్రాంతాలను అనుసంధానించేందుకు కృషి చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం విశాఖపట్నం నుంచి చత్తీస్‌గడ్‌లోని దుర్గ్ ప్రాంతానికి వెళ్లనున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాయ్‌పూర్, మహా సముంద్, ఖరియార్ రోడ్, కాంతబంజి, తిత్లాగఢ్, కేసింగా, రాయగడ, విజయనగరం మీదుగా విశాఖపట్నం చేరుకోనుంది.

## అమరావతిలో ప్రపంచ బ్యాంకు బృందం

>> బ్యాంకు బృంద సభ్యులు హర్షవర్ధన్ మ్యాథ్యూస్, వర్మ, ఎన్‌విఎస్ రావు, సీఆర్డీఏ ఎడిషనల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, మాజీ సెర్ప్ సీఈవో కృష్ణమోహన్ సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి అధికారి బుర్రా శ్రీనివాసరావు ,వెలుగు ఏపీఎం చినవీరయ్య పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 050083
2nd Prize Rs.7000/- 70539
3rd Prize Rs.3500/-
06125 10685 16045 44771 50882
58107 59940 67309 86240 93548
4th Prize Rs.200/-
2148 3081 3624 4143 4629
6242 7771 8576 8582 8909
5th Prize Rs.100/-
0354 0504 0934 4083 4089
4987 7664 7876 8993 9037
6th Prize Rs.50/-
0082 1843 3838 5119 7034 8563
0118 1924 4037 5492 7112 8602
0160 2071 4173 5502 7142 8736
0202 2077 4298 5563 7175 8912
0240 2211 4338 5582 7178 8920
0335 2419 4345 5827 7231 8949
0367 2435 4366 5901 7330 8969
0394 2531 4394 5947 7344 9338
0461 2568 4405 6021 7430 9440
0586 2633 4472 6182 7847 9452
0632 2733 4645 6273 7943 9599
0695 3007 4749 6462 7970 9718
0947 3153 4765 6513 8059 9721
1091 3236 4808 6554 8213 9893
1387 3428 4856 6561 8311 9996
1593 3577 4939 6750 8312
1623 3635 5010 6779 8398

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 343294
2nd Prize Rs.7000/- 84878
3rd Prize Rs.3500/-
17289 21298 30745 32837 42490
47134 50037 52645 55825 75589
4th Prize Rs.200/-
0225 0671 1063 2314 3711
5942 6007 7078 7442 8822
5th Prize Rs.100/-
3250 3730 5116 5367 6506
7326 7545 7792 8252 9476
6th Prize Rs.50/-
0163 1885 3228 4940 7234 8851
0217 1895 3369 5111 7416 9000
0366 1951 3371 5362 7492 9041
0384 2129 3593 5366 7502 9048
0503 2133 3617 5583 7876 9095
0604 2177 3698 5592 7950 9150
0848 2366 3795 5789 8000 9259
0888 2408 3856 6070 8001 9311
0918 2472 3946 6080 8048 9348
1005 2654 4095 6084 8053 9400
1102 2736 4223 6367 8089 9572
1271 2749 4251 6428 8148 9750
1294 2838 4314 6445 8206 9826
1524 2955 4403 6588 8307 9893
1703 3100 4550 6706 8338 9991
1839 3155 4777 6910 8397
1846 3196 4903 6962 8722

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 278002
2nd Prize Rs.7000/- 60077
3rd Prize Rs.3500/-
13988 16560 20483 62328 66603
76391 85354 87642 90854 92856
4th Prize Rs.200/-
1741 2110 2540 3103 3365
3571 3989 5012 6826 9466
5th Prize Rs.100/-
0175 1234 1255 2249 2313
4350 4832 7230 8774 9856
6th Prize Rs.50/-
0055 2024 3387 5221 6750 8494
0212 2216 3752 5365 6812 8628
0242 2233 3998 5392 6961 8682
0263 2314 4097 5518 7026 9133
0317 2404 4147 5581 7034 9155
0514 2426 4304 5878 7110 9294
0714 2476 4325 6047 7275 9422
0905 2477 4326 6138 7296 9549
0984 2541 4391 6158 7398 9586
1016 2560 4515 6169 7425 9688
1031 2649 4518 6258 7702 9708
1051 2894 4595 6322 7817 9923
1130 2936 4670 6375 7935 9928
1386 2960 4680 6501 8013 9949
1399 3028 4774 6547 8075 9998
1405 3196 5115 6565 8353
1705 3299 5204 6644 8447

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 324548
2nd Prize Rs.7000/- 59410
3rd Prize Rs.3500/-
01065 02016 15675 28606 34740
36220 48078 53222 64563 71718
4th Prize Rs.200/-
0176 1449 4512 6557 6684
7393 7575 7665 8099 9357
5th Prize Rs.100/-
2250 3004 3763 4727 5074
6874 7398 8217 8873 9821
6th Prize Rs.50/-
0250 2700 3580 5084 6878 8666
0474 2739 3677 5175 6900 8719
0497 2892 3695 5251 6948 8755
0594 2919 3712 5450 7005 8772
1031 2984 4042 5481 7063 8815
1094 3136 4145 5517 7294 8818
1118 3179 4199 5634 7676 8879
1279 3281 4266 5987 7702 8967
1568 3290 4619 6076 7754 9021
1593 3291 4705 6447 7843 9241
1762 3302 4722 6513 7952 9246
1836 3323 4819 6567 8069 9290
1870 3368 4873 6571 8162 9332
1888 3442 4889 6784 8169 9732
2400 3451 4972 6811 8226 9738
2531 3516 4978 6816 8312
2633 3555 4991 6849 8659

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 797413
2nd Prize Rs.7000/- 09114
3rd Prize Rs.3500/-
21977 26823 31673 34656 48920
54805 70362 76121 87375 96647
4th Prize Rs.200/-
1081 1148 4499 7073 7580
8625 9121 9311 9679 9871
5th Prize Rs.100/-
0821 2642 3182 3216 3815
4436 4988 8227 9028 9885
6th Prize Rs.50/-
0223 2596 4344 5453 7288 8829
0343 2747 4347 5461 7330 8838
0624 2760 4444 5583 7383 8914
0650 2883 4463 5942 7415 8950
0681 2891 4477 6037 7437 8978
0848 2979 4554 6083 7592 9015
1163 2986 4591 6127 7636 9093
1300 3081 4625 6211 7843 9158
1477 3414 4737 6308 7892 9213
1559 3454 4754 6327 8043 9228
1577 3543 4792 6368 8050 9239
1625 3544 4827 6455 8114 9691
1792 3745 4890 6735 8175 9761
2143 3835 5132 6884 8195 9840
2367 3927 5173 7110 8540 9957
2437 4126 5364 7135 8678
2474 4276 5375 7163 8824

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 472207
2nd Prize Rs.7000/- 06293
3rd Prize Rs.3500/-
10652 36859 42853 44540 55745
60474 64379 69636 84635 97281
4th Prize Rs.200/-
2121 2231 3596 4476 4597
4759 4804 5553 6396 6397
5th Prize Rs.100/-
0086 0458 0601 0717 3312
7772 8299 8456 9398 9867
6th Prize Rs.50/-
0034 1557 2649 4833 6608 8074
0156 1602 2656 4846 6617 8149
0252 1634 2874 4861 6747 8500
0351 1728 2884 4941 6756 8570
0378 2125 3114 5007 6801 8571
0411 2130 3287 5026 6893 8776
0476 2137 3458 5249 6952 8792
0553 2145 3623 5620 6965 8982
0570 2210 3815 5639 7000 9042
0691 2219 3874 5640 7010 9242
0727 2228 3960 5747 7331 9538
0771 2269 3987 5875 7514 9658
1139 2276 4018 6068 7601 9723
1145 2297 4156 6088 7747 9814
1192 2414 4427 6113 7765 9839
1271 2538 4520 6238 7843
1555 2621 4529 6394 7871

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 689635
2nd Prize Rs.7000/- 24718
3rd Prize Rs.3500/-
03057 26305 31762 35066 49169
56550 60248 61045 61561 97163
4th Prize Rs.200/-
0732 1081 1196 2610 2923
2949 5138 9229 9586 9861
5th Prize Rs.100/-
1477 2766 2881 4197 6872
8290 8560 8803 9086 9769
6th Prize Rs.50/-
0184 1847 3372 5004 6312 8303
0237 1862 3379 5060 6356 8308
0318 1878 3440 5204 6459 8390
0437 1965 3562 5228 6532 8580
0748 2025 3677 5248 6635 8776
0765 2068 3710 5261 6968 9017
0815 2163 3730 5295 7115 9059
1023 2354 3795 5331 7251 9085
1040 2356 3873 5527 7297 9152
1105 2363 3944 5556 7307 9209
1120 2447 3957 5568 7313 9273
1281 2527 4035 5716 7345 9401
1376 2629 4159 5772 7548 9414
1425 2721 4658 5788 7568 9533
1576 2850 4879 5830 8034 9654
1759 3082 4941 5910 8151
1780 3102 4994 6044 8265

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 572177
2nd Prize Rs.7000/- 65246
3rd Prize Rs.3500/-
26802 27924 38926 55996 65608
73503 76903 78597 87352 98504
4th Prize Rs.200/-
0105 1369 2363 3392 4147
5348 5371 6099 6230 7921
5th Prize Rs.100/-
0301 0555 2675 2679 3067
3362 3716 6208 7762 7766
6th Prize Rs.50/-
0075 2051 3753 5571 7258 8820
0493 2093 3763 5603 7391 8860
0521 2156 3786 5620 7401 8922
0580 2203 3787 5770 7439 9141
0672 2293 4079 5855 7518 9225
0944 2712 4246 5906 7563 9307
1023 2807 4273 6041 7586 9324
1083 2898 4295 6207 7643 9437
1135 2915 4456 6299 7764 9618
1151 2974 4504 6398 7916 9634
1258 3038 4652 6711 7918 9638
1333 3348 4789 6818 8408 9703
1373 3353 4966 6876 8431 9948
1403 3395 5074 6891 8438 9959
1587 3416 5140 7036 8487 9967
1639 3537 5161 7186 8513
1673 3738 5521 7203 8815

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 579853
2nd Prize Rs.7000/- 52920
3rd Prize Rs.3500/-
00981 13229 36555 40446 54162
56403 80258 85902 86093 98534
4th Prize Rs.200/-
1140 1998 3466 6163 6647
6870 7180 8267 9280 9754
5th Prize Rs.100/-
0230 4851 6510 6707 7425
7545 7593 7894 8021 9910
6th Prize Rs.50/-
0001 1118 3171 5211 6376 8429
0010 1273 3313 5250 6395 8496
0084 1318 3358 5267 6411 8576
0113 1339 3533 5300 6612 9011
0178 1371 3563 5428 6752 9057
0310 1561 3620 5584 6843 9176
0352 1621 3711 5731 6865 9320
0375 1883 3876 5778 6954 9415
0485 2161 4304 5859 7205 9434
0761 2311 4311 5867 7244 9446
0768 2642 4503 5909 7302 9473
0783 2707 4660 5911 7771 9514
0872 2722 4707 5916 7869 9755
0929 2728 4716 6078 7970 9791
0940 2783 5078 6219 8287 9946
1060 3051 5147 6256 8318
1101 3086 5164 6287 8409

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 246699
2nd Prize Rs.7000/- 11181
3rd Prize Rs.3500/-
07380 15402 35554 39302 39375
46093 53308 62462 74722 89185
4th Prize Rs.200/-
0223 1882 2925 3030 3716
4258 5312 6809 9456 9897
5th Prize Rs.100/-
0107 0823 3130 3590 3815
3969 5237 6797 7057 8410
6th Prize Rs.50/-
0269 2275 4365 5461 6815 8517
0640 2357 4555 5496 6843 8528
0674 2383 4580 5693 6935 8534
0761 2428 4582 5721 6999 8555
0780 2562 4610 5856 7124 8657
0797 2744 4638 5963 7699 8888
0959 2771 4649 5981 7758 8915
1000 2815 4676 6024 7789 9183
1369 3176 4719 6146 7931 9210
1402 3516 4739 6201 7935 9228
1569 3530 4752 6251 7980 9357
1699 3577 4762 6283 8172 9392
1741 3753 4895 6382 8245 9656
1840 3812 4982 6456 8247 9928
2198 3947 5020 6646 8266 9952
2202 3948 5023 6735 8346
2238 4359 5214 6779 8412

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 971703
2nd Prize Rs.7000/- 93841
3rd Prize Rs.3500/-
14250 14581 25559 36514 47698
58536 69233 69827 71175 82521
4th Prize Rs.200/-
0943 1200 2027 2083 2471
4461 5037 6334 8908 9978
5th Prize Rs.100/-
0438 2216 4587 5190 5199
5269 5361 5452 6687 7730
6th Prize Rs.50/-
0005 1108 2504 3915 5730 8783
0150 1195 2597 3928 6172 8875
0160 1206 2862 3943 6213 8894
0314 1418 2949 3965 6225 8989
0373 1456 3023 4037 6724 9030
0430 1607 3074 4039 7224 9152
0460 1623 3090 4277 7260 9264
0511 1672 3110 4374 7432 9288
0523 1685 3245 4384 7564 9304
0524 1912 3453 4846 7684 9386
0659 1959 3457 4949 7982 9496
0844 1976 3609 5099 7989 9747
0851 2001 3637 5169 8072 9873
0911 2158 3652 5314 8153 9880
0970 2210 3691 5461 8246 9964
1022 2319 3811 5489 8473
1053 2320 3843 5617 8586

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 513189
2nd Prize Rs.7000/- 46872
3rd Prize Rs.3500/-
13816 24923 35654 46319 57373
68304 79276 81251 92213 92527
4th Prize Rs.200/-
4575 4577 4908 5242 5523
6575 7152 7199 7518 8251
5th Prize Rs.100/-
2873 4386 4490 4569 5183
5426 6880 8155 8446 9380
6th Prize Rs.50/-
0086 2682 4072 5969 7566 8760
0225 2771 4076 5970 7701 8819
0278 2932 4206 5979 7794 8891
1026 2953 4209 6045 7833 8976
1276 2968 4596 6184 7920 9001
1314 2981 4705 6323 7932 9206
1397 3085 4753 6360 7981 9312
1586 3088 4865 6387 7999 9364
1704 3355 5029 6452 8070 9368
1710 3448 5235 6625 8097 9597
1775 3621 5462 6743 8197 9706
1930 3794 5491 6841 8345 9759
2011 3818 5622 7114 8567 9783
2046 3835 5660 7240 8584 9872
2237 3929 5782 7269 8618 9942
2251 3941 5810 7432 8688
2532 3974 5850 7457 8744


# నష్టం అంచనా 17కు పూర్తి

>> ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్ర వారం ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించారు. మొత్తం ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయనే విషయంపై ఆరా తీశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలో మీటర్లకు పైగా రోడ్లు దెబ్బ తిన్నాయన్న సీఎందృష్టికి తీసుకెళ్లారు అధికారులు. దీంతో ప్రాధాన్యాతల వారీగా దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలన్న చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. వరద బాధితుల సాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్స్యూరెన్స్ ఏజెన్సీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. బాధితులకు అవసరమైన రుణ సాయం అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరదలు మిగిల్చిన నష్టంపై దృష్టిసారిస్తూనే విజయవాడలో సహాయక చర్యలు. మరోవైపు జరిగిన నష్టాన్ని పూడ్చే పనిలో పడిపోయింది ప్రభుత్వం. వేలాది వాహనాలు దెబ్బతిన్న నేపథ్యంలో బీమా ఏజెన్సీలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తుంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏలేరు వరద

>> న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు రిజ ర్వాయర్‌కి ఇచ్చే ఇన్‌ఫ్లోస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాలెన్స్ చేయలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవతా విలువలు ఉంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఉం డాలి కాదంటూ ప్రశ్నించారు. వర్షాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఉన్నా ఎందుకు పట్టించుకోలేదంటూ నిలదీశారు. విజయవాడలో వరదలలో వహించిన నిర్లక్ష్యమే ఏలేరు వరదలో కూడా కనిపించిందన్నారు. మనల్ని ఎన్నుకున్న ప్రజలకు ఏం చేశామని వారు ప్రశ్నించుకోవాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే హాలిడేకు వచ్చినట్లు వచ్చి వెళితే వరద బాధితులు తమ గోడు ఎవరికి విన్నవించుకోవాలో తెలపాల న్నారు. పంటలు నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సిపి పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపి వంగా గీత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిడి పాలకమండలి ఇంకెప్పుడు?

>>పవన్‌కల్యాణ్, బిజెపి నేత పురందేశ్వరిపై ఒత్తిళ్ళు అధిక మవ్వడంతో బోర్డు ఏర్పాటులో జాప్యం జరుగు తోందనే ప్రచారం మొదలైంది. ప్రభుత్వం ఏర్పా టైన నాలుగునెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు తీసుకురావడం, ఆర్థికంగా పెట్టుబడు లుపై దృష్టి సారించారు. ఇదే సమయంలో విజయవాడలో తుఫాన్ ప్రభావంతో భారీ వరదలు ముంచెత్తాయి. జనాన్ని అతలాకుతలం చేసి ఏకంగా పదిరోజులు ముఖ్యమంత్రి విజయవాడలోనే ఉండిపోయారు. ఇవన్నీ కూడా ఇప్పుడు టిటిడి బోర్డు ఏర్పాటుకు అంత ప్రాధాన్యత చూపలేదనేది చర్చ. అక్టోబర్ 4వతేదీ నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు జరగనున్న నేప ధ్యంలో ఇప్పటికిప్పుడు టిటిడి బోర్డు నియామకం కంటే స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుచేసి నిర్వ హించాలని ప్రభుత్వ పెద్దలు ఆలోచనగా తెలుస్తోంది.

**కొత్త బోర్డు ఏర్పాటు మరింత జాప్యమే!:** తిరుమల తిరుపతిదేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ఏర్పాటు మరింత ఆలస్యం కావచ్చనే సంకేతాలు లేకపోలేదు. గతంలోనూ చంద్రబాబు సర్కార్‌లో టిటిడి బోర్డు ఏర్పాటు నాలుగునెలల తరువాత చేశారు. ఇప్పుడూ అదే తంతుకొనసాగుతుందని ఎన్‌డిఎ కూటమి పార్టీల నేతలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అంతేవేగంగా టిటిడి నూతన బోర్డు ఏర్పాటవుతుందని, తమకంటే తమకే ఛైర్మన్ పదవి అని పలువురు ఆశావహులు భావించారు. కానీ అలా ఆశించిన వారి అంచనాలు తలకిందులయ్యాయి. ఇప్పటికీ నామినేటెడ్ పదవుల పందేరంపై, పలు ఛైర్మన్లు, కార్పొరేషన్లు, అభివృద్ధి కమిటీలకు పదవులు పందేరంలో సమన్వయం లేకపోతోందని దీని వల్లే టిటిడి బోర్డు ఏర్పాటు కూడా ఆలస్య మవుతోందనేది పలువురు టిడిపి సీనియర్ నేతల అభిప్రాయం. కాగా మరోసారి టిటిడి పాలన వ్యహారాల పర్యవేక్షణకు 8వ స్పెసిఫైడ్ అథారిటీ కమిటీ ఏర్పాటు తప్పదని వినిపి స్తోంది. ఇప్పట్లో బోర్డు ఏర్పాటుకు సమయం లేనందునే స్పష్టం కానుంది. టిటిడి ఛైర్మన్ పదవికి ఒకమంచి అభ్యర్థిని ఎంపికతోబాటు సభ్యుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోనే టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిలు తోబాటు ఇప్పటికే మంత్రి పదవులు దక్కని పలువురు నేతలు క్యూకట్టారు. ఇక తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, రాజకీయనేతల కోటాలో ఎవరికీ పదవి ఇవ్వాలనే స్పష్టతలేదనేది సమాచారం. ఈ నేపథ్యంలో టిటిడి బోర్డులో పదవుల కోసం చంద్రబాబుపై ఒత్తిళ్ళు అధిక మవడంతోనే స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుతో మరో నెల, రెండునెలల వరకు కొంత తలనొప్పి ఉండదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగం ద్వారా టిటిడి పాలన సవ్యంగానే సాగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఈ సమయంలో రాజకీయనేతల ప్రమేయం ఉంటే కొన్ని అభివృద్ధిపనులు సాగవనేదికూడా ఓ వైపు వాదనలు,

## వారం - వర్జ్యం

తేది : 14-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.8.41
ఉత్తరాషాఢ రా.8.32
వర్జ్యం : తె.5.14-6.46, రా.12.14-1.44
దు.ఉ.6.03-7.40
శుభసమయం : ఉ7.40-8.25,
సా.4.40-5.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** బంధువుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** వృత్తి-వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలుకొనుగోలు చేస్తారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**తుల :** పాత మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. బంధువులను కలుస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంతానం నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:** కళా, రాజకీయ రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సంఘంలో ఆదరణ పొందుతారు.

**మీనం :**సంతానం నుండి ధనలాభం పొందుతారు. పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



06పిఎన్‌డిజి13రైటప్:వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని సింగ్ నగర్‌లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విఘ్నేశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించిన ప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్థవంతం గా ఎదుర్కొన్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో ఉంటూ మంత్రులను అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తికాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విఘ్నేశ్ రెడ్డి నిత్సవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.



ప్రభుత్వ 100రోజుల ప్రణాళికపై అధికారులకు సూచనలిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## ప్రభుత్వ శాఖల్లో 100రోజుల కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా అమలుచేయండి : సిఎస్

**సచివాలయం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 13 :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక క్రింద ఆర్థికేతర మరియు స్వల్పకాలంలో పరిష్కరించ గలిగిన అంశాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెంటనే ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అదేశించారు.100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య,ఆరోగ్య,హోం, జిఏడి,న్యాయ,దేవాదాయ ధర్మాదాయ, ప్రణాళిక,ఎక్సైజ్,జలవనరులు,మైన్స్ అండ్ జియాలజీ,ఇంధన, వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మత్స్య,గ్రా వార్డు సచివాలయ,. సాంఘీక,బిసి మైనార్టీ ఈబిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు,ముఖ్యంగా 100రోజుల్లో పరిష్కరించ గలిగే ఆర్థికేతర పరమైన అంశాలకు సంబంధించి సమీక్షించారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన వివిధ ప్రజా సమస్యలు లేదా ఇతర అంశాలను 100రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం శాఖలవారీగా 100 రోజుల్లో పరిష్కరించ దగ్గ ప్రాధాన్య తాంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్ ఆదేశించారు. ఈ సమావేశానికి వర్చువల్‌గా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,హోమ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు. అదే విధంగా సమావేశంలో దేవాదాయ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ,న్యాయశాఖ కార్యదర్శి సునీత,జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు,ఇంకా ప్రణాళిక,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## మహా గణనాథుడికి రూ.2 కోట్ల 70 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరణ



**విజయవాడ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో గణపతి నవరాత్రి మహోత్సవాలుఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా నందిగామ పట్టణంలోని వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ 42 వ వార్షిక ఉత్సవాలను నిర్వహిస్తోంది.ఈ కమిటీ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న రాజ దర్బార్‌పై పూజలందుకుంటున్న ఏడవ రోజు శుక్రవారం మహాగణాధిపతికి రెండు కోట్ల 70 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ ఉత్సవ పంధిట్లో వరదలు ప్రభాశం మళ్ళీ తలెత్తకుండా, దేశ శ్రేయస్సును కాంక్షిస్తూ టీటీడీ వేద పండితులు దివి ధన్వంతరి ఆచార్యులు దివిరత్న కృష్ణమాచార్యులు, దివి ఆధోక్షజా ఆచార్యుల పర్యవేక్షణలో అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీనివాస దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర శ్రీవారి కల్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ముక్కోటి మహా మండపంలో ని సింహవాహనంపై మహాగణాధిపతికి పూలంగి సేవ కన్నుల పండుగ జరిగింది. కూరగాయల మార్కెట్ గాంధీ సెంటర్ మెయిన్ బజార్ పలుచోట్ల ఏర్పాటుచేసిన మహాగణాదిపతికి విశేష అర్చనాదిపూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు గావించారు.

## బూందీ పోటులో భద్రతపై దృష్టి

### - లడ్డూకౌంటర్ల తనిఖీల్లో ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు పవిత్రంగా అందించే లడ్డూ ప్రసాదాలను నాణ్యతగా తయారు చేయాలని, ఇందు కు ముందుగా బూందీ తయారీలో నాణ్యత, భద్రత ప్రమాణాలు పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పోటు అధికారులను ఆదేశించారు. లడ్డూల తయారీలో కీలకమైన బూందీ పోటులో సురక్షిత ప్రమాణాలను పాటించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోటు కార్మికులు మెళకువలు పాటిస్తూ బూందీ తయారీ చేయాలన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఎఇఒ శ్రీనివాసులుతో కలసి లడ్డూకౌంటర్లను, బూందీ తయారీ పోటును తనిఖీ చేశారు.అదనపు లడ్డూల నిల్వ జాగ్రత్తగా ఉంచాలన్నారు. బూందీ పోటులో సురక్షిత ప్రమాణాలు పాటించేలా నివేదికలు రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా పోటు కార్మికులతో కూడా ఇఒ మాట్లాడి సలహాలు తీసుకున్నారు.

## దేశం అగ్రగామిగా అభివృద్ధిచెందేలా ప్రధాని సంకల్పం నెరవేరాలి:బిజెపి నేత అరుణ



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా అభివృద్ధిచెందాలని ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం నెరవేరాలని, ఇప్పటికే ఆర్థికంగా దేశం పురోగతి సాధిస్తుందని తెలంగాణ బిజెపి ఎంఎల్ఎ డికె అరుణ తెలిపారు. ప్రధానిగా మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు, ఆయన అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో దేశం ముందుకు వెళుతోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత చాలారోజులుకు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నట్లు ఆమె తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి ఆమె శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

### డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈరోజు జరిగిన ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ లో అన్ని జిల్లా ల ఎస్పి సిపిలతో మెగా లోక్ అదాలత్ రాజీ పడదగిన కేసులను డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమల రావు ఐపిఎస్ సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14 శనివారం జరగనున్న లోక్ అదాలత్ లో అన్ని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో వున్న రాజీ పడదగిన కేసులను త్వరతిగతిన పూర్తి చేసి, తగు ఫలితాలు రాబట్టాని ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న మెగా లోక్ అదాలత్ కోసం ప్రజలలో అవగాహన కల్పించాలి అని చెప్పారు. అదేవిదంగా రేపు జరగనున్న మెగాలోక్ అదాలత్ నందు ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రత్యేక బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనితో పాటు డిజిపి ఆధీనంలో ఉన్న ఎపిఎస్ఆర్‌టిసి నందు కూడా ఈ మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకొని కేసులను రాజీ చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పి లతో పాటు రేంజ్ ఐజిలు ఐజిపి లీగల్ ఎడిడి డిజిపి సిఐడి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో సాఫీగా వాహనాల పార్కింగ్ చేయించాలి

### - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల వాహనాలు సాఫీగా పార్కింగ్ చేసేలా చూడాలని, బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు అదనపు పార్కింగ్ స్థలాలను గుర్తించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తిరుమలలో ఉన్న పార్కింగ్ ప్రాంతాల్లో సుమారు 11వేల వాహనాలు పార్కింగ్ చేసే సదుపాయం ఉందన్నారు. అదనపు పార్కింగ్ కోసం ప్రణాళికలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశాలిచ్చారు. అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, వాహనాల పార్కింగ్‌పై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఇఇ 1 సుబ్రమణ్యం, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలో బ్రహ్మోత్సవాలకు అదనపు పార్కింగ్ సౌకర్యంతోబాటు బందోబస్తు,అదనపు సిబ్బంది ,సిసిటివి, అదనపు లగేజీ సెంటర్‌లు ఏర్పాట్లకోసం స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆలయ మాఢవీధుల్లో ఇంజనీరింగ్ పనుల పురోగతి, రవాణా, వసతి, అన్నప్రసాదాల పంపిణీ,శ్రీవారిసేవకులు, ఉద్యానవనవిభాగం అలంకరణలు, తగినన్ని లడ్డూల నిల్వ అంశాలపై ఇఒ సమీక్షించారు.

# పుంగనూరు నుంచే బిజెపి ప్రభంజనం మొదలవ్వాలి

### - రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ



పుంగనూరు పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ

**పుంగనూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మూడుదశాబ్దాల క్రితమే పుంగనూరు నియోజకవర్గ ప్రజలు బిజెపిను ఆదరించారని, రానున్న ఎన్నికలలో పుంగనూరు నుంచే బిజెపి ప్రభంజనం ప్రారంభం కావాలని బిజెపి రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ నియోజకవర్గ సభ్యత్వ సమీక్షా కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి గన్నా మదన్‌మోహన్ అధ్వర్యంలో జరిగింది. రాజంపేట పార్లమెంటరీ ఇన్‌చార్జి చంద్రమౌళి,రాజంపేట జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మూడుదశాబ్దాల క్రితం ఇక్కడ దివంగత వెంకటమునివేలు వెలిగించిన బిజెపి దీపం నేటికీ కాంతులీను తోందన్నారు. రాయల సీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ మాట్లాడుతూ పార్టీ ఇన్‌చార్జి గన్నా మదన్ అధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గలో పార్టీ లక్షలాది మంది సభ్యత్వాన్ని సాధించగలు తుందనా న్నరు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి సభ్యత్వం నమోదు కావాల్సి ఉందన్నారు. 880000 2024 నెంబరుకు మిస్‌కాల్ ఇవ్వడం ద్వారా, క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా,నమో యాప్ ద్వారా మూడు విధాలుగా సభ్యత్వాలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈదఫా ఎన్నికలలో ఇన్‌చార్జి మదన్ సారధ్యంలో పుంగనూరు నుంచే బిజెపి ఆధిపత్యం ప్రారంభం కావాల్సి ఉందని, వచ్చేఎన్నికలకు బిజెపి రాష్ట్రంలో అత్యంత బలీయమైన పార్టీగా మారబోతోందన్నారు. కార్యక్రమంలోపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లిప్రశాంత్,శ్రీనివాస్‌యాదవ్,అశోక్‌గజప తిరాజు,రాష్ట్రబిజెవైఎం ఉపాధ్యక్షుడు మాదాసు లోకేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికారాణి, ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షుడు నర్సింహులు, రూరల్ అధ్యక్షుడు నారాయణ,పట్టణాధ్యక్షుడు బాబు,చౌడేపల్లి అధ్యక్షుడు కడియాల మనోహార్, సదుం అధ్యక్షుడు ఉమామహేశ్వర రావు, పులిచర్ల అధ్యక్షుడు మునిరత్నం,పార్టీ సీనియర్ నాయకులు టివిఎస్ ప్రసాద్, రాజాజెట్టి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా' కార్యక్రమాలకు ప్రణాళికలను సిద్ధం చేయండి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, సెప్టెం బరు 13, ప్రభాతవార్త** స్వచ్ఛతే సేవాగా భావించి 'స్వచ్ఛత హి సేవ' నినాదం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయమని విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల తర్వాత విజయవాడ నగర ప్రజలకు స్వచ్ఛతలో సహాయ పడుతూ,ప్రజలను,వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో స్వచ్ఛత కార్యక్రమాలు రూపొందించేటట్టు ప్రణాళికలను సిద్ధం చేయమని అధికారులను ఆదేశించారు.

## విజయవాడలో విధి నిర్వహణలో ఉన్న ఎఆర్ కానిస్టేబుల్ ఆకస్మిక మృతి

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో విధి నిర్వహణలో చంద్రనాయక్ అనే ఎఆర్ కానిస్టేబుల్ ఆకస్మికంగా మృతి చెందారు.స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విధినిర్వహణలో ఉండగా గుండెపోటు చంద్రనాయక్ ఛాతిలో నొప్పితో కుప్పకూలారు.ఆయనను సహచర ఉద్యోగులు తక్షణమే స్పందించి ఆంధ్ర హాస్పిటల్‌కు తరలించారు.అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లుగా ఆంధ్రహాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించారు. సీఎం కాన్వాయ్ ఎస్కార్ట్ వాహనంలో డ్యూటీ నిమిత్తం వచ్చినట్లుగా సమాచారం. తమ సహచరుడు మృతి చెందడం బాధాకరని నాయక్ సహా ఉద్యోగులు వ్యాఖ్యానించారు. సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



రైల్వే డీఎస్‌సి నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌ఎం విజయకుమార్

## ప్రయాణీకుల రక్షణే ధ్యేయంగా పనిచేయండి

### డిఆర్‌ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** రైల్వే ప్రయాణీకులకు పూర్తిస్థాయిలో రక్షణ, భద్రత కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని డీఆర్‌ఎం యం.విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక డీఆర్‌ఎం కార్యాలయంలో రూ.27 లక్షల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా నిర్మించిన డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైళ్లలో నేరాల సంఖ్యను తగ్గించడంతోపాటు రికవరీ రేటును పెంచాలన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం జీఆర్‌పీ, లోకల్ పోలీసులతో సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో అదనపు డీఆర్‌ఎం యు.సుధాకర్, సీనియర్ డీఎస్‌సీ టి.మురళీ కృష్ణ, రైల్వే ఉన్నతాధికారులు పగడాల వి. రామిరెడ్డి, శ్రీనివాస్, తేజ్‌దీప్, మంగాచార్యులు, నందగోపాల్, ఏఎస్‌సీ రాజశేఖర్‌రెడ్డి, డీఎస్‌సీ, ఆర్‌పీఎస్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం వినాయక హోమాలు-పూజలు



హోమాలకు పూజా సామగ్రిని తీసుకెళ్తున్న కోలా.ఆనంద్ కుమార్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి కార్యదర్శి, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహా హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలుతో తల్లడిల్లుతుంటే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతాల్లో వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయ బద్దంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శుక్రవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలకు బిజెపికి తెలుగుదేశం,జనసేన నాయకులు కార్యకర్తలు సహాకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు.నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు, తెలుగుయువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ముత్యాల పార్థసారధి, కొట్టే సాయి,బిజెపి నాయకులు జివి అమర్ నాథ్,పుణ్యం ఢిల్లి కుమార్,మాధవ మహేష్ గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు వెంకటేశ్ బాబు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహాపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు.

## ద్రవిడ వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2.46కోట్ల మేర జీతాలు మంజూరు

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఏడాది కాలంగా వేతనాలు లేక అవస్థలు పడుతున్న ద్రవిడ వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. వర్సిటీలో పనిచేస్తున్న 254మంది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల నిమిత్తం 2.46 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి జానకి ముత్తుసామి శుక్రవారం జిఓను విడుదల చేశారు. ఈ నిధులను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ అయిన చిత్తూరు గౌసియా వాలంటరీ సొసైటీ పేరిట 2.46 కోట్లను స్పెషల్ గ్రాంట్ కింద మంజూరు చేసింది. గత వైఎస్సార్సీ పాలననుంచే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రాకపోగా ఉద్యోగులు సమ్మెకు దిగిన విషయం విదితమే. వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిధులు మంజూరు చేసింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు మంజూరు చేయడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు వర్సిటీ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.


**ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్**

(భారత ప్రభుత్వ చట్టబద్ధమైన సంస్థ)

నెల్సన్ మండేలా మార్గ్, వసంత్‌కుంజ్, న్యూఢిల్లీ-110070

వెబ్‌సైట్: www.aicte-india.org, ఫోన్ నం.011-29581000

**AICTE ఉపకార వేతన పథకాలు**

**2024-25**

AICTE ఆమోదిత సంస్థలు/కోర్సులలో చదువుతున్న AICTE ఆమోదిత సంస్థలు/విద్యార్థులు నుండి 2024-25 విద్యా సంవత్సరానికి 30.06.2024 నుండి 2024-25లో అర్హులైన ప్రవేశ విద్యార్థులకు DBT ద్వారా ఉపకారవేతన చెల్లింపుకు ఆన్‌లైన్ ప్రతిపాదనలు కోరబడుతున్నవి.

| క్ర. సం. | పథకం పేరు | దరఖాస్తుకు ఆన్‌లైన్ పోర్టల్ | విద్యార్థిచే దరఖాస్తు దాఖలుకు చివరి తేది | సరిచూసుకోవడానికి ఆఖరి రోజు/ సంస్థచే దరఖాస్తు యొక్క దాఖలు |
|---|---|---|---|---|
| 01. | AICTE ప్రగతి ఉపకారవేతన పథకం (డిగ్రీ & డిప్లొమా) (ఫ్రెష్ & రిన్యూయల్ | https://www.scholarships.gov.in | 31.10.2024 | 15.11.2024 |
| 02. | AICTE సాక్షం ఉపకారవేతన పథకం (డిగ్రీ & డిప్లొమా) (ఫ్రెష్ & రిన్యూయల్ | | | |
| 03. | AICTE స్వనాథ్ ఉపకారవేతన పథకం (డిగ్రీ & డిప్లొమా) (ఫ్రెష్ & రిన్యూయల్ | | | |

సంబంధిత పథకాలకు అర్హత, నియమాలు మరియు నిబంధనలు వగైరా వివరాల కొరకు AICTE వెబ్‌సైట్: www.aicte-india.org దయచేసి వీక్షించండి.

ప్రకటన. నం. SAG Bureau/AICTE/09(02)2024

ప్రొ. రాజీవి కుమార్

మెంబర్ సెక్రటరీ

CBC 21300/12/0010/2425

14-9Pg6exHMNWJQE.qxd:14-9Pg6exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



# టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఎల్ఏ రాజగోపాల్, మాజీమంత్రి రఘురామ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ముగ్గురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు.

**- ముగ్గురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు కూడా**
**- టిడిపి కండువాలతో ఆహ్వానించిన నారా లోకేష్**
**- రాఘవేంద్రతోపాటు మరో ముగ్గురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు**
**- టిడిపి వాస్తగతమైన జగ్గయ్యపేట మున్సిపాలిటీ**

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్‌లో బెబ్బతిన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోని రీతిలో గండ్లు పడుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శరాఘాతం తగిలింది. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతోపాటు ముగ్గురు వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు ఉండవల్లిలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపాల్టీలో మొత్తం 31 మంది కౌన్సిలర్లు ఉండగా ఇంత వరకు వైఎస్ఆర్‌సిపికి 17 మంది, టిడిపికి 14 మంది కౌన్సిలర్లు ఉండేవారు. మారిన రాజకీయాలతో ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపికి 13 మంది, టిడిపికి 18 మంది కౌన్సిలర్ల గణన చేరింది. రెండేండ్ల క్రితం పరిపాలనా పగ్గాలు చేపట్టిన వైఎస్ఆర్‌సిపి అధికార పక్షంగా ఇంత కాలం వ్యవహరించింది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జగ్గయ్యపేటలోని ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపిల మధ్య ఆధిపత్యపోరుకు దారితీసింది. ప్రభుత్వాన్ని కోల్పోవటంతోపాటు ఎంఎల్ఏ స్థానం కూడా జారవిడుచుకున్న వైఎస్ఆర్‌సిపికి మున్సిపల్ పాలకవర్గం మాత్రమే మిగిలింది. ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. సార్వత్రిక ఎన్నికలకు ముందే పలువురు కౌన్సిలర్లు, చైర్మన్ టిడిపిలో చేరబోతున్నారనే ప్రచారం జరిగింది. అయితే ఈవ్యూహం అమలు కాకుండా మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను నాడు అడ్డుకున్నారు. ఇప్పుడు ఎలాంటి అధికారంలేని పార్టీని నమ్ముకుని ఉంటే పనులు జరుగవని అభివృద్ధి చెయ్యాలంటే అధికారపార్టీలో చేరటమే ఉత్తమని భావించిన చైర్మన్ రాఘవేంద్ర చేసిన ప్రయత్నం ఫలించింది. తన చైర్మన్ పదవికి భంగం కలుగకుండా సాంకేతికంగా ఇబ్బంది లేకుండా మెజార్టీ సభ్యులను కలిగి ఉండటం ద్వారా పనులు జరిపించుకోవచ్చునన్న ఆలోచనతో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌ల సహకారంతో చక్రం తిప్పారు. తనతోపాటు ముగ్గురు వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లను టిడిపిలో చేరే వ్యూహం కార్యరూపం దాల్చింది.

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర టిడిపిలో చేరారు. 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ, 23వ వార్డు కౌన్సిలర్ డి రమాదేవి టిడిపిలో చేరారు. అలాగే చైర్మన్ రాఘవేంద్ర తండ్రి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ నేత, పలు విద్యాసంస్థల నేత నరసింహారావు, ముగ్గురు కౌన్సిలర్లు తమ జీవిత భాగస్వాములతో టిడిపిలో చేరారు. కౌన్సిలర్ వెంకట్రామయ్య కుమారుడు శివ కూడా పార్టీలో చేరారు. వీరందరిని లోకేష్ పార్టీ కండువాలతో ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ వర్షాలు కురిశాయని, ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచిందని అన్నారు. వరదలోనూ బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



ఆలయంలో పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు శుక్రవారం భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్వియస్ఎన్‌మూర్తి రెండు రోజుల ముందు నుంచే ఆలయ అర్చకులతో చర్చించి పర్యవేక్షించారు. శుక్రవారం ఆలయంలో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు రాగా వారిచే ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సంకల్పం చేయించారు. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ నెల 13 నుంచి 17 వరకు ఉత్సవాలు నిర్వహణకు వేదపండితులు, ఆలయ అర్చకులు నిర్ణయించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద అలంకారాలను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి కనబడింది. పవిత్రోత్సవాల సందర్భంగా కలశ స్థాపనను శాస్త్రోక్తంగా ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భరద్వాజమహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు. పూజల అనంతరం పునీతమైన కలశం నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక కళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి సన్మానించారు. వరద అనంతరం ప్రాంతాలను క్లీన్ చేయడంలో కార్మికుల కృషి చెప్పలేనిదంటూ వారికి వస్త్రాలను అందచేశారు. అనంతరం పురంధరేశ్వరి మాట్లాడుతూ విజయవాడ, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడ ప్రాధాన్యతనిస్తోందని ఆమె పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడ ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బిజెపికి ఎప్పుడూ లేదన్నారు.

అమరావతి రాజధాని అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. 2500 కోట్లు నేరుగా నిధులు కూడ గతంలో మంజూరు చేసిందని తెలిపారు. ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డీపీఆర్ ఒకే చేరారని తెలిపారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారన్నారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడ ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదని, ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. చంద్రబాబుకు లేఖ రాశారని, ఆమోదం రాగానే రైల్వే జోన్ పనులు జరుగుతాయన్నారు.

# గణనాధునికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు బహూకరణ



శ్రీకాళహస్తి దేవస్థానం తరపున కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రసాలను తీసుకువస్తున్న ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్,ఈఓలు ఎన్‌విఎస్.మూర్తి, పట్టెం గురుప్రసాద్‌లు

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు గురువారం శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈఓ ఎన్‌విఎస్.మూర్తి, ఆలయ అధికారులు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఈఓ పట్టెం గురుప్రసాద్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. వీరు శుక్రవారం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులకు అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అలాగే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఏసీ మల్లిఖార్జున, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, నాగభూషణం, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాల అభివృద్ధిపై చర్చలు శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్, ఈఓలు ఎన్‌విఎస్.మూర్తి, పట్టెం గురుప్రసాద్‌లు చర్చలు జరిపారు. స్థానిక అతిథిగృహంలో వారు చర్చలు జరిపారు. ఈరెండు ఆలయాల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చలు జరిపారు.

# వరద బాధితులకు విరాళాలు

## ఎస్ఆర్ఎం భారీ విరాళం

**- సిఎం సహాయ నిధికి రూ.3కోట్ల చెక్కు అందజేత**




సీఎంను కలసి రూ.3కోట్ల విరాళాన్ని అందజేసిన ఎస్ఆర్ఎం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ తదితరులు

**మంగళగిరి,ప్రభాతవార్త,సెప్టెంబర్ 13 :** రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చాన్సలర్ ఆచార్య పి.సత్యనారాయణన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3కోట్ల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిసిన డాక్టర్ సత్యనారాయణన్ బృందం రూ.3కోట్ల చెకు ్కను సీఎంకు అందజేశారు. రాష్ట్రంలో వరద బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలు ప్రశంసనీయమని డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్ఆర్ఎం యాజమాన్యానికి కృతజ ్ఞతలు తెలిపారు. సీఎంను కలసిన వారిలో ఎస్ఆర్ఎం ట్రస్టీ బాలాజీ సత్యనారాయణన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్), ప్రొఫెసర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

## రెవెన్యూ అధికారుల సంఘం విరాళం

**- రూ.1కోటి ముప్పై లక్షల విరాళం అంగీకార పత్రాన్ని సిఎం చంద్రబాబుకు అందజేత**
**- వరద సహాయక చర్యల్లో విఆర్‌ఒల శ్రమకు సిఎం అభినందనలు**



సిఎం చంద్రబాబు నాయుడుకు విరాళం కోసం అంగీకాపత్రం అందిస్తున్న భూపతిరాజు రవీంద్రరాజు, విఆర్‌వో సంఘ నేతలు

**విజయవాడ, సెప్టెంబర్ 13, ప్రభాత'వార్త' :** వరద బాధితుల సహాయార్థం ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రు.1కోటి ముప్పైలక్షల విరాళం అందించారు. శుక్రవారం సిఎం చంద్రబాబు నాయుడుకు ఈ మేరకు 15వేల మంది రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున అంగీకార పత్రంను ఈ మేరకు అందించారు. తమ వేతనం నుండి బేసిక్‌పే వేతనం కట్‌చేసేలా అంగీకార పత్రం అందించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మినారాయణ ఇతర నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు విఆర్‌వోలు వరదబాధిత ప్రాంతాల్లో శ్రమించిన తీరును అభి నందించారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా అసోసియేట్ అధ్యక్షులు శీలం నరసింహారావు, కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి అల్లడ నళిని

## సిఎం చంద్రబాబుకు డోనేషన్లు అందిస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో వరద భాధితులను ఆదుకునేందుకు పలువురు ఉదారంగా విరాళాలు అందిస్తున్నారు. వారిలో రాష్ట్రేతరులు, ఎన్ఆర్ఐలు ఉన్నారు. భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున బాష్యం రామకృష్ణ రూ.4కోట్లు,. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం రూ.రెండు కోట్లు, డెక్కఫైన్ కెమికల్స్ కెవిఎల్పీ డైరెక్టర్ కెవిఎల్పీ రాజు డైరెక్టర్, ప్రెసిడెంట్ ఏఎన్‌వీరారెడ్డి రూ.50లక్షలు, బెకామ్ ఇంజినీరింగ్ అధినేత బొల్లినేని కృష్ణమోహన్ రూ.1.25కోట్లు, ఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం బోధన, బోదనేతర, విశ్రాంత ఉద్యోగులు రూ.50లక్షలు, ఎస్, ప్రసాదరాజు రూ.5లక్షలు, తణుకు మాజీ ఎంఎల్ఏ నైటి రాజు కుమారుడు యలమిల్లి అవినాష్ రూ.20లక్షలు, సిరి సీడ్స్ కార్యనిర్వాహక సంచాలకులు అరిమిల్లి వివేకానంద రూ.10లక్షలు, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనరావు, రాజోలు బీవీ రామకృష్ణ అండ్ స్కూల్స్ చిల్డ్రెన్స్ నలందా స్కూల్ రూ.1లక్ష, డాక్టర్ పిసత్యనారాయణ ఎస్ఆర్ విశ్వవిద్యాలయం రూ.3కోట్లు, మాజీ ఎంఎల్ఏ పుత్తంబాక భారతీ మూడు బంగారు గాజులు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు చైర్మన్ ఏఎస్ఆర్‌ప్రసాద్, తులసీ సీడ్స్ రామచంద్రప్రభు, ఆయన సంస్ద ఉద్యోగుల ఒక రోజు విరాళంతో కలిపి రూ.5.3లక్ష విరాళాన్ని అందజేసారు. శ్రీకాంత్ పోర్టు ఇండిస్ట్రీస్ అధినేత శ్రీకాంత్ రూ.అయిదు లక్షలు విరాళంగా అందించారు. విశాఖ పోర్ట్ అథారిటీ ముందుకొచ్చింది. సిఎం సహాయనిధికి రూ.కోటి విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, వివిధ విభాగాధిపతులు శుక్రవారం కలెక్టరేట్‌లో విశాఖ కలెక్టర్ హరేంద్రప్రసాద్‌పేకలిసి రూ.కోటి చెక్కు అందచేశారు. పోర్టు కార్మిక సంఘాలు, అధికార సంఘాల అంగీకారం మేరకు వరద భాధజతుల కోసం ఒక రోజు వేతనాన్ని సిఎం సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ ఎంపి కంభంపాటి రూ.50 లక్షల విరాళంవరద భాధితుల సహాయార్థం టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనావు రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు సిఎం చంద్రబాబును కలిసి చెక్కును అందచేశారు.

# దులీప్ ట్రోఫీలో కుప్పకూలిన ఇండియా బి

**- ఇండియా ఏ బౌలర్ల ధాటికి 183 పరుగులకు ఆలౌట్**
**- ఇండియా సీ తొలి ఇన్సింగ్స్‌లో భారీ స్కోర్ 525 ఆలౌట్ - ధీటుగా ఆడుతున్న ఇండియా బీ 124/0**

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఇండియా ఏ బౌలర్ల ధాటిరి ఇండియా డీ జట్టు తొలి ఇన్సింగ్స్‌లో కేవలం 183 పరుగులకు కుప్పకూలింది. ఇండియా ఏ జట్టుకు 107 తొలి ఇన్నింగ్స్ అధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా ఏ జట్టు బ్యాట్స్‌మెన్‌లు ప్రతమ్ సింగ్, మయాంక్ అగర్వాల్ అర్థ సెంచరీలు చేశారు. మరో మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు భారీ స్కోర్ చేసింది. ఇండియా బీ జట్టు తొలి ఇని ్నంగ్ ్సలో ధీటుగా జవాబిచ్చింది. శుక్రవారం ఆర్టీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఉన్న రెండు మైదానాల్లో దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండియా ఏ,డీ మరియు ఇండియా బీ,సీ జట్లు తలపడ్డాయి.

**రాణించిన అఖీబ్,ఖలీల్:** ఇండియా ఏ జట్టు బౌలర్లు ఖలీల్ అహ్మద్, అఖీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లే తీసుకోని ఇండియా డీ జట్టును స్వల్ప స్కోర్‌కు పరిమితం చేశారు. మిగతా బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ, తనుష్, సామ్స్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 52.1 ఓవర్లలో 183 పరుగులు చేసింది. జట్టులో దేదవత్ పడిక్కల్ 92, హర్షిత్ రాణా 31, రికీ బుయి 23 పరుగులు చేయగా మిగతా వారు పెద్దగా రాణించలేదు. దీంతో ఇండియా ఏ జట్టుకు 107 పరుగులు అధిక్యత లభించింది.

**మయాంక్,ప్రతమ్ సింగ్ అర్థసెంచరీలు:** అనంతరం ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట మేగిసే సమయానికి వికెట్ నష్టాపోకుండా 115 పరుగులు చుసింది, జట్టులో ఓపెనర్లు ప్రతమ్ సింగ్ 82 బంతుల్లో 6 బౌండరీలతో 59, మయాంక్ అగర్వాల్ 87 బంతుల్లో 8 ఫోర్లతో 56 పరుగులు చేశారు.

**ఇండియా సీ భారీ స్కోర్:** ఇండియా బీతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ఆల్‌రౌండర్ మవన్ సుతార్ 156 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 82 పరుగులు చేయడం విశేషం, అన్షుల్ కాంబోజ్ 38, మయాంక్ మార్కొండే 17 పరుగులు చేశారు. ఇండియా బీ జట్టు బౌలర్లు ముకేష్ కుమార్ 4, రాహుల్ చాహర్ 4, నవతీప్ శైనీ, నాతీష్ కుమార్‌రెడ్డి, చెరో వికెట్ ఈసుకున్నారు. ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో ధీటుగా జవాబిచ్చింది. జట్టులో కెప్టెన్ అభిమన్యూ మిథున్ 91 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌లో 51, నారాయణ్ జగదీశన్ 126 బంతుల్లో 8 ఫోర్లతో 67 పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టాపోకుండా 124 పరుగులు చేసింది.

# దసరా ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాలి

**- 16న క్షేత్రస్థాయి పరిశీలన చేస్తాం: కలెక్టర్ సృజన**



సమీక్షలో అధికారులనుద్దేశించి ప్రసంగిస్తున్న కలెక్టర్ సృజన

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 13, ప్రభాత'వార్త' :** అక్టోబర్ 3 నుండి విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలను అన్ని శాఖలకు చెందిన అధికారులంతా సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించారు. శుక్రవారం దసరా ఉత్సవ ఏర్పాట్లపై జరిగిన సమీక్షలో కలెక్టర్ పలు శాఖల అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరాఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సులభరీతిలో దర్శనమయ్యే ఏర్పాట్లుచేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈనెల 16న క్షేత్రస్థాయిలో పరిశీలించి మరల అన్ని విభాగాల, శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ భక్తులకు సేవలందించేందుకు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తునా ్నమన్నారు. స్నానఘాట్లు, క్యూలైన్లు, కౌంటర్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో నిరంతరం నిఘా పెడుతున్నామన్నారు. ఈఓ కెఎస్ రామారావు మాట్లా డుతూ ఉత్సవాల్లో శ్రీ అమ్మవారికి నిర్వహించే అలంకార విశేషాలను వెల్లడించారు. అవసరమైన ప్రాంతా ల్లో ప్రసాదం, కేశఖండన శాల కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, స్నానం ఘాట్లు, త్రాగునీరు, శానిటేషన్, సెక్యూరిటీ ఏర్పాట్లు, రద్దీకనుగుణంగా క్యూలైన్ల ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతం శాలి, కృష్ణమూర్తి, ఏడిసిపి జి రామకృష్ణ, వన్‌టౌన్ పోలీస్ సిఐ, ఎస్ఐ, అగ్నిమాపక, ఎలక్ట్రిసిటీ, వైద్య ఆరోగ్యశాఖ, మునిసిపల్, అగ్నిమాపక, వైద్య, రోడ్లుభవనాలు, ఇరిగేషన్, ఇతర విభాగాల అధికారులు, ఆలయ ఇఇలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ, డిప్యూటి ఇఓ లీలాకుమార్, ఏఇఓలు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

14-9Pg5.qxd:14-9Pg5.qxd 1/1/02 6:12 AM Page 1



# రాష్ట్రపతి, ప్రధాని జోక్యానికి వైద్యుల లేఖ

## కోల్‌కతా వైద్యుల నిరవధిక ఆందోళన



**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** ట్రైనీడాక్టర్ హత్యాచారం ఘటనపై తీవ్రనిరసనలు వ్యక్తంచేస్తూ నిరవధిక ఆందోళనలుచేస్తున్న వైద్యులు, సిబ్బంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీలకు జోక్యం చేసుకోవాలంటూ లేఖ రాసారు. ముందురోజు చర్చలకు మేం సిద్ధమేనని చెప్పిన వైద్యులు చర్చలను ప్రత్యక్షప్రసారం చేయాలని డిమాండ్ చేసారు. 30 మంది వస్తామని చెప్పినా ప్రభుత్వం 15 మందికి మాత్రమే అనుమతించడంతో చివరకు వైద్యులు సైతం అంగీకరించి ప్రత్యక్షప్రసారంపై మొండిపట్టు పట్టారు. ముందురోజు రెండుగంటలపాటు సమావేశం హాలులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే కూర్చుని వేచి చూసారు. కావాలనే కుట్రలు పన్నుతున్నారని, ఇదంతా తెరవెనుక కొన్ని శక్తులుండి నడిపిస్తున్నాయని మమతా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని, రాష్ట్రప్రజల సంక్షేమం కోసం ఈ కుర్చీని వదులుకునేందుకు తాను సిద్ధమేనని బహిరంగ ప్రకటన చేసిన తర్వాత కూడా వైద్యులు తమ ఆందోళనను విరమించకుండా కొనసాగించడంపై టిఎంసి కేడర్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఇపుడు రాష్ట్రపతి, ప్రధాన మంత్రులకు డాక్టర్లు లేఖలు రాయడంపైనా టిఎంసి మండిపడుతోంది. చర్చలకు మేం సిద్ధమని చెప్పి మాటమారుస్తున్నారన్న వాదన బలంగా వస్తోంది. నాలుగుపేజీల లేఖలో డాక్టర్లు మీముందుకు మా సమస్యలు తెస్తున్నామని, దేశ ప్రధానిగా మీరే న్యాయం చేయాలంటూ వారు లేఖలో పేర్కొన్నారు. హెల్త్‌కేర్ నిపుణులు బెంగాల్‌ప్రభుత్వ పరిధిలో నిర్భయంగా విధులు నిర్వహించలేనిపరిస్థితులు తలెత్తాయని వారు లేఖలో వివరించారు. రాష్ట్రపతి ప్రధానమంత్రితోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్; ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డాలకు సైతం లేఖలు రాసారు. సంస్థాగతంగా కూడా మాకు హెచ్చరికలు ఎదురవుతున్నాయని, బెదిరింపులు వస్తున్నాయని, హింస విధ్వంసం వంటివి తమ నిరసనలపై జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అంధకారంలో ఉన్న తామంతా మీ జోక్యంతోనే వెలుతురు చూడగలుగుతామని వారు విశ్వాసం ప్రకటించారు. కాగా కోల్‌కత్తా సంఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా గతంలో స్పందించారు. ఇలాంటిఘోరమైన సంఘటనను చూసి చలించిపోయానని నిర్భయ సంఘటన జరిగి 12 ఏళ్ల తర్వాత కూడా ఇప్పటికీ లెక్కలేనని అత్యాచారాలు నమోదవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. వీటన్నింటినీ కట్టడిచేసేందుకు కఠిన యంత్రాంగం అవసరమన్నారు. ఇదిలా ఉంటే రెండు గంటలపాటు వేచి ఉన్నప్పటికీ వైద్యులు రాకపోవడంపై మమతా బెనర్జీ తీవ్రంగా పరిగణించారు. వారికి బయటినుంచి సూచనలు అందుతున్నాయని, ముగ్గురిలో ఇద్దరు బయటి సూచనలను పాటిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. మాకు అన్నీ తెలుసునని, అన్నీ చూసామని మీడియా మిత్రులుసైతం రికార్డు చేసారని మమతా బెనర్జీ అన్నారు.



# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు

**డెహ్రాడూన్, సెప్టెంబర్ 13:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో తెలుగు యాత్రికులు చిక్కుకు న్నారు. ఈ నెల 11నుంచి వారు అక్కడే ఉండి పోయారు. ఎపి, తెలంగాణ నుంచి సదరన్ ట్రా వెల్స్ ద్వారా 18 మంది వెళ్లారు. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగు పయనమయ్యారు. నలుగురు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడడంతో కేదార్‌నాథ్, బద్రీనాథ్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరు, విజయనగరానికి చెందిన ఇద్దరు యాత్రికులు కేదార్‌నాథ్‌లోనే చిక్కుకుపోయారు. వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కూల వాతావరణం కారణంగా అక్కడ హెలికాప్టర్ సర్వీసులను నిలిపివేశారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికుల్ని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ఎపి మంత్రి నారాలోకేష్ చర్యలు చేపట్టారు. చిక్కుకుపోయిన తమను రక్షించాలంటూ పలువురు యాత్రికులు ఎక్స్ ద్వారా మంత్రిని కోరారు. భోజనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అందరూ సురక్షితంగా ఎపికి తిరిగివచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని, ఈ లోపు వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామన్నారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరోవైపు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులతో టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడారు. అధికారులతో మాట్లాడామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని చెప్పారు.

యాత్రికుల ఇబ్బందులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్‌తో కలిశెట్టి మాట్లాడారు. వారిని రక్షించాలని రెసిడెంట్ కమిషనర్‌కు విజప్తి చేశారు. యాత్రికుల్లో పలువురు ప్రాణాపాయస్థితిలో ఉన్నారని, వారిని హెలికాప్టర్లలో తరలించాలని కోరారు.

# హత్యాచార నిందితునికి నార్కో పరీక్ష?

## కోల్‌కతా వైద్యురాలి కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో దర్యాప్తు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కి నార్కో అనాలసిస్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ భావిస్తోంది. ఇందుకు అనుమతి కోరుతూ ఇప్పటికే సిబిఐ అభ్యర్థన దాఖలు చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి ఇప్పటికే పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన లై డిటెక్టర్ పరీక్ష వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే అందులో సంజయ్ తాను ఏ తప్పు చేయలేదని చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. తాను వెళ్లేసరికే ఆ వైద్యురాలు చనిపోయి ఉందని, తాను భయంతో పారిపోయానని అతడు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో నిజనిర్ధారణ కోసం అతడికి నార్కో పరీక్షలు నిర్వహించాలని సిబిఐ భావిస్తున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు. సంజయ్ రాయ్‌తో పాటు ఈ కేసులో అరెస్టయిన ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు ఇటీవల పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. నార్కో అనాలసిస్ అనేది గ్రీకు పదమైన నార్కో నుంచి వచ్చింది. ఈ పరీక్షలో భాగంగా వ్యక్తి శరీరంలోకి ఓ ఔషధాన్ని ఎక్కిస్తారు. దీన్నే ట్రూత్ సీరం అని కూడా అంటారు. ఆ వ్యక్తి వయసు, ఆరోగ్యం, భౌతిక స్థితి ఆధారంగా ఔషధ డోసును ఇస్తారు. ఇది ఇచ్చిన కొన్ని సెకన్లలోనే ఆ వ్యక్తి స్పృహ కోల్పోతాడు. ఈ సమయంలో వ్యక్తి నాడీ వ్యవస్థను పరమాణు స్థాయిలో ప్రభావితం చేస్తారు. ఆ సమయంలో దర్యాప్తు అధికారులు అడిగే ప్రశ్నలకు నిందితుడు తేలికగా సమాధానాలు వెల్లడిస్తాడు. స్పృహలో ఉన్నప్పుడు చెప్పని విషయాలను స్వేచ్ఛగా బహిరంగపరుస్తాడు. ఆ సమయంలో అతడి పల్స్, బిపిని నిపుణులు అనుక్షణం పర్యవేక్షిస్తారు. ఒకవేళ అవి పడిపోతున్నట్లు గ్రహిస్తే వెంటనే నిందితుడికి ఆక్సిజన్ అందిస్తారు. పాలిగ్రాఫ్, నార్కో అనాలసిస్ టెస్టులకు ఆ వ్యక్తి అంగీకారం తప్పనిసరి.



# సిక్కు అల్లర్ల కేసులో నిర్దోషిని

## కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు మరింత ఆజ్యం పోసినట్లు కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురుద్వార్ వద్ద జరిగిన మూడు హత్యలు, అల్లర్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని టైట్లర్ కోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణ ప్రారంభం కావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇది చాలా దురదృష్టకరం. ఒక శక్తిమంతమైన వ్యక్తి వ్యవస్థ మొత్తాన్ని ఎలా నిర్వీర్యం చేయగలరు అనేందుకు ఇదే నిదర్శనం. త్వరలో విచారణ ముగిసి నిందితులకు జైలుశిక్ష పడుతుంది అని అడ్వకేట్ హర్విందర్ సింగ్ ఫూల్కా విలేకరులతో పేర్కొన్నారు. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది. ఇందిరాగాంధీ హత్యానంతరం 1984లో సిక్కులకు వ్యతిరేకంగా అల్లర్లు చెలరేగాయి. అయితే కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్ అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ఆరోపణలు న్నాయి. సిబిఐ దాఖలు చేసిన చార్జిషీటులో సైతం ఇదే పేర్కొంది. అల్లర్ల సమయంలో టైట్లర్ గురుద్వార్ సమీపంలోని అల్లరిమూకలను రెచ్చగొట్టారని దీంతో వారు గురుద్వార్‌కు నిప్పు పెట్టడంతో పాటు ముగ్గురు సిక్కులను హత్య చేసినట్లు సిబిఐ చార్జిషీటులో వెల్లడించింది. ఇక ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన వాంగ్మూలంలోనూ ఇదే విషయం స్పష్టమైంది. దీంతో ఆయనపై అభియోగాలు మోపేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టు భావించింది. దీంతో రెండు వారాల క్రితం అభియోగపత్రాలు దాఖలు చేయాలని ఆదేశించింది.




# పోర్టుబ్లయర్ కొత్తపేరు 'శ్రీవిజయపురం'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఈశాన్యరాష్ట్రంలోని అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్టుబ్లయర్ పేరును మారుస్తూకేంద్రం నిర్ణయం తీసుకుంది. పోర్టుబ్లయిర్‌ను ఇకపై శ్రీవిజయపురంగా నామకరణంచేసినట్లుకేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామ్రాజ్యవాద పాలకులమూలాలు ఇకపై కొనసాగకూడదన్న దృక్పథంతో స్వతంత్ర భారతావనిలో ఈచరిత్రాత్మక కార్యాచరణ అమలుచేస్తున్నారని చెప్పారు. అందువల్లనే నేడు పోర్టుబ్లయర్‌ను శ్రీవిజయపురంగా నామకరణంచేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకులనుంచి అండమాన్ నికోబార్ దీవులకు స్వాతంత్ర్యం లభించడం విజయంగా భావించి అందుకు గుర్తుగానే శ్రీవిజయపురంగా నామకరణం చేస్తున్నట్లు అమిత్‌షా వెల్లడించారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో అండమాన్ నికోబార్ దీవులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. చోళరాజుల హయాంలో ఈ ప్రాంతాన్ని తమ నావికాదళ స్థావరంగా వినియోగించారని, ప్రస్తుతం వ్యూహాత్మక, అభివృద్ధి లక్ష్యాలకు ఈప్రాంతం వేదిక కానున్నదని అమిత్‌షా అన్నారు.

అంతేకాకుండా ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోష్ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారని, ఇక్కడి సెల్యులర్ జైలులోనే వీర్‌సావర్కర్, ఇతర స్వాతంత్ర్య ఉద్యమకారులు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుజీవితం గడిపారని ఈ ప్రాంతానికి స్వాతంత్రోద్యమ చరిత్రతో ఎంతో అనుబంధం ఉందని అమిత్‌షా అన్నారు. అందువల్లనే బ్రిటిష్ కాలంనాటి పేర్లను తొలగించి ఈ చరిత్రాత్మక ప్రాంతానికి నిరంతరం గుర్తుండే విధంగా శ్రీవిజయపురం అని పేరు పెట్టారని హోంమంత్రి తెలిపారు.

# రిజర్వేషన్ల ఎత్తివేత యోచన కాంగ్రెస్ నేత రాహుల్‌దే

## కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్




**జైపూర్, సెప్టెంబరు 13:** కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు భారత్ గురించి చెడుగా మాటాడటం అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థలను కూడా ఆయన తూలనాడుతుంటారని అన్నారు. కేంద్ర మంత్రి శుక్రవారం రాజస్థాన్‌లోని దౌసాలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరగని పక్షంలో విపక్షాలకు అన్ని సీట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిజెపి రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల ప్రజల్లో రాహుల్‌గాంధీ గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు. అసలు రిజర్వేషన్లను తొలగించాలనే ఆలోచన రాహుల్‌గాంధీ మెదడులో ఉందనే విషయం ఇప్పుడు వెల్లడైందని మంత్రి పేర్కొన్నారు. కాగా, రిజర్వేషన్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బిజెపి ఎంపి తేజస్విసూర్య తప్పుపట్టారు. తేజస్వి బెంగళూరులో శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై రాహుల్ వ్యాఖ్యలు ఆందోళనకరమని చెప్పారు. రాహుల్‌గాంధీ ఎవరెవరితో సమావేశమవుతున్నారో చూస్తే విస్మయం కలుగుతున్నదన్నారు. భారత్ వ్యతిరేకి ఇల్హార్ ఒమర్‌తో రాహుల్ భేటీ అయ్యారని, ఖలిస్తాన్, పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ ఏజెంట్లతో ఆయన సమావేశాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాహుల్‌గాంధీ ఓ రోజు ఉగ్రవాదులతో సమావేశమైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. కాగా, కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్య టనలో కేంద్రప్రభుత్వం సహా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లక్ష్యంగా విమర్శలు గుప్పించడం పట్ల కాషాయ నేతలు భగ్గు మన్నారు. విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించడం రాహుల్‌కు అలవాటుగా మారిందని మండిపడుతున్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దినేష్ శర్మ స్పందిం చారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు భారత్ ఎకా నమీ ప్రపం చంలో 11వ స్థానంలో ఉండగా ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద 5వ ఎకానమీగా ఎదిగిందని అన్నారు.

# పంజాబ్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

## రూ.1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం స్వాధీనం

## ఏడు కోట్లకుపైబడిన నగదు ఉన్న 24 బ్యాంకు ఖాతాల స్తంభన



**చండీఘర్, సెప్టెంబరు 13:** పంజాబ్‌పోలీస్ విభాగంలోని యాంటి నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ విభాగం డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ శిశన్ మిట్టల్‌ను అరెసు చేసింది. అనరకమ ఫార్మాక్యూటికల్స్, మెడికల్ స్టోర్స్‌కు సంబంధించి ఆయనకు ఉన్న సంబంధాలపై దర్యాప్తుచేసిన ఎఎన్‌టిఎఫ్ ఆతడిని అరెస్టుచేయడంతోపాటు ఆయననుంచి 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, ఇతర విదేశీ కరెన్సీ, 24 బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. అలాగే ఈ బ్యాంకు ఖాతాల్లో 7.09 కోట్లు నగదు ఉన్నట్లు కూడా గుర్తించింది. అక్రమ ఫార్మా సంస్థలకు డ్రగ్ స్మగ్లింగ్‌లో సహకరిస్తున్నట్లు ఆయనపై అభియోగాలున్నాయి. అలాగే డ్రగ్స్‌ద్వారా వచ్చిన సొమ్మును బినామీ ఖాతాలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. వారి కుటుంబీకులు, బంధువుల పేరిట బినామా ఖాతాలకు మళ్లించాడన్న ఆరోపణలు ఉన్నాయి. శిషన్ మిట్టల్‌ను అరెస్టుచేయడంద్వారా పోలీసులు 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటికితోడు 24 బ్యాంకుఖాతాల్లో కూడా 7కోట్లకు పైబడి నగదు ఉన్నట్లు గుర్తించి ఖాతాలను స్తంభింపచేసారు. మొహాలీలోని సాస్ నగర్ ఏరోసిటినుంచి శిశన్ మిట్టల్‌ను అరెస్టు చేసినట్లు ఎఎన్‌టిఎస్ అధికారులు తెలిపారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పోలీసు టీమ్‌లు ఎఎన్‌టిఎఫ్ మొత్తం ఈ కేసును దర్యాప్తుచేసాయని అన్నారు. పంజాబ్, హర్యానా, చండీఘర్‌లలో నిర్వహించిన దాడుల్లో ఈమొత్తం బయటపడిందని డిజిపి చెప్పారు. మరో రెండు బ్యాంకు లాకర్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డ్రగ్ స్మగ్లర్లతో ఈ ఇన్‌స్పెక్టర్‌కు నిరంతర సంబంధాలున్నాయని, జైళ్లలో ఉన్నవారినుంచి కూడా సంబంధాలున్నాయని, వారి డ్రగ్‌నెట్‌వర్క్‌ను బయటి ప్రాంతంలో విస్తరించేందుకు సహకరించాడని డిజిపి చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా తరచూ విదేశాలకు వెళుతుండేవాడని, ఇందుకోసం ఎక్స్ఇండియా శెలవును వినియోగించేవాడని తెలిపారు. అరెస్టుకాకుండా ముందస్తు బెయిల్‌కు దరఖాస్తుచేసుకున్నాడని, సెషన్స్‌కోర్టు ఆతని ముందస్తుబెయిల్‌ను తిరస్కరించిందని అన్నారు. కేసు వివరాలను స్పెషల్ డిజిపి కుల దీప్‌సింగ్ వెల్లడించారు. బంగారం, నగదుతోపాటు 515 యుఎఇ దిర్‌హామ్‌లను కూడా స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా ఈ అక్రమార్జనలతో ఆస్తులుకూడబెట్టుకున్నాడని తేలింది. జిరాక్‌పూర్‌లో రెండుకోట్ల విలువైన ఫ్లాట్లు, దబ్వాలిలో 40 లక్షల విలువైన ఫ్లాట్‌కూడా ఉందని తెలిపారు. భారతీయ న్యాయసంహిత పరిధిలోరనిసెక్షన్ 111, సెక్షన్ 59, సెక్షన్ 29ల పరిధిలోకేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఎన్డీపిఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కూడా కేసులు నమోదయ్యాయి. ఆరోపణలు రుజువయితే కఠిన కారాగారశిక్ష ఉంటుంది.

# 50 మందిని మోసగించిన కేసులో.. నిత్యపెళ్లి కూతురుకు మద్రాస్ హైకోర్టు బెయిల్

**చెన్నై, సెప్టెంబరు 13:** పెళ్లి పేరుతో సుమారు 50 మందిని మోసగించిన కేసులో అరెస్టయిన ఈరోడ్ జిల్లాకు చెందిన యువతి సంధ్యకు మద్రాసు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుప్పూరు జిల్లా తారాపురానికి చెందిన మహేష్ అరవింద్ అనే యువకుడు ఆన్‌లైన్‌లో వధువు కోసం అన్వేషిస్తుండగా సంధ్యతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. సంధ్యకు పెళ్లి సమయంలో మహేష్ అరవింద్ కుటుంబీకులు 12 సవర్ల నగలు కానుకగా ఇచ్చారు. కొద్దిరోజులపాటు సవ్యంగా సాగిన వీరి కాపురం ఉన్నట్టుండి మలుపు తిరిగింది. సంధ్య ఫోన్‌లో పలువురు యువకులతో అశ్లీలంగా తీసుకున్న ఫొటోలో కనిపించడంతో మహేష్ దిగ్భ్రాంతి చెందాడు. ఆ విషయమై ఇద్దరూ గొడవపడ్డారు.
ఆ నేపథ్యంలో ఉన్నట్టుండి సంధ్య ఇంటి నుంచి పారిపోవడంతో మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుప్పూరు పోలీసుల విచారణలో సంధ్య పారిశ్రామికవేత్తలు, ఇంజినీర్లు సహా సుమారు 50 మందిని పెళ్లి చేసుకొని నగలు, నగదు దోచుకుని మోసగించినట్లు వెల్లడైంది. సంధ్యను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆమె బెయిలు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసింది. అందులో తనను అరెస్టు చేసి రెండు నెలలు గడిచినా పోలీసులు ఇంకా చార్జిషీటు దాఖలు చేయలేదని, ఈ కార ణంగా తనకు బెయిల్ ఇవ్వాలని కోరింది. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి పి.ధనపాల్ ఆమెకు బెయిల్ మంజూరు చేశారు.

# ఆరుగురు బ్రిటిష్ దౌత్యవేత్తలపై రష్యా వేటు




**మాస్కో, సెప్టెంబరు 13:** గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పుపొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూడచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్పటివరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంలో ఇతర బ్రిటన్ దౌత్యవేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

మాస్కోలోని బ్రిటిష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలా పాలకు పాల్పడుతుండటంతో పాటు దేశ ప్రజ లకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించలేదు.
కాగా గూఢచర్యలం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్కరించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈ వియంలో రష్యా రాయబారికి కూడా సమన్లు పంపి, ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# రేషన్ కుంభకోణంలో ఇడి దాడులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** పశ్చిమబెంగాల్‌లో తలెత్తిన రేషన్ కుంభకోణానికి సంబంధించి ఈడీ అధికారుల బృందాలు ఏకకాలంలో విభిన్న ప్రాంతాల్లో దాడులునిర్వహించారు. ఈడీ అధికారులు రేషన్ షాపు ట్రేడర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నివాసాలు, ఒక సహకార బ్యాంకు బ్రాంచిలలో సోదాలు నిర్వహించారు. జోయ్‌నగర్, దేగంగా, కల్యాణి, బసంతి ప్రాంతాల్లో ఈదాడులు ఎక్కువగా జరిగాయి. రేషన్ పంపిణీ వ్యవస్థలో కోట్లాది రూపాయలు కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అందిన ఫిర్యాదులపై ఈడీ గత ఏడాది అక్టోబరులో ఆహార మంత్రి జ్యోతిప్రియ మాలిక్‌ను అరెస్టుచేసింది. గత జులైలో కూడా ఈడీ పది ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. షేక్ షాజహాన్, బకిబుర్ రహమాన్, అనిసుర్‌రహమాన్, బారిక్ బిశ్వాస్ అందరిఇళ్లలోను దాడులుసోదాలు నిర్వహించింది. వీరంతా కూడా మంత్రి మాలిక్‌కు సన్నిహిత సహచరులేనని తేలింది.

# దిగిరానున్న పెట్రో,డీజిల్ ధరలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ముడిచమురుధరలు తగ్గుతుండటంతో దేశీయ మార్కెట్లలో పెట్రోడీజిల్‌ధరలు కూడా తగ్గుతాయని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. ఇంధన శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ కూడా ఇదే సంకేతాలిచ్చారు. నిన్నమొన్నటి వరకూ బ్యారెల్‌ముడిచమురు 80 డాలర్లకంటే ఎక్కువగా ఉండేది. గతంలో 112 డాలర్లు కూడా నడిచిన సందర్భాలున్నాయి. అటువంటిది ఇపుడు బ్యారెల్‌ముడిచమురు 70నుంచి 72 డాలర్లవద్దనే ధరలు కొనసాగుతున్నాయి. 2021 డిసెంబరు తర్వాత బ్యారెల్‌ముడిచమురుధరలు 70డాలర్ల దిగువకు చేరుతున్నట్లు అంచనాలున్నాయి. రష్యానుంచి తక్కువధరకు వస్తున్నందున భారత్ మరింత ఎక్కువ దిగుమతులు చేసుకుంటున్నట్లు జైన్ తెలిపారు. పరిస్థితి ఇదేవిధంగా మరికొన్నిరోజులు కొనసాగితేదేశంలో పెట్రోలు, డీజిల్‌దరలు తగ్గుతాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్‌శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ తెలిపారు. అంతర్జా తీయ మార్కెట్లలో చమురు ధరలు తగ్గడానికి ప్రధాన కారణం చాలా దేశాల్లో ఏర్పడిన ఆర్థిక మందగమనమే. అయితే తగ్గుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని ఎపెక్ ప్లస్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించాయి. అయితేభారత్ మాత్రం ఉత్పత్తిని పెంచాలనే కోరుకుంటున్నది. ఇటీవలికాలంలోనే భారత్ ఎక్కువగారష్యానుంచి ముడిచమురును దిగుమతిచేసుకుంటున్నది. రష్యా తర్వాత ఇరాక్, సౌదీ అరేబియానుంచే ఎక్కువ దిగుమ తులున్నాయి. చమురు దిగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది. దేశంలోని మొత్తం చమురు వినియోగంలో 80శాతం విదేశాలనుంచి దిగుమతి అవుతున్నదే కావడం గమనార్హం.

# 17 నుంచే పితృపక్ష కాలం

## అక్టోబరు 2వరకూ శ్రాద్ధక్రతువులకు మూలం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** హిందూ కేలండర్‌లో అత్యంత పవిత్ర దినాలుగా భావించే పితృపక్ష కాలం సమీపించింది. ఈ పక్షంరోజుల్లోనే కుటుంబంలోని దివంగత పెద్దలకు శ్రాద్ధక్రతువులు నిర్వహిస్తారు. ఈనెల 17వ తేదీనుంచి అక్టోబరు రెండోతేదీ బుధవారం వరకూ ఈ పితృపక్షకాలం కొనసాగుతుంది. పౌర్ణమి తిథి ఘడియలు పితృపక్ష ఆగమనానికి సూచకంగా భావిస్తారు. అలాగే అమావాశ్యతిథిని పితృపక్షం ముగుస్తున్నట్లు పరిగణిస్తారు. ఈకాలంలోనే శ్రాద్ధ క్రతువులు జరుగుతాయి. దివంగత పెద్దలకు ఆహారం, మంచినీరు, ప్రార్థనలు చేస్తారు. ఈ క్రతువులు నిర్వహించడంద్వారా తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని భావిస్తారు. కుటుంబంలో పెద్దకుమారుడు లేదా ఆ కుటుంబంలోని పురుష సభ్యుడు ఈక్రతువులను నిర్వహిస్తారు. ఒక వ్యక్తి జన్మతహా పితృదోషం ఉన్నట్లు గుర్తిస్తే ఈ శ్రాద్ధ క్రతువులు నిర్వహిస్తే పోతుందని భావిస్తారు. నల్లనువ్వులతోకూడిన బియ్యంపిండి ఉండలుగా చేసి పిండప్రధానం చేస్తారు. నిరుపేదలకు అన్నదానం, నదీతీరాల్లో తర్పణాలు వంటివి చేస్తారు. ఈ సమయంలోనే జలం, నల్లనువ్వు లను వదులుతారు. దీనితో పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని హిందూమతంలో ప్రగాఢ విశ్వాసం. సాంప్రదాయం ఆచారంగా వస్తోంది. 17వ తేదీ పూర్ణిమ శ్రాద్ధ, 18వన ప్రతిపాద శ్రాద్ధ, 19న ద్వితీయ శ్రాద్ధ, 20వ తేదీ తృతీయ శ్రాద్ధ, 21న చతుర్తిశ్రద్ధలతోపాటు 21వ తేదీనే మహా భరణి, 22వ తేదీ పంచమి శ్రద్ధ, 23న షష్టిశ్రాద్ధ, 23వతేదీనే సప్తమి శ్రద్ధ, 24న అష్టమి శ్రాద్ధ, 25న నవమి, 26న దశమి, 27న ఏకాదశి శ్రాద్ధతిథులుగా భావిస్తున్నారు. 29న ద్వాదశి శ్రాద్ధ, 29న మాఘ శ్రాద్ధ, అక్టోబరు ఒకటవ తేదీ మంగళవారం చాతుర్దశి శ్రాద్ధ, రెండవ తేదీ బుధవారం సర్వపిత్రు అమావాస్యలుగా ఉన్నట్లు పురాణ పండితులు పేర్కొంటున్నారు.

## 29వ వార్డులో పలు వినాయక మండపాలను సందర్శన, అన్నసమారాధన

**-జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

శ్రీ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 29వ వార్డులో పలు వీధుల మొదలైన ప్రకాశరావు పేట స్టీల్ బాయ్స్ ఆధ్వర్యంలో రామజోగిపేట యూత్ మహిళలు ఎదుట, ఏఎస్ బీచ్ హాస్పిటల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో శుక్రవారం జనసేన నాయకులు మన్యాల శ్రీనివాసరావు పాల్గొని శ్రీ స్వామి వారిని సందర్శించి అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్నారు. మన్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలు కన్న అన్నదానం మిన్న అని శ్రీవరసిద్ది వినాయకుని ఆశీస్సులు ప్రజలందరి పైన ఎళ్ళప్పుడు ఉండాలని ఆకాంక్షించారు.

## ఏచూరికి సిపిఎం మండల కమిటీ ఘననివాళులు

కూనవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికట్ల కూనవరం సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రోజున మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడారు. ఏచూరి వామపక్ష యోధుడని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లో తీసుకెళ్లిన ఘనత ఆయనదేనన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం అలుపెరగని పోరాటాలు నిర్వహించారని తెలిపారు. మే 9వ తేదీన కూనవరంలో పార్టీ ప్రచార సభలో పాల్గొని పోలవరం నిర్వాసితుల పక్షాన మాట్లాడి, నిర్వాసితుల సమస్యలను కేంద్రం వరకు తీసుకువెళ్తానని ఆయన గుర్తు చేశారు. వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, ఆవుల ఉపేంద్ర, తలగాని నాగరాజు, సర్పంచ్‌లు నాగమణి, వెంకమ్మ, శంకర్, షణ్ముఖ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమతెరలు వితరణ

అనకాపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యం కోసం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచనలతో తమ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా అరబిందో సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా 2500 దోమతెరలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పగించామని అరబిందో ప్లాంట్ హెడ్ వి.రామకృష్ణ తెలిపారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ దయానిధికి ఫార్మా అరబిందో ఫౌండేషన్ తరుపున సిఎస్ఆర్ నిధులతో రూ.5.5లక్షల తో కొనుగోలు చేసిన 2500 దోమతెరలను అప్పగించారు. అరబిందో ఫౌండేషన్ ద్వారా సీఎస్ఆర్ నిధులు మాట్లాడుతూ తాను ఫౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అరబిందో అడ్మిన్ క్లస్టర్ హెడ్ హెచ్‌వి రామకృష్ణ హెడ్ గౌరిశంకర్ అడ్మిన్ బాబురావు పాల్గొన్నారు.

## గెలాక్సీ ఎస్24 అల్ట్రాలపై పరిమిత కాల ఆఫర్

ఆరిలోవ, సెప్టెంబర్13, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా స్మార్ట్ ఫోన్‌పై ఎన్నడూ లేని ధరను ప్రకటించింది. ఈ నెల 12 నండి గెలాక్సీ ఎస్24 అల్ట్రా పరిమిత వ్యవధి ఆఫర్‌లో భాగంగా కేవలం రూ. 109999కి అందుబాటులో ఉంటుంది. ఈ స్మార్ట్ ఫోన్ అసలు ధర రూ.129999. ప్రత్యేక ధరలో రూ.8000 ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌తో పాటు రూ.12000 అదనపు అప్‌గ్రేడ్ బోనస్ కూడా ఉంటుంది. ప్రత్యామ్నాయంగా, వినియోగదారులు రూ. 12,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు. అదనంగా, వినియోగదారులు 24 నెలలు పాటు నో-కాస్ట్ ఈఎంఐ ప్రయోజనం సైతం పొందవచ్చు. గెలాక్సీ ఎస్24 అల్ట్రా మొబైల్, ఏఐ యొక్క కొత్త శకానికి నాంది పలికింది, వినియోగదారులు గెలాక్సీ ఏఐతో మరిన్ని పనులు చేయగలుగుతారు.

## డక్కన్ కెమికల్స్ 60 లక్షల ఆర్థిక సాయం

**- అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు**

నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సహాయ నిధికి పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న డక్కన్ కెమికల్స్ యాజమాన్యం (ప్రైవేట్ లిమిటెడ్ ) రూ. 60 లక్షల ఆర్థిక సహాయాన్ని చంద్రబాబు నాయుడుకు చెక్కు రూపంలో అందజేశారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో యాజమాన్యం తరపున డైరెక్టర్ కె వి ఎల్ పి రాజు, కంపెనీ ఉపాధ్యక్షుడు ఏఎన్‌వీరారెడ్డి కలిసి ఈ చెక్కును విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కెవిఎల్ పిరాజు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా తరపున జిల్లా కలెక్టర్ సహాయ నిధికి ముందుగా రూ.10 లక్షలు అందజేయడం జరిగిందని తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన డెక్కన్ యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి అభినందించారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన విశాఖ ఎంపి శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ ఉక్కుకర్మాగారం సమస్యలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను విశాఖ్ ఎంపి ఎం. శ్రీభరత్ కలిసారు. అనంతరం ఆమె విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యలను పరిష్కరించేందుకు తగిన స్థాయిలో చర్చలు కొనసాగుతున్నాయని ఆమె హామీ ఇచ్చారు. అదనంగా కొత్త యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో రిక్రూట్‌మెంట్ అత్యవసర అవసరాన్ని ఎంపీ హెలైట్ చేశారు. అవసరమైన ఆర్థిక అనుమతుల కోసం ఆర్థిక మంత్రిత్వశాఖను శ్రీభరత్ అభ్యర్ధించారు.

## సీఎం రేవంత్‌కి రూ. 50 లక్షల చెక్కు అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

హైదరాబాద్ వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి శుక్రవారం నందమూరి బాలకృష్ణ కుమార్తె, విశాఖ ఎంపీ శ్రీభరత్ సతీమణి తేజస్విని సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి బాలకృష్ణ తరుపున రూ.50 లక్షల చెక్కును ఆమె అందజేశారు.

## సోలార్ వాడండి.. విద్యుత్ బిల్లు తగ్గించుకోండి

అగనంపూడి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అగంనపూడి సిడబ్ల్యూసిలో కసింకోట డివిజన్ ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా రామకృష్ణ ప్రసంగిస్తూ పర్యవరణ కాపాడాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఈ పథకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఒక కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు సామర్థ్యంపై సుమారు 120 యూనిట్లు ఉత్పత్తి వినియోగదారునికి ప్రస్తుతం వస్తున్న బిల్లు వేయి రూపాయలు సోలార్ ఏర్పాటు తర్వాత వచ్చే బిల్లు 338 రూపాయలు ఏడాదికి 8 వేల రూపాయలు ఇస్తుంది. ఏడిసి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంఇచ అగనంపూడి ప్రాంతం అర్బన్ ఏరియాలో ఉన్నందున మాకు సోలార్ ఏర్పాటు చేస్తామని చెప్పడం హర్షం వ్యక్తపరిచారు.

## వీఎంఆర్డీఏ టెండర్లకు భారీ స్పందన

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

వీఎంఆర్డిఏ టెండర్లలో కాసుల వర్షం కురిసింది. శుక్రవారం సిరిపురం కూడలి వద్దనున్నా బాలల ప్రాంగణంలో విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ దుకాణాలకు వాణిజ్య స్థలాలకు నిర్వహించిన బహిరంగ వేలంలో వీఎంర్డాఏ కు అధిక సంఖ్యలో స్పందన వచ్చింది సిరిపురం కూడలి వద్దనున్నా ఉన్న ఉద్యోగ భవన్ కాంప్లెక్స్ ఎంవీపీ సీతమ్మధార లాసన్స్‌బే కాలనీ, మాధవధార కుర్మన్నపాలెం కైలాసగిరి రాంనగర్ వీఎంఆర్డీఏ పార్క్ టీయూ-142 సెంట్రల్ పార్క్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయం, తదితర ప్రదేశాలలో నిర్మించి నిర్వహించ దుతున్న వాణిజ్య సముదాలయములు షాపులు, ఆడిటోరియంలు ఆఫీసులు, ఖాళీ స్థలములను నెలసరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు నిర్వహించిన బహిరంగ వేలంనకు స్పందనగా వచ్చిన 95 దరఖాస్తుదారులకు 28 దుకాణాలు కేటాయించడం జరిగింది. అత్యధికముగా ఎంవీపీకాలనీ, సెంట్రల్ పార్క్ ఎదురుగా ఉన్న దుకాణాలకు కైలాసగిరిపై నున్న రాంనగర్ దుకాణాలకు అత్యధిక అద్దెలకు దరఖాస్తుదారులు పాడుకోవడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్య క్రమాన్ని మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, వారి ఆధ్వర్యంలో కార్యదర్శి దాట్ల కీర్తి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డిఎఫ్ఓ శాంతి స్వరూప్ పరిపాలనాధికారి వెంకటేశ్వరరావు డిఈ రవిశంకర్ అధికారులు సిబ్బంది, తదితరులు నిర్వహించారు.

## సిఎంఆర్ షాపింగ్ అంటే .. ప్రపంచస్థాయి అనుభూతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఒడిశా రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ టెక్స్‌టైల్స్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్‌లో శుక్రవారం ఉదయం సినీహీరో విశ్వక్‌సేన్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా సీఎంఆర్ ఫౌండర్ ఛైర్మన్ మావూరి వెంకట రమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో 34వ షోరూమును మేడ్చల్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మేడల్స్‌లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుందన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలజీ మాట్లాడుతూ తన 34 షోరూమును మేడ్చల్‌లో ప్రారం భించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్‌స్టాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్నిరకాల వెరైటీలు డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ హీరో విశ్వక్‌సేన్ ప్రత్యేక ఆకర్షణగా నలిచారు. నాలుగు దశాబ్ధాలుగా వస్త్ర వ్యాపారరంగంలో క్వాలి టీకి, డిజైన్స్‌కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. అంతేకాకుండా తానే స్వయంగా అన్ని సెక్షన్లు తిరిగి అన్నిరకాల వస్త్రాలను పరిశీలించారు తనకు అన్ని రకాల కలెక్షన్స్ చాలా బాగా నచ్చాయన్నారు. అదేవిధంగా తాను షాపింగ్ చేయటం జరిగినది. విశ్వక్‌సేన్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలి వచ్చారు. తాను షాపింగ్ చేసిన వస్త్రాలను తన అభిమానులకు గిఫ్ట్‌గా ఇచ్చి అభిమానులలో మరింత ఉత్సాహాన్ని నింపారు. సీఎంఆర్ అంటే కుటుంబ మంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని అన్నారు. ఇక్కడ ధరలు అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. అభిమానులతో సెల్ఫీలు తీసుకుని ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని నింపారు.

## వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిష్కారాల కోసం వాల్‌మార్ట్ ఎన్ఈఐఎన్ ప్రోగ్రాం

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

భారతదేశ వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి వాల్‌మార్ట్ ఫౌండేషన్ మొత్తం 2.78 మిలియన్ల మూడు కొత్త గ్రాంట్‌లను ప్రకటించింది వాల్‌మార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాలీ గెహర్కి మాట్లాడుతూ వలాల్‌మార్ట్ ఫౌండే షన్ నిధులతో టాటా కార్నెల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్ ప్రెసిషన్ డెవలప్‌మెంట్ మద్దతుగా నేషనల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్ కార్నెల్ విశ్వవిద్యాలయం సమిష్టిగా భారతదేశం లోని 3,00,000 మంది రైతులను చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు.

## షవోమీ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్

**-తెలివైన రేపటి కోసం మాజికల్ రీయూనియన్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అవిష్కరణలతో గుర్తింపు దక్కించుకున్న గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ షవోమీ ఇం డియా నేడు దిగ్గజం నటి కత్రినా కైఫ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. షవోమీకి చెందిన విభిన్న శ్రేణి స్మార్ట్‌ఫోన్‌లు టీవీలు, టాబ్లెట్‌లకు కైఫ్ బ్రాండ్ అంబా సిడర్ వ్యవహరిస్తారు. షవోమీ వినియోగదారులతో తన సంబంధాన్ని బలోపేతం చేసేందుకు అత్యాధునిక సాంకేతికతను కోరుకునే భారతీయలకు ప్రాధాన్యతనిచ్చే ఎంపి కగా తనస్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా నిర్ధేశించుకుంది. కత్రినా కైఫ్ మాట్లాడుతూ షవోమీతో కలిసి పని చేసేందకు తిరిగా వచ్చినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఈబ్రాండ్ ప్రజల జీవితాల్లో మాయాజాలాన్ని తీసుకువచ్చే దశ బ్ధాపు వేడుకలను ఆచరించుకుంటున్న ఈ ఉత్తేజరకరమైన తరుణంలో కలిసి పనిచే యడం బాగుంది. అలయన్స్‌ల అసోసియేట్ డైరెక్టర్ ప్రతీక్ దాస్ మాట్లాడుతూ షవోమీ ఇండియా, కత్రినా కైఫ్ మధ్య ఈ ఉత్తేజకరమైన సహకారాన్ని ప్రకటించినం దుకు మేము ఆనందంగా వుంది. వినియోగదారులతో బాగా ప్రతిధ్వనించే రెండు దిగ్గజ బ్రాండ్‌లను ఒకచోట చేర్చింది. కత్రినా చరిష్మా, షవోమీ వినూత్న సంకేతికత అన్ని వయసుల వినియోగదారులను ప్రేరేపించే శక్తివంతమైన సినర్జిని సృష్టిస్తుందన్నారు.


ఇండియన్ బ్యాంక్ | విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: శ్రీమతి ముదునూరు సీతా రాజ్యలక్ష్మి, భర్త : శ్రీ ముదునూరు వర్మరాజు**, ఎఫ్‌ఎఫ్-3, 4వ ఫ్లోర్, నోబుల్ ప్యాలెస్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-530051 **(ఋణగ్రహీత & తనఖాదారు). హామీదారు: శ్రీ ముదునూరు వర్మరాజు, తండ్రి : ఎమ్. అప్పల నరసింహ రాజు**, ఎఫ్‌ఎఫ్-2, 4వ ఫ్లోర్, నోబుల్ ప్యాలెస్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-530051 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.13,41,244/-** (అక్షరాల పదమూడు లక్షల నలభై ఒక్క వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.11-09-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10.09.2024** నాటికి **రూ.13,75,096/-** (అక్షరాల పదమూడు లక్షల డెబ్బై ఐదు వేల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు**

చిన్న ముషిడివాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వార్డు నెం.2, చిన్న ముషిడివాడ గ్రామం, సుజాత నగర్ ఏరియా, ఎస్.నెం.153/2, 152/1పి, 2పి లోని 43.53 చ॥గ॥లు లేదా 36.396 చ॥మీ॥ల విస్తీర్ణంలో 894.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు 1220 చ॥అ॥ల విస్తీర్ణం గల నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-2 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** శ్రీ కెడివి గంగాధర రావు గారికి చెందిన స్థలం మరియు 33 అ॥ల వుడా రోడ్డు, **దక్షిణం:** కుమారి ఎమ్. దీప్తి గారికి చెందిన స్థలం, **పడమర :** శ్రీ సింగ్ గారికి చెందిన స్థలం, **ఉత్తరం:** విజపిఎస్ స్కూల్. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-2 హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-3, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది : 11-09-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ


## ఘనంగా జిల్లా స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

వన్‌టౌన్ ఏరియా ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ, ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ జిల్లా స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు ఘనంగా జరిగాయి. పైడా విద్యాసంస్థల అధినేత పైడాకృష్ణప్రసాద్ జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. నగరానికి చెందిన పలు పాఠశాలల విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొని హిందీ దేశభక్తి, సంస్కృత దేశభక్తి, జానపద, మాతృభాషల్లో దేశభక్తి గీతాలను బృందగానంతో మధురంగా ఆలపించి వారి దేశభక్తిని చాటుకున్నారు. పాల్గొన్న ప్రతి పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు విజేతలైన వారికి బహుమతులు అందచేసారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న సెంచూరియన్ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ విద్యతోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఓ.నరేష్ కుమార్, బివిపి ప్రతినిధులు వంకాయల సన్యాసి రాజు, రమేష్‌చంద్‌జైన్, ఎంవివి సత్యనారాయణ, ఎం.వి.రాజశేఖర్, సిహెచ్.వి.సత్యనారాయణ, పి.భాస్కరరావు, జిఎస్‌వి మాణిక్యాలరావు, పి.షర్మిల, వి.భువన సుందరి, ప్రోగ్రాం కన్వీనర్‌లు పి.వెంకటేశ్వరరావు,ఎంఎస్ఎల శైలజ, పాఠశాలల అధ్యాపకులు,బివిపి విశాఖశాఖ సభ్యులు, మహిళాశాఖ సభ్యులు పాల్గొన్నారు.

## కాలువలను క్లియర్ చేయడానికి ఆదానీ గంగవరం పోర్ట్ ప్రత్యేక బృందాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

భారతదేశంలోని లోతైన అత్యంత ఆధునిక ఓడవేవులలో ఒకటైన ఆదానీ గంగవరం ఓడరేవు భారీ తుఫానుల ప్రవాహాలను ఇతర క్లిష్టమైన ప్రవాహ మార్గాలను క్లియర చేయడంలో విశాఖపట్నం నగరానికి సమాయం చేయ డానికి ప్రత్యేక బృందాలు సహాయక చర్యలకు మళ్లించబడినందున ఈ చోరవ చాలా కీలకమైన సమయంలో వచ్చింది. ఏజిపియల్ బృందాలు రంగంలోకి దిగాయి వరదలను ప్రమాదాలను తగ్గించడం పెదగంట్యాడ గాజువాకలో ఏజిపిఎల్ జోక్యం నీటి స్తబ్ధతను నివారించడానికి సవాలు వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికి కీలకమైన రహదారి కార్యకలాపాలను నిర్వహించడానికిచాలా ముఖ్యమైనది పోర్టు యాజమాన్యం మాట్లాడుతూ ఆదానీ గంగవరం పోర్టులో మేము కష్ట సమయాల్లో సమాజానికి అండగా ఉంటామన్నారు. తమ ప్రత్యేక బృందాలు పరికరాలను మోహరిచండం ద్వారా మేము తుఫాను కాలువ క్లియెరెన్స్‌లో సహాయం చేస్తున్నాము కొనసాగుతున్న కురుస్తున్న వర్షాలకు విశాఖపట్నం అవస్థాపన స్థితిస్థాపకంగా ఉండేలా చూస్తాము అని చెప్పారు.

## పోలవరం నిర్వాసితులకు పరిహారం

**ఇప్పించే బాధ్యతను తీసుకుంటా..! -కూనవరంలో వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



కూనవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గోదావరి వరదలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అతి త్వరలోనే పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇప్పించే బాధ్యతను తీసుకుంటానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అల్లూరి జిల్లా కూనవరంలో శుక్రవారం వరద బాధితులను ఆమె పరామర్శించారు. ముందుగా ఉదయ్‌భాస్కర్ కాలనీ, బస్టాండ్, గిన్నెల బజారులలో వరద బాధితులను పరామర్శించారు. వరద బాధితులు తాము వరదలలో తాము ఎదుర్కొంటున్న బాధలను ఆమె వివరించి తమకు పోలవరం పరిహారం ఇప్పించి పునరావాసం కల్పించాలని పెద్దఎత్తున మహిళలు వివరించడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను చూశానన్నారు. సంవత్సరానికి రెండు పర్యాయాలు, మూడు పర్యాయాలు వరదలు రావడంతో పునరావాస కేంద్రాలలో తలదాచుకుని మళ్లీ రావడం లాంటి అన్ని విషయాలు తెలుసునన్నారు. ఇక్కడ పనులు కూడా లేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి స్వయంగా తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించే బాధ్యతను తాను తీసుకుంటానని ఆమె అన్నారు. తర్వాత వరద బాధితులకు మరలా తక్షణ సహాయం అందించే విధంగా కృషి చేస్తానని ఆమె బాధితులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్, తెలుగుదేశం మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్, యడవల్లి భాస్కర్, గడేసుల రంజిత్ కుమార్, గడ్డిపాటి ప్రసాద్, ఉమ, పొడియం అప్పారావు, జనసేన నాయకులు హేమంత్, సాంబశివరావు, నరేంద్ర, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలంలో బొజ్జరాయిగూడెం, తాళ్ళగూడెం, కొతులగుట్ట వరద బాధితులను పరామర్శించారు. అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె అన్నారు.

## గ్రీన్‌బెల్ట్‌ను ఆక్రమిస్తున్న సంఘ విద్రోహశక్తులు

**-జివిఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలి**



-జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ నగరాన్ని అందాల నగరంగా ఉండాలని పర్యావరణ పరిరక్షణకోసం జివిఎంసి గ్రీన్‌బెల్ట్‌ను నేషనల్ హైవేకు ఆనుకుని రోడ్డుపక్కన ఏర్పాటు చేసారు. అయితే కొంతమంది స్థానికులు గ్రీన్ బెల్ట్‌ను పాడుచేస్తు వాటిని ఆక్రమించుకునే విధంగా పార్కింగ్ స్థలంగాను, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లుగా ఉపయోగించుకునే విధంగా ఉపయోగించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎండాడ ప్రాంతంలో గల వరహగిరి నగర్ ప్రంతం ఎస్‌టి కాలనీకి ఆనుకున్న ఉన్న గ్రీన్‌బెల్ట్ చక్కటి ఆహ్లాద భరితంగా పచ్చని చెట్లతో ఉండేదని, అయితే కింతమంది వ్యక్తులు ఆ గ్రీన్‌బెల్ట్‌ను తొలగించి వాఇ స్థానంలో పార్కింగ్ స్థలంగా, వాణిజ్యసముదాయగా , డంపింగ్ యార్డుగా వినియోగించడం దురదృష్టకరం, దీని వలన పాదచారులు, స్థానికులు అటువైపు వెళ్లాలంటే తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. అత్యాధునికంగా జివిఎంసి గ్రీన్‌బెల్ట్‌ను ఏర్పాటు చేస్తే అసాంఘిక శక్తులు దీన్ని నాశనం చేసి పార్కింగ్ స్థలాలుగా, డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తగిన చర్యలు తీసుకుని గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్'ను జరుపుకుంటున్న టాటా ఈవీ

ఆరిలోవ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

భారతదేశపు ఎలక్ట్రిక్ మొబిలిటీ విప్లవానికి మార్గదర్శకు టాటా ఈవీ తన ఫెస్టివల్ ఆఫ్ కార్స్ వేడుకల్లో భాగంగా తన బెస్ట్ సెల్లింగ్ మోడల్స్ టియోగో ఈవీ, పంచ్ డాట్ ఇవి, నెక్సన్ డాట్ ఇవిలపై మునుపెన్నడూ లేని అత్యంత సరసమైన ధరలను ప్రకటించింది. ఇవీలను సగటు విని యోగదారులకు మరింత సరసమైనదిగా మార్చే ప్రయత్నంలో ఈవీల ధరలు నెక్సాన్ డాట్ ఈవీ కోసం రూ. 3లక్షల వరకు పంచ్ డాట్ ఈవీ కోసం రూ. 1.20 లక్షల వరకు తగ్గించబడ్డా యి. టాటా డాట్ ఈవీ స్థానికీకరణ సాంకేతికత మెరుగుదలల ప్రయోజనాలను వినియోగదారులకు అందజేస్తోంది. గత నెలలో ప్రారంభించిన కర్వ్ డాట్ ఈవీకి అనుగుణంగా ఐసిఈ ధరలను కూడా తీసుకురాగలిగింది. ఈ ప్రత్యేక ఆఫర్‌తో టాటా డాట్ ఇవి బెస్ట్ సెల్లింగ్ నెక్సన్ డాట్ ఈవి ధరలను ఐసీఈ మోడల్‌లతో సమానంగా పరిమిత సమయం వరకు తీసుకువస్తోంది.


వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, CHTTI LAKSHMAN** S/o CHATTI TATA RAO, R/o 30-68-20, YADAVA VEEDHI, VADLAPUDI, VIZAG changing my name from CHTTI LAKSHMAN to CHATTI LAKSHMAN S/o CHATTI TATA RAO henceforth being called as **CHATTI LAKSHMAN** for all purposes. **(Ro.No.23665)**

★ **I, GORLE NAGARJUNA** S/o GORLE APPA RAO, R/o 16-153, SRINIVASA NAGAR, VEPAGUNTA,VIZAG changing my name from GORLE NAGARJUNA to GORLE APPALA NAGARJUNA RAO S/O GORLE APPA RAO henceforth being called as **GORLE APPALA NAGARJUNA RAO** for all purposes. **(Ro.No.23685)**

★ **నేను, లక్ష్మీ దేవి నెవటియా** W/o అనిల్ నెవాటియా 11-08-1972న డోర్ నెం. 7-5-172(7) 401, బీచ్ రోడ్, పాండు రంగాపురం, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్ ఇండియాలో నివాసం ఉంటున్నాను, నా పేరును ఆంధ్రప్రదేశ్ ఇండియాగా మార్చుకున్నాము **లక్ష్మీ నెవాటియా** 11-09-2024 తేదీ నాటి అఫిడవిట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. **(Ro.No.23505A)**

★ **I, GOLLA ZIMIRI MANOHAR** S/o GOLLA PAUL RAJ R/o 31-33-63, RAJEEV NAGAR, KURMANNAPALEM, VIZAG changing my name from GOLLA ZIMIRI MANOHAR to GOLLA ZIMRIE MANOHAR S/o GOLLA PAUL RAJ henceforth being called as **GOLLA ZIMRIE MANOHAR** for all purposes. **(Ro.No.23672)**

★ **I, DEVERA AJAY KUMAR** S/o DEVARA POLIPALLI, R/O 30-68-5, KANITHI RH COLONY, VADLAPUDI, VIZAG changing my name from DEVERA AJAY KUMAR to DEVARA AJAY KUMAR S/o DEVARA POLIPALLI henceforth being called as **DEVARA AJAY KUMAR** for all purposes. **(Ro.No.23734)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**SUMMONS FOR SETTLEMENT OF ISSUES**
**(Order V Rule 1,3,5 & 20 of CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**O.S.NO.8/2024**

Between:
**R.A.S. Ravisankar & 71 others** ...Plaintiffs
And
**Vepa Lakshmi & 27 others** ...Defendants

To
1. **Gollapudi Appala Trinadha Sriramamurhty,** S/O. Kameswara Rao, Aged about: 67 yrs, Occupation: Retired Servant, Resident of : Flat No.2, Steel Apartment, 4-6923/1, Lawsonsbay Colony, Visakhapatnam-17 **(Def.No.9)**
2. **Tanikella Maitrayi,** W/O. T. Venkata Ramana Murthy, Aged about: 48 yrs, Occupation: Housewife, Resident of : H.No. 1-99-2, Sector-5, MVP, Visakhapatnam- 17 **(Def.No.10)**

Whereas the Plaintiffs has instituted the above suit for partition of suit Schedule property which is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above suit is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your written statement in the suit within 30 days from the date of this publication, and in case of your failure to do so the above suit will be heard and determined in your absence.

This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.535/24 in O.S.No. 8/2024.

**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Siddipet 12/9/2024** **Cell: 9885611455**

**NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)**
**(Under Order V Rule 20 CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**I.A.No.339/2024**
**In**
**O.S.NO.8/2024**

To
1. **Gollapudi Appala Trinadha Sriramamurhty,** S/O. Kameswara Rao, Aged about: 67 yrs, Occupation: Retired Servant, Resident of : Flat No.2, Steel Apartment, 4-6923/1, Lawsonsbay Colony, Visakhapatnam-17 **(Res.No.9)**
2. **Tanikella Maitrayi,** W/O. T. Venkata Ramana Murthy, Aged about: 48 yrs, Occupation: Housewife, Resident of : H.No. 1-99-2, Sector-5, MVP, Visakhapatnam- 17 **(Res.No.10)**

Whereas the Petitioners/Plaintiffs has filed the above Petition seeking injunction from alienation of the Petition schedule property, and the same is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above petition is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your counter in the petition , and in case of your failure to do so the above petition will be heard and determined in your absence.

This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.622/24 in I.A.No. 339/2024 in O.S.No.8/2024.

**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Siddipet 12/9/2024** **Cell: 9885611455**



ఇండియన్ బ్యాంక్ | విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: శ్రీ ముదునూరు వర్మ రాజు, తండ్రి : ఎమ్.అప్పల నరసింహ రాజు,** ఎఫ్‌ఎఫ్-3, 4వ ఫ్లోర్, నోబుల్ ప్యాలెస్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం. **హామీదారులు: 1. శ్రీమతి ముదునూరు సీతా రాజ్యలక్ష్మి, భర్త : శ్రీ ముదునూరు వర్మరాజు,** ఎఫ్‌ఎఫ్-3, 4వ ఫ్లోర్, నోబుల్ ప్యాలెస్, చిన ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051. **2. శ్రీ ముదునూరు సందీప్, తండ్రి : శ్రీ ముదునూరు వర్మరాజు,** ఎఫ్‌ఎఫ్-3, 4వ ఫ్లోర్, నోబుల్ ప్యాలెస్, చిన ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.6,41,942/-** (అక్షరాల ఆరు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.11-09-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10.09.2024** నాటికి **రూ.6,59,376/-** (అక్షరాల ఆరు లక్షల యాభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు**

చిన్న ముషిడివాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వార్డు నెం.2, చిన్న ముషిడివాడ గ్రామం, సుజాత నగర్ ఏరియా, ఎస్.నెం.153/2, 152/1పి, 2పి లోని 43.53 చ॥గ॥లు లేదా 36.396 చ॥మీ॥ల విస్తీర్ణంలో 894.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు 1220 చ॥అ॥ల విస్తీర్ణం గల నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-3 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** శ్రీ కెడివి గంగాధర రావు గారికి చెందిన స్థలం మరియు 33 అ॥ల వుడా రోడ్డు, **దక్షిణం:** కుమారి ఎమ్. దీప్తి గారికి చెందిన స్థలం, **పడమర :** శ్రీ సింగ్ గారికి చెందిన స్థలం, **ఉత్తరం:** విజపిఎస్ స్కూల్. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-3 హద్దులు: తూర్పు:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం:** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **పడమర :** ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-2, **ఉత్తరం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది : 11-09-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ



యూకో బ్యాంక్
తిరుపతి శాఖ, 132, టి.పి.ఏరియా, విష్ణు నివాసం కాంప్లెక్స్ ఎదురుగా, తిరుపతి , ఫోన్: 0877-2225704
email: tirupa@ucobank.co.in

**డిమాండ్ నోటీసు**

**2002వ సంవత్సరపు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యొక్క సెక్షన్-13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటన**

దిగువ తెలిపిన వ్యక్తులు అనగా కాలమ్ నెం.1లో తెలిపిన పేర్లు గల వ్యక్తులు రుణగ్రహీతలు/ హామీదారులు. కాలమ్ నెం.2లో తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు పేర్కొనబడినది. రుణగ్రహీతలు చెల్లించని బకాయిలు సొమ్ము వివరాలు కాలమ్ నెం.3లో పేర్కొనబడినది. పలుమార్లు నోటీసులు పంపించిననూ కూడా బకాయి సొమ్ము చెల్లించుటలో విఫలమైనందున ఆర్.బి.ఐ. మార్గదర్శక సూత్రాల మేరకు తేది: 28.07.2024న సదరు బకాయిలను నిరర్థక (ఎన్.పి.ఎలు) ఆస్తులుగా వర్గీకరించడమైనది. SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ రుణఖాతాలకు ఎదురుగా తెలియజేసిన రుణగ్రహీతలకు/ హామీదారులకు తేది 05.09.2024 న పంపిన నోటీసు వారిచే స్వీకరించబడకుండానే వాపసు వచ్చినది. కావున సంబంధిత రుణగ్రహీతలు కాలమ్ నెం.3లో వారి పేర్లకెదురుగా తెలియజేసిన బకాయి సొమ్మును ఈ నోటీసు ప్రచురితమైన తేది నుంచి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా, లేనిపక్షంలో యూకో బ్యాంక్, తిరుపతి శాఖ వారు తమకు రావలసిన బకాయి సొమ్ము రాబట్టుకునే నిమిత్తం SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించి అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను తగిన చట్టపరమైన చర్యలు తీసుకొనుట జరుగునని ఇందుమూలముగా పిలుపునివ్వడమైనది.

| రుణగ్రహీతల / హామీదారుల పేర్లు మరియు చిరునామాలు (1) | తనఖాలో గల ఆస్తులు (2) | బకాయి మొత్తం (రూ.లలో)(3) |
|---|---|---|
| 1) శ్రీ పులిదిండి శశికిరణ్ (రుణగ్రహీత) తండ్రి పి.నాగేశ్వరరావు<br>2) శ్రీ పులిదిండి నాగేశ్వరరావు (గ్యారంటారు)<br>ఇరువురి నివాసం : ఫ్లాట్ నెం.302, 2వ అంతస్తు, శ్రీ పవన్ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.1 &2, సర్వేనెం.48/1, వివేకానంద నగర్ లేఅవుట్, యందాడ గ్రామం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ & రూరల్ మండలం, విశాఖపట్నం జిల్లా - 530045<br>ఖాతానెం. 10420610047958 (HL)<br>01370610130254(PAPL),<br>30670410000014(OD ),<br>28640610003053 (Car Loan) | ఒరిజినల్ విక్రయపత్రంనెం.839/2017, తేది:28.02.2017. విశాఖపట్నం జిల్లా మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం రూరల్ మండలం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యందాడ గ్రామం, సర్వేనెం.48/1, పట్టానెం.387, వివేకానంద నగర్ లేఅవుట్‌లోని ప్లాటు నెం.1&2 యొక్క పూర్తి విస్తీర్ణం 638చ.గలలో నిర్మించిన శ్రీ పవన్ ప్యారడైజ్ 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.302 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 950 చ.అ. ( కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా) మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 36.52 చ.గ. లేదా 30.53 చ.మీ. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.3 స్థలం, దక్షిణం: సర్వేనెం.48/2 భూమి, పడమర: సర్వేనెం.49 భూమి, ఉత్తరం: 30అ. వెడల్పు గల రోడ్డు, **2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302 హద్దులు:** తూర్పు: కామన్‌కారిడార్ & మెట్లు, దక్షిణం: ఖాళీ స్థలం, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం.302 & 303 యొక్క కామన్ గోడ | రూ. 53,74,164.24 తేది: 30.06.2024 నాటికి + తేది: 01.07.2024 నాటి నుండి తదుపరి వడ్డీ & ఇతర ఖర్చులు |

తేది: 05.09.2024 స్థలం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, యూకోబ్యాంక్, తిరుపతి శాఖ



## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఎంపి శ్రీభరత్



6లో

## సిఎం రేవంత్‌కి రూ. 50 లక్షల చెక్కు అందజేసిన శ్రీభరత్ సతీమణి తేజస్విని



6లో



## శ్రీయోగసాస్త గణపతిగా శ్రీసంపత్ వినాయగర్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

శ్రీయోగసాస్త గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ స్వామి శుక్రవారం భక్తులకు దర్శన మిచ్చారు. నగరం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గణపతి హోమం, నాదస్వర కచేరి ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 2350 మందికి చేపట్టారు. సాయంత్రం ఏర్పాటు చేసిన భక్తి సంగీత గాత్ర కచేరి ఆకట్టుకుంది. తదుపరి యోగ సాస్త గణపతి అవతారంలో విశేష అలంకరణను స్వామి వారికి నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తెలత్తకుండా ఆలయ ఈవో కె.శిరీష, ఫ్యామిలీ ఫౌండర్ నెంబర్ టిఆర్ చోలాన్ దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విఎంఆర్డిఏ టెండర్లకు... భారీ స్పందన

- పాల్గొన్న విఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాథన్, డిఎఫ్‌వో శాంతి స్వరూప్, తదితర అధికారులు





6లో

## స్పీకర్ అయ్యన్నపాత్రుడి చొరవ



- నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో జిమ్ పరికరాల పునరుద్ధరణ
- వారం రోజుల్లోనే స్పీకర్ సొంత నిధులతో మరమ్మతులు

9లో

## సమస్యల పరిష్కారంలో .. నిర్లక్ష్యం వద్దు

- అధికారులను హెచ్చరించిన అల్లూరి కలెక్టర్ దినేష్‌కుమార్



8లో

## అధైర్య పడొద్దు.. అండగా మేముంటాం


- అరకు ఎంపి తనూజరాణి చట్రాపల్లి బాధితులకు ఆర్థిక సాయం, నిత్యవసర సరుకుల పంపిణీ
- పాల్గొన్న జడ్జీ చైర్‌పర్సన్ సుభద్ర, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



9లో

## ఘనంగా జిల్లా స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

- జ్యోతిప్రజ్వలన చేసిన పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్



6లో

## సిఎంఆర్ షాపింగ్ అంటే .. ప్రపంచస్థాయి అనుభూతి

- ఫౌండర్ అండ్ ఛైర్మన్ మావూరి వెంకటరమణ
- తెలంగాణలోని మేడ్చల్‌లో 34వ షోరూమ్ ప్రారంభం





6లో




VMRDA
VISAKHAPATNAM METOPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

NTR SMART TOWNSHIPS

ADDRESSING THE ASPIRATION OF MIDDLE INCOME GROUP FAMILIES FOR QUALITY HOUSING





Development of MIG Layouts with Best Infrastructure at Affordable Prices in Visakhapatnam, Anakapalli and Vizianagaram Districts by VMRDA.

LAYOUT FACILITIES: 60 Ft - BT Roads, 30 Ft - CC Roads • Water Supply to each plot • Underground Drainage System • Parks & Avenue Plantation

ADDITIONAL FACILITIES: • Ward Secretariats • Communicty Halls • Play Grounds for Children • Community Markets • Accommodation for other social needs

FEATURES

• Litigation free and clear title lands. • **150, 200, 240 Sq.yds** MIG Plots • Allotment of Plots through E-lottery.
• **10% of plots** Reserved to State Government Employees with 20% rebate on price
• **5% of plots** Reserved to State Government Retired Employees • **5% Rebate** on full payment of the plot value.

Layout in Visakhapatnam District

| Sl. No. | Name of the Area | Total Extent in Acs | Total Plots | Balance plots available for Lottery | Rate per Sq.yds in Rs. |
|---|---|---|---|---|---|
| 1. | Palavalasa | 76.96 | 472 | 308 | Rs.14,500/- |

Layout in Anakapalli District

| Sl. No. | Name of the Area | Total Extent in Acs | Total Plots | Balance plots available for Lottery | Rate per Sq.yds in Rs. |
|---|---|---|---|---|---|
| 1. | Adduru | 20.00 | 146 | 146 | Rs. 6,500/- |

Layouts in Viziangaram District

| Sl. No. | Name of the Area | Total Extent in Acs | Total Plots | Balance plots available for Lottery | Rate per Sq.yds in Rs. |
|---|---|---|---|---|---|
| 1. | Raghumanda | 22.46 | 229 | 52 | Rs.6,500/- |
| 2. | Jiyyannavalasa | 12.13 | 126 | 40 | Rs.7,500/- |
| 3. | Garividi | 21.30 | 211 | 211 | Rs.7,700/- |

HOW TO APPLY

• Eligible applicants can apply through website **http://migapdtcp.ap.gov.in**
• Initial payment of 10% of the plot price along with the application is mandatory

For any queries please contact : VMRDA, 8th floor, Udyog Bhavan, Siripuram Junction, Visakhapatnam-530003.

Phone No. : 0891-2754133, 2754134, E-mail ID : mcvmrda@gmail.com & secyvmrda@gmail.com

Metropolitan Commissioner, VMRDA

## భారీ వర్షాలకు ఇటుక వ్యాపారులు కుదేలు

ఆనందపురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నిర్వహిస్తున్న ఇటిక బట్టీల వ్యాపారంపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపించింది. ఎన్నడూ లేని విధంగా కుంభవృష్టి కురవడంతో మెట్టు, పల్లపు ప్రాంతాలు అన్నీ జలమయమయ్యాయి. దీంతో ఆనందపురం మండలంలో పలు గ్రామాల లోని ఇటిక బట్టీలు నీట మునిగి ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. సాధారణంగా ఇటిక బట్టీలకు ప్రధాన ముడిసరుకు అయిన మట్టి ఎక్కువగా లభ్యమయ్యే పొలాలనే వ్యాపారులు లీజుకు తీసుకొని ఇటుక బట్టీలను నిర్వహిస్తుంటారు. కాగా ఇటీవల ఎన్నడు లేనివిధంగా అసాధారణ వర్షాలు కురవడంతో ఇటిక బట్టీలు అన్నీ నీట మునిగాయి. ఆనందపురం మండలంలోని బోని, సిర్లపాలెం, దుక్కవానిపాలెం, గిడిజాల, గొట్టిపల్లి, వెంకటాపురం, గుడిలోవ తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన ఇటుక బట్టీలు వర్షానికి పనికిరాకుండా పోయాయి. ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు వేలాది రూపాయలు వేతనాలు చెల్లించి వ్యాపారులు ఇటుకలను తయారు చేయిస్తుంటారు. అలా తయారు చేసిన ఇటుకలను స్థానికంగా విక్రయించడంతోపాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. కాగా ఈ ఏడాది ఇంత వరకూ సాఫీగా సాగిన వ్యాపారాన్ని తుఫాను అతలా కుతలం చేసింది. ఇటుక బట్టీలతో పాటు వాటి తయారీకి వినియోగించే ముడిసరుకు కూడా నీట మునగడంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోయి కోలు కోలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం సహాయం అందించి తమను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## 17న నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ

ఆనందపురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు, నులిపురుగులు నివారించే ఆల్బెండజోల్ మాత్రలను ఈ 17 న అందజేయనున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.గంగు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న 16,424 మందికి మాత్రలు మింగించనున్నట్లు ఆయన తెలిపారు. మాత్రలను ఒకేసారి అందరికీ మింగించడం వల్ల నులిపురుగుల నిర్మూలన సాధ్యం అవుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం అరగంట తర్వాత మాత్రలు నమిలి మింగాలని చెప్పారు. గర్భిణీ లు ఇప్పటి వరకూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోకపోతే ఇప్పుడు వేసుకోవచ్చని చెప్పారు. 17న మాత్రలు మింగని వారు ఈ నెల 25 వ తేదీన వేసుకోవాలని గంగు నాయుడు సూచించారు.

## భూదేవి యూత్ కమిటీ ఆధ్వర్యాన వినాయక ఉత్సవాల అన్నదానం

మాధవధార, సెప్టెంబర్, 13,ప్రభాతవార్త



వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి మహోత్సవంలో భాగంగా మాధవధార,మర్రిపాలెం ప్రాంతంలో గల శ్రీ భూదేవి యూత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 50 వార్డు టిడిపి అధ్యక్షులు ససపల ప్రసాద్,50 వార్డు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పైడి పుణ్యవతి పాల్గొని వారి చేతులు మీదుగా ప్రారంభించారు. భూదేవి యూత్ కమిటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలు పైగా వినాయక చవితి ఉత్సవాలు చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి ఒక్కరి సహకారంతో కొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క ప్రజలు కూడా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



వరదలతో ఆపారంగా నష్టపోయిన బాధితులకు అండగా నిలుస్తూ తమ వంతుగా చేయూతనందిస్తున్నారు. ఈ క్రమంలో గాజువాకలోని ఆదర్శ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు సమకూర్చిన ఒక లక్షా యాభై ఏడువేల ఆరువందల డబ్బై ఏడు రూపాయల చెక్కును అందించి ఉదారత చాటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపుకు స్పందించిన పాఠశాల యాజమాన్యం ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పార్టీ కార్యాలయంలో అందజేశారు. యాజమాన్యం చూపిన ఉదారతను ఆయన కొనియాడారు. ప్రకృతి విపత్తు సమయంలో మానవత్వాన్ని చూపుతూ సాయం చేసేందుకు ముందుకు వస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రజలు నిలవాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పవలూరి ప్రభ,ప్రిన్సిపాల్ నేమాని గీత,వంశీ కిషోర్,నేమాని జగన్,నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరిపంట రక్షణపై రైతులకు సూచనలు

ఆనందపురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

తుఫాను కారణంగా నీట మునిగిన వరిపంటను రక్షించి కోడడానికి వ్యవసాయ శాఖ అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. మండలంలో పర్యటించిన వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ పలు సూచనలు చేశారు. పొలంలో చేరిన నీటిని తీసిన వెంటనే ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ చల్లాలని చెప్పారు. నాట్లు వేసిన 20 రోజులు లోపు ముంపున్న నివారణకు ఎకరానికి 500 మిల్లీ లీటర్ల వేప నూనెను పిచికారీ చేస్తే అదుపులోకి వస్తుందన్నారు. ఆకుముడత, దోమను అరికట్టవచ్చని వివరించారు. ఆకుముడత, తెల్ల చిత్తను పంట పై గుర్తిస్తే వెంటనే ఎకరానికి 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును పిచికారి చేయాలన్నారు. పంట పొడ తెగులను గమనిస్తే నివారణ కోసం హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చెయ్యాలని ఈ చర్యలు వలన తెగుళ్ళ బారి నుంచి రక్షించు కోవచ్చునని ఆమె తెలిపారు.

## సీతం కళాశాలలో బీబీఏ కోర్సు ప్రారంభోత్సవం, ప్రవేశ వేడుకలు

మాధవధార, సెప్టెంబర్, 13,ప్రభాతవార్త



విజయనగరం పట్టణం , గాజులరేగ , సీతం కళాశాల లో బీ.బీ.ఏ కోర్సు ప్రారంభోత్సవం మరియు ప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి . బీ.బీ.ఏ కోర్సు పై విద్యార్థిని , విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా॥కట్టమణి ( వైస్ ఛాన్సలర్ - కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ) విచ్చేసారు. ఈ సందర్భంగా డా॥కట్టమణి గారు మాట్లాడుతూ బీ.బీ.ఏ కోర్సు ద్వారా విద్యార్థులు మేనేజ్మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, అకౌంటింగ్ మరియు మానవ వనరుల వంటి ప్రధాన వ్యాపార రంగాలపై సమగ్ర అవగాహన పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, సీతం ప్రిన్సిపల్ డాక్టర్ ద్వివేదుల రామమూర్తి డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ యస్ వరదరాజీ గారు మాట్లాడుతూ కోర్సు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపన ద్వారా ముగిసింది.

## ప్రజలను మరోసారి మోసం చేసిన 'బాబు'..!

నన్ను కొనాలని చూసారు- వైసిపిఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

కొయ్యూరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త





సూపర్ సిక్స్ వంటి అమలుకాని పథకాలతో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మరోసారి మోసగించి అధికారంలోకి వచ్చారని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆరోపించారు. శుక్రవారం మండలంలో స్థానిక జడ్పీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన వైసిపి ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ - అధికారం కోల్పోయామని కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు, అంతా జగన్ వెంటే నడిచి 2029లో మరలా అధికారం సాధిద్దాం అన్నారు. తనను రూ.కోట్లతో కొనడానికి అధికార కూటమి నేతలు యత్నించారని, అయినా తాను అమ్ముడుపోనని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయించిన ఒక మాజీ ఎమ్మెల్యే పరిస్థితి ఏమైందో అందరికి తెలిసిందే అన్నారు. ఆ మాజీ ఎమ్మెల్యే రెండుసార్లు ఓడిపోయినప్పటికీ ఇంకా అధికారంలో ఉన్నట్లే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా, పాడేరులో అధికారంలో ఉన్నది వైసిపీ మాత్రమే అన్నారు. తనను గెలిపించిన కార్యకర్తలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాల్సిందేనని, ఆ విషయం కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. తాను మరోపార్టీ వైపు వెళ్తున్న వదంతులు తప్పని, తనను గుర్తించిన జగన్ కు ద్రోహం చేయనని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ- కొయ్యూరు మండలంలో వైసిపికి తిరిగే ఏమాత్రం పోటీ కానే కాదన్నారు. టిడిపిలో లాగా వైసిపిలో గ్రూపు రాజకీయాలు లేవన్నారు.

**స్థానిక సమరానికి సిద్ధం కండి :** పార్టీ కార్యకర్తలు, మండల నేతలు స్థానిక సమరానికి సిద్ధం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, మాజీ రాష్ట్ర బి.సి డైరెక్టర్ గాది నాగమణి,మాజీ విశాఖపట్నం మార్కెట్ యార్డు చైర్మన్ జైతి రాజామణమ్మ, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ,ఎంపీటీసీలు బిడిజాన అప్పారావు,పాడుకు రత్నం, సర్పంచ్ మల్లీశ్వరి, సచివాలయం కన్వీనర్ బండి సుధాకర్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరెల గంగాధరం, జిల్లా బూత్ కన్వీనర్ పాట్టెలి నాగభూషణం, మాజీ వైసిపిసిపి చైర్మన్ అప్పన గజ్జయ్యదొర ,సుమర్ల సూరిబాబు ,సర్పంచులు పోతేశ్ శ్రీను,రావుల వెంకటలక్ష్మి,పాంగి భవాని, నెమాని నూకాలమ్మ, సర్రా చంద్రరావు, శోభన్, నాయకులు దూసం శ్రీను,గాడి అర్జీరావు, నర్ర కృష్ణకుమార్, వనంబాబు, కుసుమ,పెట్ల గాంధీ, బంటు బుజ్జి, రామారావు, అభిమానులు పాల్గొన్నారు.

## మళ్లీ రాజకీయాల్లోకి రిటైర్డ్ ఈవో, మాజీ వైస్ ఎంపీపీ?

### టిడిపిలో చేరేందుకు జలుమూరి చంద్రశేఖర్ సన్నాహం!

కొయ్యూరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



ఒకప్పుడు మండలంలో రాజకీయంగా ఒక ఊపు ఊపిన మాజీ వైస్ ఎంపీపీ, చీడిపాలెం మాజీసర్పంచ్, రిటైర్డ్ ఈవో జలుమూరి చంద్రశేఖర్ మళ్లీ రాజకీయాల్లోకి రానున్నట్టు తెలియ వస్తోంది. 1989-93 సం. ల మధ్యకాలంలో మండలంలోని చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ గా, అదే సమయంలో వైస్ ఎంపీపీగా పదవులు చేపట్టిన చంద్రశేఖర్, అప్పటి టిడిపి ఎమ్మెల్యే ఎం వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. అటుపై ఏపీపీఎస్సీ ద్వారా వీడివో గా ఎంపికై, అటు పై పంచాయతీ కార్యదర్శి గా, మేజర్ పంచాయతీల ఈవోగా పలు మండలాల్లోని పలు పంచాయతీల్లో పనిచేశారు, చివరగా పాయకరావుపేటలో మేజర్ పంచాయతీ ఈవోగా పనిచేస్తూ ఇటీవల రిటైర్ అయ్యారు. ప్రస్తుతం స్వగ్రామం మండలంలోని సింగవరంలో ఉంటున్న ఆయన తాజాగా మళ్లీ రాజకీయాల్లోకి రావడానికి తీవ్ర ఆసక్తి కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు టిడిపి పెద్దల సమక్షంలో పార్టీలో చేరి, అవకాశం ఇస్తే ప్రజాసేవకు అంకితం అవ్వాలని చంద్రశేఖర్ భావిస్తున్నట్టు తెలియ వచ్చింది.

## గబ్బాడ మృతి టీడీపీకి తీరని లోటు: మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



టిడిపి పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ. సింహాచలం గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతు వైద్య సేవలు పొందుతున్నపటికి పరిస్తితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన శుక్రవారం ఉదయం పాడేరు జి జి హెచ్ ఆసుపత్రి లో చేర్పించినప్పటికి పరిస్తితి విషమించి మృతి చెందారు. ఈ వార్త తెలుసు కుని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దిగ్భ్రాంతికి గురయ్యారు. హుటాహుటిన గుడివాడలో మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి ఎం. మణికుమారి,మాజీ జిల్లా చైరపర్సన్. వంజంగీ కాంతమ్మ,,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి , ఆండిభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసి శశి భూషణ్, తాంగుల మహేష్, పాడేరు మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, కొట్టగుల్లి రామారావు,కొట్టగుల్లి రమేష్ నాయుడు,పుసర్ల గోపి, డప్పోడీ బుజ్జి, వైస్ ఎంపిపి గంగ పూజారి శివ, గోపి, జంపరంగి తిరుపతి,గాడుతుల మురళి, బుక్క రాజేంద్ర, బుక్క జగదీష్, గిడ్డి అప్పలనాయుడు, కూడి రాము నాయుడు, నివాళులు అర్పించారు.

## ఘనంగా హిందీ దివాస్

నక్కపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం గోడిచర్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్ ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమం ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. అప్పారావు జ్యోతి ప్రజ్వాలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో హిందీ ఉపాధ్యులు రమణి కుమారి, శ్రీనివాస్ లు తో పాటు పాఠశాల ఉపాధ్యాలు అందరు కూడా పాల్గొన్నారు.
విద్యార్థులు అందరు ఉత్సాహం గా నృత్య ప్రదర్శనలు చేసారు. పాటలు పాడారు. చక్కగా హిందీ దివాస్ కి సంబందించిన డ్రాయింగ్ వేశారు, పద్యాలు పాడారు.

## సహజంగా దొరికే ఆకుకూరల్లో విలువైన పోషకాలు : ఎంపీపీ గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



మనకు సహజంగా దొరికే మునగ, బచ్చలి, తోటకూరతో బాటు జామ, నిమ్మ, పండ్లలో కూడా విలువైన పోషకాహార పదార్థాలు ఉంటాయని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం సీడీపిఓ ఎల్.దేవమణి అధ్యక్షతన సూపర్ వైజర్ అరుణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నుండి.ఇచ్చే పోషకాహారమే కాకుండా మనకు తక్కువ ఖర్చుతో.ఎక్కువ పోషకాలు గల ఆకుకూరలు, పండ్లు ను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.ఓ రామారావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి ముందుగా చేరాలన్నారు. వెలుగు హెచ్.డి.సీసీ నిర్మల మాట్లాడుతూ వెలుగు ద్వారా మన ఇంటి.పెరట్లో కూరగాయలు పెంచుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు మాసోత్సవాలపై నెల రోజులు చేసే కార్యక్రమాలను సి.డి.పి.ఓ. ఎల్ .దేవమణి వెల్లడించారు. నెలరోజులు అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పోషక పదార్థాల స్టాల్ ను ప్రజాప్రతినిధులు సందర్శించారు. వాటిని రుచిచూసారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలను ఎంపికలు చేశారు .మొదటి బహుమతి రాగి హాల్వా కన్నయమ్మపేట అంగన్వాడీ టీచర్ ఎర్రయమ్మ, .రెండవ బహుమతి బీట్ రూట్ హాల్వా చేసిన ఎర్రంపాడు అంగన్వాడీ టీచర్ అరుణకుమారికి, మూడవ బహుమతిగా బాలామృతం హాల్వా చేసిన రాజవొమ్మంగి -3 అంగన్వాడీ టీచర్ కె. నూకరత్నం కు ప్రజాప్రతినిధులు, సి.డి.పి.ఓ ఇవ్వడం జరిగింది. ఏడుగురు గర్భిణీలకు ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, సీడీపీఓ దేవమణి, వార్డ్ మెంబర్స్ చేతుల మీదుగా శ్రీమంతాలను చేసి కానుకలను ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో సీడీపీఓ దేవమణి ఎంపిపి వెంకటలక్ష్మి సర్పంచ్ రమణి ,ముప్పన సావిత్రి, వార్డ్ మెంబర్స్ దేవి, లోవకుమారి వెలుగు సీసీ నిర్మల , విఓ లీడర్స్, సెక్టార్ సూపర్ వైజర్ అరుణ లత, సి.హెచ్ ఓ రామారావు, ఏఎన్. ఎం లు రత్న కుమారి, సత్యవతి, భవాని, అంగన్వాడీ కార్యకర్తలు మొత్తం 26 మంది, గర్భిణీ లు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు..

## నూతన ఎస్ఐగా పాపి నాయుడు

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



దుంబ్రిగుడ మండలం లో నూతన ఎస్ ఐ గా పాపి నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎలమంచిలి మండలంలో పనిచేసిన పాపి నాయుడు దుంబ్రిగుడ మండలం లో బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్ఐ సంతోష్ కుమార్ బదిలీపై అనకాపల్లి జిల్లా కు బదిలీ అయ్యారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళి

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



: అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి స్థానిక మండల అపార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. అరుకు సంతబయలులో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్పీ పోతురాజు మాట్లాడుతూ సీతారం ఏచూరి కార్మిక,కర్షక,రైతుల బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు అని చెప్పారు. 2005 నుంచి 2017 వరకు పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ దేశంలోని సామాన్య, పేద ప్రజల గొంతుకయ్యారన్నారు. విద్యార్థి సంఘం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. సీతారాం ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గసభ పంచాయతీ సర్పంచ్ పి సునీత, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, సిపిఎం నాయకులు టి సూర్యనారాయణ, వార్డు సభ్యులు పి సత్యనారాయణ,గోపాల్, మత్తు, రామచందర్,మోహన్ దాస్, ధర్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరుకున్న జనవాణి

నక్కపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అధ్వర్యంలో నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న జనవాణి కార్యక్రమానికి ఐదో రోజు స్పందన లభించింది. శివ దత్తోపాటు వినతలు స్వీకరించిన వారిలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, దావరాసింగ్ రాజా, బంగారి రాజు, సుంకర సాయి తదితరులు ఉన్నారు.

## ఉచితంగా దోమతెరల పంపిణీకి చర్యలు : కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా జిల్లాలో ఉచితంగా దోమతెరలు పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ Corporate Social Responsibility) (CSR) క్రింద మెస్సర్స్ టయోత్సు రేర్ ఎర్త్స్, అచ్యుతాపురం 10,000 దోమతెరలను (M/s Toyotsu Rare Earths, APSEZ, Atchutapuram) ప్రభుత్వ యంత్రాంగానికి అందజేశారు. అదేవిధంగా అరబిందో లేబరేటరీస్,JNPC ఫార్మాసిటీ, పరవాడ 2500 దోమతెరలను అందజేశారని తెలిపారు. జిల్లాలో 30 వేల దోమతెరల పంపిణీకై వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగా గత వారంలో 10 వేల దోమ తెరలను బీసీ/ ఎస్సీ/ఎస్ టి/ హాస్టల్స్ లో విద్యనభ్యసించే విద్యార్థులకు మరియు గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. నేటి మధ్యాహ్నం 12,500 దోమ తెరలను పై రెండు కంపెనీల హెచ్ ఆర్ మేనేజర్లు మురళీధరరావు, రామకృష్ణ లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి బి దయానిధి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ లకు అందజేశారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత కంపెనీల నుండి సేకరించిన 12,500 దోమతెరలను జిల్లాలో పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశ్రామికవేత్తలు సహకారంతో త్వరలో మరిన్ని దోమతెరలు పంపిణీ చేయడానికి చర్యలు చేపడతామన్నారు.

## కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్

గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



కర్నాటక రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత అసెంబ్లీ హౌస్, ప్రతిపక్ష బిజెపి నేత ఆర్ అశోక్ ని ,మాజీ ఎం.ఎల్సి పివివిఎన్ మాధవ్ ని గాజువాక బెస్ట్ వెస్టర్న్ రామచంద్ర హోటల్ దగ్గర మర్యాదపూర్వకంగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు కలిసారు. గాజువాక నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు విస్తృతంగా జరుగుతుందని వారికి తెలిపారు. కూటమి ప్రభుత్వ కేంద్ర పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని కర్నాటక రాష్ట్ర మాజీ ఉపముఖ్య మంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నేత అశోక్ చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటక ఎంపి మునిస్వామి ,ఎస్.సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ ,రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్ ,నాయకులు కృష్ణంరాజు ,నాగేశ్వరావు,బొత్స. దిలీప్,వెన్నా శ్రీరామమూర్తి,జగదీష్,రంగనాయకులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడివరం వరద బాధితులకు బియ్యం, కూరగాయల పంపిణీ

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నవరం,ఉమ్మడివరం గ్రామాల్లో శుక్రవారం జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి, స్దానిక ఎంపిటిసి బంధం విజయలక్ష్మి ల చేతుల మీదుగా వరద బాధితులకు బియ్యం,బంగాళాదుంప,ఉల్లిపాయలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి.ఆర్. ఒ దూలయ్య,టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురక కన్నారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యాదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బిరక సూర్య ప్రకాష్ రావు, సోడి వెంకమ్మ, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరంలో ఐసిడిఎస్ పోషణస్టాల్

కొయ్యూరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



పోషణ వేడుకల్లో భాగంగా శుక్రవారం మండలంలోని మల్లవరంకేంద్రంలో మర్రిపాలెం ఐసిడిఎస్ సెక్టార్ పరిధి కార్యకర్తలంతా పోషణస్టాల్ ఏర్పాటు చేశారు. సిడిపిఓ విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, 3 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు,హెల్త్ సిబ్బంది, మహిళా పోలీసులు వైస్ సర్పంచ్ కుమారి,సూపర్వైజర్ సునీత ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ మరియు 15 మంది అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను సిడిపిఓ ప్రత్యేకంగా వివరించారు.

## ఏయూలో ఎంఏ హిందీలో ప్రవేశాలు పొందిన విద్వాన్ విద్యార్థులు


దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన హిందీ విద్వాన్ డిగ్రీ ఉత్తీర్ణులైన ఏఎస్ఆర్ జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ ఎంఏ హిందీ ప్రవేశాలు సాధించినట్లు ప్రచార సభ ఐటీడీఏ కన్వీనర్ శెట్టి.సూరిబాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన స్థానిక హిందీ విధ్వాన్ విద్యార్థులు శెట్టి కిరణ్మయి, భూలక్ష్మి, లక్ష్మణరావు, రమేష్ బాబు తో పాటు పలువురు విద్యార్థులు ఎంఏ హిందీ ప్రవేశాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను ఏయూ ఆర్ట్స్ విభాగం ప్రిన్సిపాల్ అభినందించిన్నట్లు ఆయన తెలిపారు.

## ఎస్ఐ సంతోష్ కుమార్‌కు వీడ్కోలు

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఎస్సైగా పనిచేసిన సంతోష్ కుమార్ బదిలీ ఇవ్వడంతో మండల వ్యాప్తంగా ఉన్న మహిళా పోలీసులు పుష్పగుచ్చమంద చేసి సాల్వతో సత్కరించి వేడుకలు పలకారు. ఈ సందర్భంగా మైల పోలీసులు మాట్లాడుతూ ఎస్ఐ సేవలు మరవరానివని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎమ్మెల్యే శిరీష దేవి ద్వారా నిత్యావసరాల పంపిణీ


వి.ఆర్.పురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



మండలంలోని ఇప్పురు, గుండుగూడెం, ధర్మాతాళ్ళగూడెం,కోటరిగోమ్ము 4.గ్రామాలకు చెందిన 284.కుటుంభాల వరద బాధితులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చేతుల మీదుగా నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. శుక్రవారం గోదావరి వరద ముంపు గ్రామాల పర్యటనలో భాగంగా, ఎమ్మెల్యే వి.ఆర్.పురం మండలంలో పర్యటించారు. రేఖపల్లిలోని వివిధ ప్రాంతాల్లో పునరావాసాలు ఏర్పాటు చేసుకొని,ఆశ్రయం పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు. వరద బాధితులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వరద బాదితులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంధర్భంగా స్దానిక ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్ధ వరద బాదితుల కోసం ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల కిట్లను ఆమె బాధితులకు అందజేశారు. సంభందిత కిట్లలో 10.కేజీల బియ్యం, 3.కేజీల కందిపప్పు,2.దుప్పట్లు,2.దిండ్లు, 2.సంచులు ఉన్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి, వెంట టిడిపి నేత మఠం విజయభాస్కర్, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఒ ఫణీంద్ర, సిఐ కన్నపురాజు, ఎ.ఎస్.డి.ఎస్ సంధ్ద డైరెక్టర్ వి.గాంధీ బాబు, టిడిపి మండల నాయకులు, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రత్యేకాధికారి తనిఖీలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల ప్రత్యేకాధికారి జాన్ రాజు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్టోర్ రూమ్, మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. రాజవొమ్మంగి.4 అంగన్వాడీ కేంద్రాన్ని చూసారు.రైతు సేవా కేంద్రాన్ని చూసి ఇ. క్రాప్ నమోదు పూర్తి చేయాలన్నారు. భవనాన్ని నూతన రైతు సేవా కేంద్రంలో. మార్పు చేయడానికి పి.ఓ దృష్టి కి తీసుకొని వెళ్తానన్నారు. రాజవొమ్మంగి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి లో లాబ్, వార్డు లను.తనిఖీ చేసి పి.హెచ్.సి డా.సుష్మ ను సమస్యలు ఆడిగి. తెలుసుకొన్నారు. మందులు కొరత ఉందని, రోగులు సంఖ్య రోజూ పెరుగుతుందని, సి.హెచ్ సి గా అప్ గ్రేడ్ చేయాలని ప్రజలు కోరుతున్నట్లు సుష్మ తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి జాన్ రాజు, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, ఏ. పి.ఓ ఆదినారాయణ, యం.ఇ. ఓ 2 సూరయ్యరెడ్డి, ఏ. ఓ రమేష్ నాయుడు, పంచాయితీ కార్యదర్శి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం సాగు పంటల్లోనే సురక్షితమైన ఆహారం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ సాగులో పండే పంటలు ద్వారా వచ్చే ఆహార దినుసులుతో తయారు చేసుకొనే ఆహారమే సురక్షితమని ఏ. పి.సి.ఎన్. ఎఫ్ మాస్టర్ ట్రైనర్ యానాపు వెంకట పద్మజ అన్నారు. శుక్రవారం జడ్డంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు కొండలరావు పొలం దగ్గర ఉన్న వెంకట పద్మజ ద్రవజీవామృతం తయారీ విధానాన్ని, పంటకు ఏ విధంగా ఉపయోగం, ఏ విధంగా తయారు చేసి ఎంత మోతాదులో పంటకి అందించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఓ ఏ పద్మసుందరి, వి.ఓ.ఏ ఉమామహేశ్వరి, ఇ. సి సభ్యులు వి ప్రశాంతి, భారతి,దారాలు మేరీ రత్నం, అర్జమ్మ, వెంకటరత్నం, నూకరత్నం, కాంతం, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ గింజాల వెంకటరమణ

నక్కపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు నారా లోకేష్ ను మండలంలోని డిఎల్ పురం కు చెందిన మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ అమరావతి సచివాలయంలో కలసి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయనకు వినతిపత్ర రూపంలో అందజేశారు. డిఎల్ పురం గ్రామంలో 2018 - 19 సంవత్సరంలో 24 మంది నిరుపేదలకు ఇల్లు మంజూరయ్యాయి. అని దానికి సంబంధించిన యం బుక్ కూడా పూర్తి చేశారని కానీ ఖాతాల్లోకి డబ్బులు రాలేదని లబ్ధిదారులు అప్పుల పాలయ్యారని సహాయం చేయమని ఆ వినతిపత్రంలో ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి లోకేష్ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఇదిలా ఉండగా పర్సనల్ శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజుకు గ్రామానికి సంబంధించి పదిమంది ఎల్ సి సి పట్టపొందిన లబ్ధిదారులకు భూసేకరణలో భాగంగా కోల్పోతున్న సందర్భంగా పరిహారం అందజేయమని వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికారులతో మాట్లాడుతానని వినతి పత్రం అందజేసిన సందర్భంలో తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు వీరు నాయుడు మాస్టారుకి సన్మానం

నక్కపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరాపల్లి లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కర్రి వీరు నాయుడు మాస్టారు కి అనకాపల్లి జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయుడు గా అవార్డు వచ్చింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ సమక్షంలో కర్రి వీరు నాయుడు మాస్టారుని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పి.రఘువర్మ , ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు, ఏపీటీఎఫ్ నాయకులు వెంకటపతి రాజు,ధర్మారావు,సునీల్,తోటి ఉపాధ్యాయులు ఆయన సేవలను ఎంతగానో కొనియాడటం జరిగింది ఈ సందర్భంగా వీరు నాయుడు మాస్టారు మాట్లాడుతూ విద్యామృత్ మహోత్సవంలో భాగముగా నేను నిర్వహించిన “ నమూనా ఎన్నికల ప్రాజెక్ట్ “ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానములో నిలిచిందని.అలాగే విద్యార్థులకు తేలికగా అర్థం కావడానికి టెలి విజన్ లో వస్తున్న వివిధ కార్య క్రమాల ఆధారంగా “వావ్ మంచి కిక్ ఇచ్చే గేమ్ షో “, “మీలో ఎవరు నెంబర్ వన్ స్టూడెంట్ “ , “మ్యాప్ పాయింటింగ్ గేమ్ “, “సూపర్ అసైన్మెంట్ “ వంటి వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నానని దాని వలన విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారని తెలియ జేసారు ఈ కార్యక్రమంలో ఉత్త రాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ,యల మంచిలి డివిజన్ ఉపవిద్యా శాఖాధికారి పి.అప్పారావు, ఎస్.రాయవరం మండల విద్యా శాఖాధికారి బి.సత్తిబాబు,ఏపీటీ ఎఫ్ నాయకులు వెంకటపతి రాజు ( వేణు ), కె.ధర్మారావు,ఇతర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కె.సంపత్ రావు , ఏ.సుధాకర్,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నిర్మూలించాలి

పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 6 నెలలకు ఒక మోతాదు మాత్రలను విద్యార్థులు అందించడం వలన రక్తహీనతను నిర్మూలించ వచ్చని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.అనంతరం శుక్రవారం పాడేరు కలెక్టరేట్ భవనంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల 17 వ తేదీన నిర్వహించు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (డీ వార్మింగ్) జరిగే రోజు ఆ ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలన్నారు. అల్లూరిజిల్లాలోని 64 పి.హెచ్.సి ల పరిధి 3124 ప్రాథమిక పాఠశాలలు, యూపీ పాఠశాలలు, హై స్కూల్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ , ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ మరియు 3214 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేట్ ప్రాథమిక యుపి ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఐటిఐ పాలిటెక్నిక్ ఒకేషనల్ నర్సింగ్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలోని ఉన్న 335190 మంది విద్యార్థినీ విద్యార్థులు అందించనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అల్లూరిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ భాషా, డీ.యస్.ఓ కైలాష్, వైద్యసిబ్బంది మరియుహ్ ఆర్ బి ఎస్ కే మేనేజర్ వై. కిషోర్ కుమార్ పాల్గొన్నారు

## 69వ వార్డులో ఘనంగా అన్న సమారాధన

గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ లో పలు ప్రాంతాలలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రులు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నిర్వాహకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించను

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్సైటును పరిశీలించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడి ఏ కార్యాలయంలో ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ తో కలిసి మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారుల నుండి 89 వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతీ రోజు అధికారులు ఉదయం సాయంత్రం పి. జి. ఆర్. ఎస్. వెబ్సైట్ను సందర్శించి ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. బి. పద్మావతి, ఎన్డీసి వివి ఎస్. శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు కె. వేణుగోపాల్, డి. వి. ఆర్ ఎం. రాజు, డి. పి. ఓ కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ. కొండల రావు, ఐసిడి ఎస్ పి.డి. సూర్యలక్ష్మి, డి. ఆర్. డి. ఏ పి.డి వి. మురళి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం సిఐగా వాసునాయుడు బాధ్యతల స్వీకరణ

ఆనందపురం, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



ఆనందపురం సిఐ గా చింతా వాసునాయుడు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంత వరకూ ఏజెన్సీ లో ఎన్ డి పి ఎస్ టాస్క్ ఫోర్స్ లో పని చేసారు. ఇక్కడ పని చేస్తున్న టీ వి తిరుపతి రావును విశాఖ రేంజ్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా సీఐ వాసు నాయుడు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ఆనందపురం జంక్షన్ లో ట్రాఫిక్ సమస్య పై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.

## అంబులెన్స్‌లో డెలివరీ

నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం కొత్తల్లవరం గ్రామం లో కొంద్రపు అప్పలనాయుడు, భార్య కొంద్రపు హారిక 23 గర్భిణీ స్త్రీ.పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు.మాకవారిపాలెం అంబులెన్స్ 108 సిబ్బంది కేసు తీసుకొని బాధితురాలు దగ్గరికి చేరుకొని ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అంబులెన్స్ లో వారిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా. మార్గమధ్యలో నొప్పులు అధికం కావడంతో దీంతో ఈఎంటీ ఎస్.రేవంత్, పైలెట్ ఎం.శ్రీనివాసరావు అంబులెన్స్ నిలిపి హారిక కు అక్కడే డెలివరీ చేశారు. హారిక పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వీరిని నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా, కుటుంబ సభ్యులు ఈఎంటీ, పైలట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పాడేరులో వరుణ్ బజాజ్ నూతన బజాజ్ 2 వీలర్ షోరూం & సర్వీస్ సెంటర్ ప్రారంభం



పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

ఆటోమొబైల్ రంగంలో అగ్రశ్రేణి డీలర్ వరుణ్ బజాజ్ వారి నూతన బజాజ్ 2 వీలర్ షోరూం మరియు సర్వీస్ సెంటర్ను పాడేరులో గల చింతల వీధి జంక్షన్, అరుకు రోడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బజాజ్ ఆటో విజయవాడ రీజనల్ మేనేజర్ సర్వీస్ నచిన్ జైన్, షోరూంని ప్రారంభించగా,బజాజ్ ఆటో విజయవాడ ఏరియా మేనేజర్ సర్వీస్ ఎన్. భువనేష్ వర్క్షాప్ని ప్రారంభించారు. వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, మాట్లాడుతూ' పాడేరు వాసులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇక్కడ మా బజాజ్ 2 వీలర్ షోరూం మరియు వర్క్ షాప్ను ప్రారంభించామన్నారు. ఇందులో కస్టమర్ల కొరకు అధునాతన సౌకర్యాలు కల్పించామని, తద్వారా కస్టమర్ 100% సంతృప్తి పొందుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ ని. ఇ.ఓ. శ్రీనివాస్ వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థకు బిహెచ్పివి ప్రహరీని పునర్నిర్మించాలని వినతి



గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

తుంగ్లాం గ్రామం వైపు గతంలో బి హెచ్ పి వి సంస్థ నిర్మించిన ప్రహరీ గోడ శిధిలావస్థకు చేరిందని దానిని పునః నిర్మాణం చేపట్టాలని కోరుతూ బి హెచ్ పి వి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు శుక్రవారం బి హెచ్ పి వి మేనేజర్ (హెచ్ ఆర్ )ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ రూ 3కోట్ల జీవీఎంసీ నిధులతో ఆదునీకరణ చేపట్టిన తుంగ్లాం స్మశాన వాటిక అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. అయితే స్మశాన వాటికకు తూర్పు న ఉన్న బి హెచ్ పి వి ప్రహరీ గోడ భూమి నుంచి 3అడుగుల ఎత్తులో ఉండడం తో పాటు పూర్తిగా శిదిలావస్థ కు చేరుకోవడం తో అటుగా దొంగతనాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. దానిని బి హెచ్ పి వి సంస్థ తప్ప జీవీఎంసీ వారు కట్టే అవకాశం లేనందున తక్షణమే గోడ నిర్మించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## జీవీఎంసీలో పలు అభివృద్ధి పనులకు స్థాయిసంఘం ఆమోదం

- నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి .



విశాఖపట్నం,సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విల్లూరి భాస్కరరావు, గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలుతో కూడిన అజెండాను పొందుపరచగా, అందులో 152 అంశాలు పై చర్చ జరిగిందని, విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొనగా వారు అందుబాటులో లేనందున చర్చ జరగగా 50 అంశాలును వాయిదా వేయడమైనదని, 102 అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారని, మిగిలిన 128 అంశాలు సమయాభావం వలన సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసి స్థాయి సంఘ సమావేశాన్ని మరలా నిర్వహించబడునని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, హేమావతి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాక ఇంజినీర్లు దిలీప్, రత్నాకర్, రెడ్డి చిరంజీవి, సహాయక వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, అప్పలనాయుడు, కృష్ణంరాజు, ప్రసాదరావు, బయాలజిస్ట్ సాంబమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.పద్మజ, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు వంశీ క్రిష్ణ, భరణి కుమార్, శ్రీనివాస్, శ్రీనివాసరాజుపాల్గొన్నారు.

## అన్ని ధానాలు కన్నా.... అన్న ధానం మిన్న



గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు హెచ్.బి కోలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో బాగంగా ఉత్సవ కమిటీ పెద్దలు రవికుమార్ తులసీదాస్ అనిత ఆధ్వర్యంలో శుక్రవారం బారీ అన్న సమారధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ అన్ని ధానాల కన్నా అన్న ధానం మిన్న అన్నారు. గత ముప్పై యేల్లుగా ఉత్సవ కమిటీ పెద్దలు రవికుమార్,తులసీదాస్,అనిత ఆధ్వర్యంలో గణపతి వేడుకలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో నాయకులు బొత్స దిలీప్, రాజశేఖర్ , జగదీష్, రామునాయుడు,స్వామి పాల్గొన్నారు.

## మంచి పోరాటయోధుడిని కోల్పోయాం : వైఎస్ఆర్సిపి నేత 'వీసం'



నక్కపల్లి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

భారతదేశ చరిత్రలో మంచి పోరాట యోధుడిని ఉత్తమ పార్లమెంటేరియను సీతారాం ఏచూరి ని కోల్పోయామని రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ తన సంతాపంలో పేర్కొన్నారు భారత దేశంలో కింద స్థాయి నుండి అనేకమైన ఉద్యమాలు విద్యార్థి దశ నుండే కార్యక్రమం దాల్చి భారత దేశ రాజకీయాల్లో ఒక ఉన్నతమైన స్థాయికి ఎదిగిన అత్యున్నత వ్యక్తి ని కోల్పోవడం బాధాకరమని తన ఆశయాలు ఈ భారతదేశానికి ఉపయోగపడాలని రామకృష్ణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పుట్టి భారతదేశంలో ఒక ఉన్నతమైన ప్రజా సేవకుడుగా పోరాట యోధుడు గా ఎదిగిన వ్యక్తి ఏచూరి అన్నారు.

## నిరుపేద వితంతు మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

పాడేరు పట్టణం స్థానిక గుడివాడ కాలనీలోని నవీజేషన్ ట్రస్టు ఆధ్వర్యంతో నిరుపేద గిరిజన మహిళలకు నిత్యావసర వస్తువులు శుక్రవారం పంపిణి చేసారు.ఇందులో భాగంగా ఒక్కొక్కరికి 10 కిలో బియ్యం, లీటరు నూనె, కిలో కందిపప్పు, ఉప్పు, ఆర కిలో పంచదార,టీ పొడి,కారం,టూత్ పేస్ట్,స్నానం సబ్బు ఇతర నిత్యావసర సరుకులు నవజీ ట్రస్ట్ డా. కే.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో నిరుపేద గిరిజన మహిళలకు అందజేసినట్లు ఆశ్రమ ఇంచార్జి జర్రా సద్దు తెలిపారు.నిత్యవసర పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు పూసర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో పలువురు సీఐలు బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం,సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిదిలో శుక్రవారం పలువురు సీఐలు బాధ్యతలు స్వీకరించారు.. ఎంచిపి పోలీస్ స్టేషన్ సీఐగా జె.మురళీ,గాజువాక పిఎస్ సీఐగా పార్థసారథి, పెందుర్తి పిఎస్ సీఐ గా వి. సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్భంగా మీడియాతో వాళ్ళు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు . శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, మత్తుపదార్థాలకు బానిస కావొద్దని వారు సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలని అక్రమంగా తరలించిన, వినియోగించిన తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, స్నేహపూర్వకమైన పోలీసింగ్కు ప్రాధాన్యతను ఇస్తామని స్పష్టం చేశారు.

## ఇసుకను ఉచితంగా అందించండి : నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

నర్సీపట్నం పరిధిలో గల గబ్బాడ రెవెన్యూలో ఉన్న ఇసుక యార్డులో ఉన్న ఇసుకను విచార చేసి నియమ నిబంధనల ప్రకారం కొత్త ప్రభుత్వ హామీ ఇచ్చిన మేరకు మా ప్రాంత ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ రంగానికి సంబంధించి ఇసును ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా దిశానిర్దేశ్యం రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూప కల్పన చేయాలన్నారు. నియోజకవర్గంలో వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉ న్నారని, ఇసుక అందుబాటులో లేకపోవడంతో వలన భవన నిర్మాణ కార్మికులు వారి రోజు వారి జీవితాన్ని గడపడనికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా నర్సీపట్నం నియోజకవర్గంలో భవనాలు నిర్మించుకునే వారు కూడా ఇసుక అందుబాటులో లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి గబ్బాడ ఇసుక యార్డులో నిల్వ ఉన్న వేలాది టన్నుల ఇసుకను తగు విచారణ చేసి నిబంధనల ప్రకారం కొత్త ప్రభుత్వ హామీ ఇచ్చిన మేరకు ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందజేయాలన్నారు.

## గ్రీన్క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

గ్రీన్ క్లబ్ నర్సీపట్నం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శు క్రవారం నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) లో ఓజోన్ పొర ప్రాముఖ్యత, దానిని ఎందుకు కాపాడుకోవాలి, ఓజోన్ పొరను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో డివిజన్ స్థాయిలో గల వివిధ మండలాల నుండి సుమారు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతి కూడా 16వ తేదీన నిర్వహించాల్సిన ర్యాలీలో ఆర్డీవో జయరాం చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని గ్రీన్ క్లబ్ 5 వ్యవస్థాపకులు డి.గోపీనాథ్ తెలియజేశారు.

## రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 తేదీన గాంధీ జయంతి సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్, యూత్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడునుతో ఆ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ యువతరంలో ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సండ్రుపుట్టులో భారీ అన్న సమారాధన



పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకల్లో భాగంగా పాడేరు పట్టణం సుండ్రుపుట్టు వీధిలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వాహకులు శుక్రవారం నిర్వహించారు.ఈ అన్న సమారాధనకు వేలాదిమంది భక్తులు,ప్రజలు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు దన్నేటి పలాసి సురేష్,దన్నేటి పలాసి రాంబాబు నిర్వాహకులు పాల్గొన్నారు.

## రోలుగుంట సబ్ ఇన్స్పెక్టర్గా పి.రామకృష్ణారావు



నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

రోలుగుంట సబ్ ఇన్స్పెక్టర్ గా రామకృష్ణారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పని చేసిన ఎస్ ఐ సురేష్ కొయ్యూరు మండలం ముంపకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణారావు మాట్లాడుతూ. గతంలో మాకవరపాలెంలో పని చేశానని అన్నారు.లా లాండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి పెడతానని ఎవరైనా జూదం పేకాట కోడి పందాలు చోరీ నియంత్రణకు పాల్పడినట్లయితే వాళ్లపై ప్రత్యేక నిఘా చూపుతానని హెచ్చరించారు.

## గబ్బాడ సింహాచలం మృతి టీడీపీకి తీరని లోటు



పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి ఎంతో చురుకుగా పనిచేసి అందరిని కలుపుకొని పోయి పార్టీయే ప్రాణంగా నమ్మిన ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ. సింహాచలం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం తుది శ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ ఇంచార్జి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,అరుకు నియోజకవర్గం ఇంచార్జి దోన్ను దొర,సింహాచలం ప్రార్థివదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సింహాచలం మృతి చెందడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.సింహాచలం మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటని, అందరితో కలిసిమెలిసి ఉంటు పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొనే వారని, పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న వారని, తెలుగు దేశం పార్టీ ప్రతి కార్యకర్త కు ఎటువంటి ఆపద వచ్చినా ఆదుకొంటుందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ,పార్టీరాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## వీఎంఆర్డీఏ టెండర్లకు భారీ స్పందన



విశాఖపట్నం,సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ టెండర్లలో కాసుల వర్షం కురిసింది. శుక్రవారం సిరిపురం కూడలి వద్దనున్నా బాలల ప్రాంగణంలో విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ దుకాణాలకు వాణిజ్య స్థలాలకు నిర్వహించిన బహిరంగ వేలంలో వీఎంఆర్డీఏ కు అధిక సంఖ్యలో స్పంధన వచ్చింది. సిరిపురం కూడలి వద్దనున్నా ఉన్న ఉద్యోగ భవన్ కాంప్లెక్స్, ఎంవీపీ, సీతమ్మధార , లాసన్స్ బే కాలనీ, మాధవధార, కుర్మన్నపాలెం, కైలాసగిరి, రాంనగర్, వీఎంఆర్డీఏ పార్క్, టీయూ-142, సెంట్రల్ పార్క్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయం తదితర ప్రదేశాలలో నిర్మించి, నిర్వహించబడుతున్న వాణిజ్య సముదాయములు, షాపులు, ఆడిటోరియంలు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములను నెలసరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు నిర్వహించిన బహిరంగ వేలంనకు స్పందనగా వచ్చిన 95 దరఖాస్తుదారులకు 28 దుకాణాలు కేటాయించడం జరిగింది. అత్యధికముగా ఎంవీపీ కాలనీ, సెంట్రల్ పార్క్ ఎదురుగా ఉన్న దుకాణాలకు, కైలాసగిరి పైనున్న మరియు రాంనగర్ దుకాణాలకు అత్యధిక అద్దెలకు దరఖాస్తుదారులు పాడుకోవడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమాన్ని మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్, వారి ఆధ్వర్యంలో కార్యదర్శి దాట్ల కీర్తి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డి.ఎఫ్.ఓ శాంతి స్వరూప్ పరిపాలనాధికారి వేంకటేశ్వర రావు, డిఈ రవిశంకర్, అధికారులు, సిబ్బంది నిర్వహించారు.


## విధుల్లోని పోలీసులపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాత్రి పది దాటాక వినాయక నిమజ్జనాలు, ఊరేగింపులు చేయకూడదు. ఈ మేరకు గురువారం రాత్రి 10:30 గంటల సమయంలో స్థానిక సూర్య నగర్ లో వినాయకుని ఊరేగింపు చేస్తూ అనుమతి లేకుండా డిజె సౌండ్ బాక్స్ లను ఉపయోగిస్తుండడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారించారు. వినాయక ఊరేగింపు నిమజ్జనం కమిటీలోని సభ్యుడైన నీలాపు రమేష్ అనే వ్యక్తి విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు భూలక్ష్మి, అక్కు నాయుడు, ఎన్వి రమణ, నారాయణలపై దాడి చేశాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సమీర్ అక్కడికి చేరుకొని రమేష్ ను పట్టుకున్నారు. దీంతో పోలీసులు స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, పోలీస్ విధులను అడ్డుకున్నందుకు కేసు నమోదు చేసి రమేష్ ను అరెస్టు చేశారు. గతంలో కూడా రమేష్ పోలీసులపై దాడి చేశాడు. కంచరపాలెం ఎస్సై సమీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కృష్ణాదేవిపేట ఎస్ఐగా టి.దివ్య బాధ్యతలు



గొలుగొండ సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా టి దివ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం కంట్రోల్ రూమ్ లో పనిచేశానని జిల్లా ఎస్పీ ఆదేశాలతో కృష్ణాదేవిపేట స్టేషన్ కు దివ్య బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం కావడంతో గంజాయి అక్రమ రవాణా పై దృష్టి సారించి అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ప్రజా పోలీస్ గా వ్యవహరించి స్నేహభావంతో అన్ని వర్గాల వారికి ఇస్తానని ఎస్సై అన్నారు. ఇక్కడ స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను అవగాహన చేసుకుంటానని ఆమె తెలిపారు. ఇప్పటివరకు కృష్ణా దేవి పేట ఎస్ఐ విధుల్లో ఉన్న ఉపేంద్ర ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా బదిలీపై వెళ్లారు.

## స్పీకర్ అయ్యన్న చొరవతో నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో జిమ్ పరికరాల పునరుద్ధరణ



నర్సీపట్నం సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో ఉన్న వ్యాయమశాల పరికరాలు మరమ్మత్తులు చేయబడ్డాయి. 2018లో కళాశాల విద్యార్థులు, బయట యువకుల కోసం సుమారు పది లక్షల రూపాయలతో ఈ జిమ్ పరికరాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏర్పాటు చేయించారు. అయితే సరైన నిర్వహణ లేక ఆ పరికరాలు నిరూపయోగంగా మారాయి. ఇటీవల కళాశాలను సందర్శించిన స్పీకర్ అయ్యన్న నిరూపయోగంగా ఉన్న వ్యాయమశాల పరికరాలను చూసి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించారు. దీంతో అయ్యన్న వ్యక్తిగత నిధులతో వారం రోజుల్లోనే అన్ని పరికరాలను సరిచేసి విద్యార్థులు, యువకులు వాడుకునే విధంగా సిద్ధం చేయించారు. దీంతో స్థానిక యువతకు, విద్యార్థులకు మళ్ళీ వ్యాయమం చేసేందుకు సదుపాయం లభించింది.

## స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం సానుకూల నిర్ణయం



గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

స్టీల్ప్లాంట్ విషయాన్ని కేంద్ర మంత్రులతో చర్చించామని, త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ప్లాంట్లో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమరస్వామి, కార్యదర్శులను ఢిల్లీలో ఇటీవల కాలంలో కలిసి స్టీల్ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని వివరించామన్నారు. ప్లాంట్కు సహకారం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆర్థిక సహాయం చేయటానికి సిద్దపడిందన్నారు. సెయిల్లో స్టీల్ప్లాంట్ను కలిపితే ప్లాంట్కు అన్ని విధాల మంచిదని వివరించామని, ఈ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరామన్నారు. స్టీల్ప్లాంట్లో విపత్కర పరిస్థితులు ఉన్నాయని, దీనిపై కేంద్రం స్పందించాలన్నారు. స్టీల్ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రభుత్వ రంగంతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. స్టీల్ప్లాంట్ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కారానికి ఇంటక్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎన్.రాజు, కొవిరి అవతారం, జీవీ.సుబ్బయ్య, రమణమూర్తి, కొమ్ము ప్రసాద్, మద్ది అప్పలరాజు, బీబీ.జగదీష్, డి.మోహన్, పోతారెడ్డి, నగేష్, గోపాలరాజు, దేముడు, వేణుబాబు, ఎస్ఏ.నాయుడు, రాథోడ్, వేణువర్మ, సింహాచలం, ఈశ్వరరావు, సుబ్బారావు, గోపినారాయణ పాల్గొన్నారు.

## నగరానికి వెళ్ళాలంటే నరకమే ..

### దుగడుగున గుంతలు...ఆపై దుమ్ము దూళి - పారిశ్రామిక ప్రాంత వాసులకు ప్రయాణపు కష్టాలు - పట్టించుకోని అధికారులు



గాజువాక, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

"ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్న" చందాన డాక్ యార్డ్ బ్రిడ్జ్ (సర్దార్ వల్లబాయి పటేల్ ) పునః నిర్మాణం పనుల వలన పారిశ్రామిక ప్రాంత వాసులకు ప్రయాణపు కష్టాలు మొదలయ్యాయి. జింక్ సంస్థ ప్రధాన ద్వారం నుంచి సిందియా వరకు ఉన్న పారిశ్రామిక ప్రాంతంలోని 40,58,59,60,61,62,63 వార్డుల లో సుమారు లక్ష మంది ప్రజలు నివసిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వీరంతా జింక్ నుంచి ప్రధాన సేవ రహదారి మార్గం ద్వారా సింధియా మీదుగా డాక్ యార్డ్ బ్రిడ్జ్ పై నుంచి నగరానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు,మహిళలు,వ్యాపారస్తులు,విద్యార్థులు ఆర్ టి సి బస్ లు,ప్రైవేట్ వాహనాలు,కార్లు,ద్విచక్ర వాహనాల ద్వారా నిత్యం నగరానికి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే డాక్ యార్డ్ బ్రిడ్జ శిదిలావస్థకు చేరడంతో గత నెల ఆగష్టు 1వ తేదీ నుంచి అటుగా వెళ్లకుండా బ్రిడ్జ్ పై నుంచి రాకపోకలను నిషేదించారు. దింతో నగరానికి రాకపోకలు సాగించాలంటే డాక్ యార్డ్ గోడౌన్స్ మీదుగా మారుతీ సర్కిల్ మీదుగా నగరానికి రాకపోకలు సాగించే పరిస్థితి నెలకొంది. దీని వలన దూరం పెరగడంతో సమయంతో పాటు ప్రయాణపు ఖర్చులు అధికమవ్వడంతో పారిశ్రామిక ప్రాంత వాసులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే దగ్గర దారి గా ఉన్న గాజువాక ఆర్ టి సి డిపో ఐ ఎన్ ఎస్ ఏక శిల నుంచి ములగాడ మీదుగా నగరానికి చేరుకునేందుకు పారిశ్రామిక ప్రాంత వాసులు రాకపోకలు కొనసాగించిన అడుగడుగున గుంతలు దర్శనమివ్వడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుతుందోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైగా రహదారి అంత దుమ్మి దూళి తో ఉండడంతో కళ్ళ మంటలు వస్తున్నాయని,ఊపిరాడక ప్రయాణం సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వాపోతున్నారు. అనారోగ్యం పాలైన వారు వైద్యం కోసం వెళ్లాలంటే నరకం చూడాల్సిందేనని స్థానికుల భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని ములగాడ రహదారిని అదునీకరించాలని,ప్రయాణపు కష్టాలను తీర్చాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు రూ.6,89,410 చెక్కు అందజేత



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

విశాఖ నగర యూనిట్ లో పని చేస్తూ పదవీ విరమణ పొందిన హెూంగార్డు (హెచ్.జీ-267) రాచకొండ సుబ్బారావు సంక్షేమం నిమిత్తం హెూం గార్డులు అందరూ కలిసి తమ ఒక రోజు వేతనం రూ.6,89,410 లను చెక్కు రూపంలో శుక్రవారం సీపీ శంఖబ్రత చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో . ప్రేమ జిత్, కమాండెంట్, హెూంగార్డ్స్, విశాఖపట్నం రీజియన్, కోటేశ్వర బాబు, రిజర్వు ఇన్స్పెక్టర్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితులకు మోడల్ హౌసింగ్ కాలనీని ప్రభుత్వమే నిర్మించాలి

సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్:




పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

చట్రాపల్లి గ్రామానికి యుద్ధప్రాతిపదికన ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీ ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాడేరు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన బాధితులకు మోడల్ హౌసింగ్ కాలనీ నీ ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని,బాధితులను ఆదుకుంటాం అంటున్నారే తప్ప స్పష్టమైన ప్రకటన ఇవ్వడం లేదని, ఛట్టపల్లి ఘటన లో మృతి చెందిన కొర్ర లక్ష్మి కి ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయలు నేటికీ చెల్లించలేదని అన్నారు. గాయపడిన వారికి 1లక్ష రూపాయలు,ఇల్లు కొల్పిన వారికి 10లక్షలు రూపాయలు మంజూరు చేయాలనీ, గ్రామానికి మోడల్ కొలనీ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని అన్నారు. చట్రాపల్లి బాధితులకు సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు.10 బిందెలు20,తపెలాలు,100 కేజీ బియ్యం, 15 చీరలు,20 రగ్గులు, మగలకు 10జత బట్టలు తో పాటు మరో 3 వేల రూపాయలను బాధితులకు అందజేశారు. ఈ విలేఖర్ల సమావేశంలో సి.పి.ఎం పార్టీ పాడేరు మండల కార్యదర్శి ఎల్ సుందరరావు, పాలికి లక్కు, సోమేలి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ముంపు ప్రాంతాల్లో మోటార్ సైకిల్పై మంత్రి నారాయణ పర్యటన



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మోటార్ వాహనం పై జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తో కలిసి 64వ వార్డులోని కండ్రిక, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో, అలాగే 282, 284 సచివాలయాల పరిధిలో పర్యటించామన్నారు. విజయవాడ 64వ వార్డులో ఎన్.ఎస్.సి బోస్ నగర్, కండ్రిక ప్రధాన రోడ్డుకు ఆనుకుని వున్న అంతర్గత కాలనీలు, వీధులలో వరద నీరు, మురుగు నీరు కాలువలలో చేరినందున ఆయా ప్రాంతాలులో నీటి నిల్వలను మున్సిపల్ మంత్రి మోటార్ సైకిల్ పై పరిశీలిస్తూ శుక్రవారం ఉదయం పర్యటించి సాయంత్రం సమయానికి గల్ఫర్ మిషన్ లతో ఆ నీటిని తొలగించాలని తదుపరి ఫైర్ఇంజన్ల సహాయంతో బురదను తీసివేసి పరిశుభ్రపరిచే చర్యలను చేపట్టాలని ఆదేశించగా మురుగు నీటిని, బురదను తొలగించే కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని కమీషనరు తెలిపారు. ఆ వరద నీటిని పూర్తిగా తొలగించిన పిదప పారిశుద్ధ కార్మికులచే రోడ్లను పరిశుభ్రపరుస్తున్నామని ఆయన తెలిపారు. జివిఎంసి నుండి విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో 1500 కు పైగా పారిశుధ్య కార్మికులు 27వ వార్డు నుండి 64వ వరకు పలు వీధులలో, కాలనీలలో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టి నిరంతరం సహాయక చర్యలలో పాల్గొంటూ విధులు నిర్వహిస్తున్నారని, మున్సిపల్ మంత్రి ఆదేశాల మేరకు తనతో పాటు అధికారులు నిత్యం వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ బాధితులకు కావలసిన మౌళిక సదుపాయాలను, నిత్యావసర వస్తువుల అందజేత కార్యక్రమాలను చేపడుతున్నామని కమీషనరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్లో ప్రతిభ కనబరిచిన అంబేద్కర్ ఉన్నత పాఠశాల చిన్నారులు



భీమునిపట్నం సెప్టెంబర్, 13 ప్రభాతవార్త

భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన మూడవ ఇండో నేపాల్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ చాంపియన్ షిప్ 2024 నేపాల్ యూత్ డెవలప్మెంట్ ఫోరం వాళ్లు నిర్వహించిన బాక్సింగ్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల చిన్నారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మెరిట్ సర్టిఫికెట్ తో పాటు మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. జగన్నాథ స్వామి తెలియజేశారు. 8వ తరగతికి చెందిన లక్కోజు వికాస్, లక్కోజు వినోద్ ఇద్దరు విద్యార్థులు మంచి పోరాటపటిమ కనబరిచి అందరి ప్రశంసలను అందుకోవడమే కాకుండా పతకాలు సాధించారని పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్, బలరామకృష్ణ, చిన్నమనాయుడు తదితర ఉపాధ్యాయులు అభినందిస్తూ సన్మానించారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ, ప్రపంచ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ వరలక్ష్మి తెలియజేశారు.

## అల్లూరి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో అల్లూరి యూత్ యువకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అల్లూరి యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు గంపరాయి. ఉదయ్ కుమార్, సర్ని. సురేష్, సోనియా. ప్రసన్నకుమార్, గంపరాయి కృష్ణ, కొమ్ము. శ్రీను, అడికటియ. సాయికిరణ్. పొడుగు. మురళి , సోనియా రవికుమార్ , సమరెడ్డి గణపతిరాజు, గంపరాయి చంటి, మహేష్ , నరేష్, దుప్పాటి. శివ, మీగడ ,శంకర్రావు,లో ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగు రోడ్ల కూడలిలో భారీ అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తోపాటు వారపు సంతలకు వచ్చే భక్తుల సైతం సుమారుగా 2వేలమంది కి పైగా భక్తులు అన్న సమరాధనా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఇంత భారీ స్థాయిలో అన్న సంబరాధన కార్యక్రమాన్ని నిర్వహించిన అల్లూరి యూత్ యువకులను సర్పంచులు, ఎంపీటీసీలు, నేతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్తకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత వర్తకులు ఉద్యోగ ఉపాధ్యాయ రాజకీయ నాయకులు సైతం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అధైర్య పడొద్దు అండగా మేముంటాం - న్యాయం జరిగే వరకు పోరాడుతాం

బాధితులకు ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందజేత

ఆదివాసీల ప్రాణాల ఖరీదు ఐదు లక్షలేనా? : అరకు ఎంపీ తనుజరాణి

పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ జల్లి సుభద్ర,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైసీపీ శ్రేణులు




గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

అధైర్య పడొద్దు అండగా మేముంటామని కొండ చరియలు విరిగిపడి సర్వం కోల్పోయిన చట్రాపల్లి గ్రామస్తులకు అరకు ఎంపీ తనుజ రాణి భరోసా కల్పించారు.శుక్రవారం ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,వైసీపీ శ్రేణులతో చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా బాధితులతో మాట్లాడి ప్రమాదం గురించి ఆరా తీశారు.బాధితులెవరు బాధపడొద్దని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తమకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.చట్రాపల్లి ఘోర విపత్తు తమను కలచి వేసిందని ప్రభుత్వానికి గిరిజనుల ప్రాణాలంటే లెక్కలేదన్నారు.బాధితులకు న్యాయం జరిగేంతవరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. ఇంత ఘోర విపత్తు జరిగిన తూతూ మంత్రంగా ప్రభుత్వం వ్యవహరించడం సమంజసం కాదని బాధితులకు తక్షణ సాయం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. అత్యవసరంగా బాధితులకు కంటైనర్ హౌసింగ్ ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన మోడల్ కాలనీ నిర్మించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.న్యాయం జరిగేంతవరకు అన్ని విధాల బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

**గిరిజనులంటే అంత అలుసా? - మా ప్రాణాల ఖరీదు 5 లక్షలేనా?**

కూటమి ప్రభుత్వానికి గిరిజనులంటే అంతా అలుసా గిరిజనుల ప్రాణాల ఖరీదు 5 లక్షలేనా అంటూ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఇటీవల జరిగిన ఫార్మసిటీ ఎసెన్షియల్ కంపెనీలో జరిగిన ప్రమాద బాధితులకు కోటి రూపాయలు ప్రకటించిన ప్రభుత్వం ప్రకృతి విపత్తు వల్ల ప్రాణం కోల్పోయిన గిరిజన మహిళ కుటుంబానికి కేవలం 5 లక్షలు ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు. సర్వం కోల్పోయి నడిరోడ్డు మీద కట్టుబట్టలతో నిలబడితే కనీసం పరామర్శించేందుకు ప్రభుత్వం నుంచి ఒక్కరైన రాకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి బాధితులను పరామర్శించకుండా వెళ్లిపోయారని అదే ఆదివాసియేతరులకు ఈ మాదిరిగా ప్రాణాలు కోల్పోయి ప్రకృతి విపత్తు కారణంగా సర్వం కోల్పోతే వారికి యుద్ద ప్రాతిపతకన ప్రభుత్వం సహాయం అందించిన పరిస్థితులు ఎన్నో చూసామని కేవలం గిరిజనులనే చులకనా భావనతో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పరవాడ ఎసెన్షియల్ బాధితులకు అందించిన నష్టపరిహారం మాదిరిగానే చట్రాపల్లి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ అంశంలో ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, దొండ రాంబాబు, ఫైల రాజు, సూర్యనారాయణ, వైయస్సార్సీపి చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బండాల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## విలీన మండలాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది - ఎమ్మెల్యే శిరీష దేవి



చింతూరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

రంపచోడవరం గౌరవ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్లు వరద ముంపు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. చింతూరు శబరి రోడ్డు, బొజ్జరాయి గూడెం, తాళ్లగూడెం, కూనవరం, టేకుల బోరు వీఆర్ పురం వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలను కలిసి, వారి సమస్యలు తెలుసుకుని, వారి ప్రతి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలీన మండలాల తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కెజిహెచ్ ట్రైబల్ సెల్ను ఆకస్మికంగా తనిఖీ



పాడేరు, సెప్టెంబర్, 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కలెక్టర్,ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు శుక్రవారంవిశాఖపట్నం కె.జి.హెచ్ లో ఉన్న ట్రైబల్ సెల్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు గాయాలపాలై కె.జి.హెచ్ లో చికిత్స పొందుతున్న రోగులకు పరామర్శించారు వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. అల్లూరి జిల్లా కలెక్టర్,పీఓ ఆధ్వర్యంలో కె.జి.హెచ్ విశాఖపట్నం లో వైద్యం కొరకు చేరు గిరిజన రోగులకు వైద్యసేవలు అందించుటకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నందున సంతృప్తి వ్యక్తంచేసారు. ఇటీవల మెరుగైన వైద్యం కొరకు తరలించిన కొర్ర రామారావు, కొర్ర పండన్న, కొర్ర సుమిత్ర, కొర్ర సుబ్బారావు యొక్క ఆరోగ్య స్థితిని పరిశీలించి ప్రస్తుతం వీరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు నిర్ధారించారు. వైద్యం కొరకు కె.జి.హెచ్ కు వచ్చే రోగులకు ట్రైబల్ సెల్ వైద్యాధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా వారి ఆరోగ్య పర్యావేక్షణ జరుగునట్లు చర్యలు తీసుకోనున్నట్లు ఆదేశించారు. అనంతరం అల్లూరి , మన్యం, పార్వతీపురం జిల్లా లనుండి వచ్చే ట్రైబల్ రోగులకు విశాఖపట్నం కె.జి.హెచ్ ట్రైబల్ సెల్ లో ఉంటూ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ భాష గారు, కేజీ.హెచ్. వైద్యాధికారులు డా. సంపత్ కుమార్, డా రవీంద్ర డా. గాయత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కారం కాని మండల సర్వసభ్య సమావేశం ఎందుకు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో నాగూరు ఎంపిటిసి సభ్యుడు ద్వారపురెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత సమావేశంలో విద్యుత్ రెవెన్యూ పలు సమస్యలను తెలియజేసి ఇంతవరకు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో రామారావు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను తెలియజేశారు. అలాగే గ్రామాల్లో వీధి దీపాలు విద్యుత్ కంట్రోల్ చేయుటకు త్రీ ఫేజ్ లైన్ వేసి విద్యుత్ ఆదా చేయాలని ఏఈ శంకరరావుని కోరారు. వ్యవసాయ అధికారి 14 ఎకరాల భూమికి ఈకెవైసి చేయడం జరిగిందన్నారు. ఈకెవైసి చేయడానికి ఈ నెలాఖరు వరకు సమయం ఉందన్నారు. గ్రామ సభలో ఉపాధి హామీ పనులు మొత్తం 3,113 పనులు గుర్తించామని ఏపీవో గౌరీనాథ్ చెప్పారు. 25 గ్రామ పంచాయతీలో 18 అసైన్డ్ బ్యూపిసి షెడ్‌లో ఉన్నాయని 12 గ్రామాల్లో షెడ్లకు స్థలాలు లేవని ఈవోపిఆర్‌డి డి.గోపాలరావు, తెలిపారు. అలాగే చెత్త నుంచి సంపద సృష్టించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.పైడితల్లి, ఏవో నాలి అర్జునరావు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అన్నిశాఖాధికారులు పాల్గొన్నారు.

## వాళ్లే వేశారు... వాళ్లే తీసేశారు



**మక్కువ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని మార్కొండ పుట్టి పంచాయతీ బట్టివలస గ్రామంలో గత నె రోజుల క్రితం నూతనంగా నలుగురు రైతులకు విద్యుత్ స్తంభాలు నెలరోజుల క్రితమే అమర్చారు. కానీ విద్యుత్ స్తంభాలకు నెల రోజులైనా ఎటువంటి విద్యుత్ వైర్లు అమర్చకుండా ఉండటం పలువురుకు అనుమానం పడుతున్నారు. అధికారులు తలుచుకుంటే అనుమతులు లేకుండా చేయవచ్చన్నది ఈ పనుల ద్వారా బహిర్గతమైంది. అయితే ఎన్నికల ముందు నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి కొత్తగా వ్యవసాయ పంపుసెట్లు ఇంకా ఏ విధమైన అనుమతి ఇవ్వలేదు. ఫిబ్రవరి, మార్చి నెలలో కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉనన వారికి కూడా ఏ విధమైన ప్రతిపాదనలు కూడా తయారు ఎన్నికల నేపథ్యంలో చేయలేదని పలువురు అనుకుంటున్నారు. అయితే ఈ ప్రాంతంలో సుమారు 15 స్తంభాల వరకు ఏ విధమైన ప్రతిపాదనలు లేకుండానే ఎలా వచ్చాయన్నది పలువరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ అమర్చిన స్తంభాలను గరువారం, శుక్రవారం రోజున హుటాహుటీన సిబ్బంది తొలగించారు. ఈ తొలగింపులు ఎందుకు అనేది అధికారులే తేల్చాల్సి ఉంది.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి చేస్తా : కలెక్టర్



**పాచిపెంట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం పాచిపెంట మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రీన్‌ఫీల్డ్ అంతరాష్ట్ర రహదారి నిర్మాణం పరిశీలించారు. అదేవిధంగా పెద్దగెడ్డ రిజర్వాయర్ పరిశీలించి సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో మట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో టూరిజంను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రాజెక్టులు నిర్వహణను పరిశీలించాలన్న ఆలోచనతో పాచిపెంట మండలం పెద్దగెడ్డ రిజర్వాయర్‌ను పరిశీలించినట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. రిజర్వాయర్ కాలువలు మరమ్మతులకు మంజూరు కృషి చేస్తామని తెలిపారు. అలాగే పాఠశాలలు జిల్లాలో పరిశీలించినట్లు ఆయన తెలిపారు. కోటికిపెంట పంచాయతీ నిర్వాసితుల సమస్యను సర్పంచ్ ఇ.అప్పలనాయుడు స్థలాలు ఇచ్చారు. గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యపై పరిశీలిస్తామని తెలిపారు. అలాగే పాచిపెంట ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి కొద్దిసేపు మాట్లాడుతూ హెచ్ఎం ఈశ్వరరావును విద్యాపరంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హైస్కూలో వైద్య సిబ్బంది దర్శన అవడంతో విద్యార్థులకు ఏ విధమైన తనిఖీలు నిర్వహిస్తున్నారని ఎఎస్ఎంని అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థిని రక్తనమోనాలను పరిశీలించి హిమోగ్లోబిన్ పెంచేందుకు మందులతో పాటు ఆకుకూరలు సక్రమంగా అందించే విధంగా కుటుంబ సభ్యులతో మాట్లాడాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యాల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈయన వెంట ఆర్డీఓ పాచిపెంట రెవెన్యూ తహశీల్దార్ డి.రవి, డిటిఎం రాజశేఖర్ జిల్లా కార్యాలయం అధికారి లక్ష్మీకాంత్, ఇరిగేషన్ శాఖ ఇఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పోలీస్ ఎస్కార్ట్ వాహనం రోడ్డు ప్రమాదంలో సిబ్బంది తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ఉదయం ఆమె విజయనగరం వెళ్ళి వారిని పరామర్శించారు. అలాగే ఎస్కార్ట్ పోలీసుల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అలాగే వారి ఆరోగ్య సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాలని వైద్యులకు మంత్రి సంధ్యారాణి సూచించారు.

## వరద బాధితులకు విరాళాలు



**గరివిడి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని శివరాం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విజయవాడ వర బాధితులను ఆదుకునేందుకు నడుం బిగించారు. తమవంత సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీసాల శ్రీనివాసరావు నేతృత్వంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు 5516 రూపాయలు విరాళాన్ని సమకూర్చారు. ఆ మొత్తం విరాళాన్ని ముఖ్యమంత్రి సహయ నిధికి పంపించారు. వరద బాదితులకు సాయం అందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కుమిలి రామునాయుడు, దాసరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం అందించాలి



**రామభద్రపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మంచిపౌష్టికాహారం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు సూచించారు. మండల పరిధిలో తుపపలపూడి గ్రామంలో గ్రామసందర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానిన తనిఖీ నిర్వహించారు. మెను ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని గర్భిణీలు బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి పిల్లలకు వేడి నీరు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, తహశీల్దార్ ఆకుల సులోచన రాణి, ఇన్‌చార్జి ఎంపిడివో అక్కారావు, పార్వతి, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, విఆర్ఒ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నేనెప్పుడూ ముందుంటాను : ఎంపిపి




**దత్తిరాజేరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ప్రజల కోసం గ్రామాలను అభివృద్ధికి సంక్షేమానికి నేను వ్యతిరేకం కాదని అందరినీ సమాన బావంతో చూడాలని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన ఎంపిటిసి సమక్షంలో శుక్రవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి కోసం 3117 వర్క్‌లకు గాను 129 కోట్ల రూపాయలతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి ఖర్చు చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించడమైంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, ఏవో శివాజీ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రూ. ఐదు లక్షలు బాధితులకు విరాళం ఇచ్చి విరేష్ దేవ్



**కురుపాం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం నిమిత్తం రాష్ట్ర విద్య ఐటి, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ చేతికి ఐదు లక్షల రూపాయల విరాళంను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ అందజేశారు. విజయవాడలో మంత్రి లోకేష్ చాంబర్‌లో ఐదు లక్షల రూపాయల చెక్‌ను అతనికి అందజేశారు. ఈ సందర్భంగా విరేష్‌దేవ్ మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన తుఫాన్ కారణంగా విజయవాడ ప్రాంత ప్రజలు పూర్తిగా నష్ట పోయారని వారికి సహాయం నిమిత్తం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి లోకేష్‌కు చెక్ అందజేసినట్లు విరేష్‌దేవ్ తెలిపారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం సంతాపం



**గజపతినగరం, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం ప్రకటించారు. గజపతినగరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఏచూరి పోరాటం చేసిన నాయకుడు అని గుర్తు చేశారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొంత కాలం అజ్ఞాత వాసం కూడా గడిపారని అన్నారు. రాజకీయ ప్రస్థానంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులుగా, పోలిట్ బ్యూరీ సభ్యుడుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని వివరించారు. రాజ్యసభ సభ్యులుగా రాజకీయాలకు అతీతంగా సేవలందించి మన్ననలు అందుకున్నారని అన్నారు. అనేక సమస్యల మీద పోరాటి సంకీర్ణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ ఏచూరి దేశ భవిష్యత్తు కోసం ఉద్యమాలు నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హరికృష్ణ, వేణి, ఎస్.బంగారునాయుడు, లక్ష్మి, గౌరమ్మ, సిఐటియు నాయకులు అప్పలరాజు, కృష్ణ, గోవింద, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేసిన కలెక్టర్



**పార్వతీపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో పి.కోనవలస వద్దగల చెక్‌పోస్టును జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టు కావడంతో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాని, విదులను అప్రమత్తంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. వాహనాల తనిఖీ, సిబ్బంది హాజరు రిజిష్టర్‌లను జిల్లా కలెక్టర పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిఘాను పరిశీలించారు.

## చంద్రన్నకు గణనాదుని ఆశీస్సులు ఉండాలి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, గణనాధుని ఆశీస్సులు మెండుగా ఉండాలని చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు గణనాధుని వేడుకున్నారు. శుక్రవారం నాడు స్థానిక లావేరు రోడ్డులో తెలుగుదేశంపార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు గవిడి నాగరాజు సారథ్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాధుని విగ్రహానికి తెలుగుదశం పార్టీ నాయకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందరభంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి ఎమ్మెల్యే తనయుడు కిమిడి మల్లిక్‌నాయుడు, మాజీ విప్ గద్దేబాబూరావు, రౌతు కామునాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యఓఉడు ముల్లు రమణ, పార్లమెంటనీ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మహిళా కన్వీనర్ అరతి సాహు, మహిళా ప్రతినిధి సబ్బిసోనియా తదితరులు గణనాధునికి పూజలు నిర్వహించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి జరుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మరింత శక్తిని ప్రసాదించాలని గణనాధుని మొక్కుకున్నారు. వైసిపి నాయకులకు జ్ఞానాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎంపిపి



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాని ఎంపిపి సొండి సోమేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన అభివృద్ధి పనులపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, హౌసింగ్, ఉపాధి పథకం పనులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని అలాగే కొత్తగా చేపట్టబోయే పనులకు సంబందించి ముందుగా గ్రామ సర్పంచ్ ఎంపిటిసిల సూచనలు తీసుకోవాలని సంబందత అధికారులకు ఎంపిపి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఇందుకూరి సుధారాణి, పినిశెట్టి వెంకటరమణ, ఎంపిడివో శేషుబాబు, సర్పంచ్, ఎంపిటిసిలు పలువురు శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్రదావణంతో పంటలు శ్రేష్టం



**బాడంగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

స్థానిక గూడెపువలస ఎస్‌హెచ్‌జి సభ్యులతో పలు పత్ర ద్రావణం ఎంస్టీ తులసి, ఈశ్వర్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. రెండు కేజిఉ చొప్పున పది రకాల ఆకులు పది ఈటర్ల డ్రమ్ములో వేసి రెండు రోజులు మురగపెట్టాలన్నారు. మురిగిన తరువాత పలు పత్ర ద్రావణం తయారవుతుందన్నారు. ఐదు లీటర్ల ద్రావణం వందలీటర్ల నీటిలో కలిపి వరి పంటలపైన పిచికారి చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల పొలంలో వేయడం వల్ల నత్రజని ఇస్తుందన్నారు. ఈ కార్యరకమంలో ఐసిఆర్‌పి బి.లింగరాజు, విఎఎ ఇందిరా, భవాని సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## పేదల సమస్యలపై రాజీ లేని పోరాటం చేసిన మేధావి ఏచూరి



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి పేద ప్రజలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు అన్నారు. శుక్రవారం ఏచూరిs సీతారాం మృతికి సంతాపంగా ఎల్‌కోట మండలం కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సిపిఎం పార్టీ అగ్రనేత పేదల సన్నిధి అట్టడుగు వర్గాలతో మంచి అనుబంధం ఉనన వ్యక్తి, అటు పార్లమెంటులో కేంద్ర ప్రబుత్వ ప్రజా వ్యతరిక విధానాలపై ముఖ్యంగా రైతాంగ సమ్యలపై తెలుగు ఇంగ్లీషు హింద, ఇతర బాషల్లో అనర్గళంగా కార్మికుల సమస్యలపై దళితులు, గిరినులు వ్యవసాయ కూలీలు సమ్యలపై మాట్లాడిని వ్యక్తి సీతారాం ఏచూని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యఓఉడు తరిని వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బారీ అన్నసమారాధన



**బలిజిపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని వంగాపురం గ్రామం బి.సి కాలనీలో శ్రీశ్రీశ్రీ వర సిద్ధివినాయక కమిటీ వినాయకుని సన్నిధిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా మూడు వేల మందికి అన్నదానం చేయడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పెనుగుర్తి నారాయణస్వామి మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో జరిగిందని ఇందులో ఇంకెవరు ప్రభావం లేదన్నారు. ఈ కార్యక్రమానికి ఐఎఎస్‌సంస్థకి ఎటువంటి సంబంధం లేదన్నారు.

## ప్రజలకు రక్షణ కల్పించడం మన బాధ్యత : టౌన్‌సిఐ



**సాలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ఏదైనా ప్రమాదం జరిగిన తరువాత రక్షణ కల్పంచడం పోలీసులు బాధ్యతే కాకుండా వారికి ఏ ప్రమాదం జరగకుండా రక్షణ కల్పించడం కూడా వారి బాధ్యత అని పట్టణ సిఐ అప్పలనాయుడు నిరూపించారు. ఈ మధ్య బారీ వర్షాలు పడిన కారణంగా సాలూరు మండలం పిఎస్ బొడ్డవలస దగ్గర రోడ్డుపై బారి గుంతలు ఏర్పాడ్డాయి. రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ఇబ్బందులను గమనించిన సిఐ శుక్రవారం ఉదయం రహదారి గుంతలను దగ్గరుండి పూడ్చించారు. దీంతో సహృదయం చాటుకున్న సిఐకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## నేరాల రుజువులో సూక్ష్మ ఆధారాలు కీలకం

**నెల్లిమర్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

సెంచూరిన్ విశ్వవిద్యాలయంలో ఫొరెనిక్స్ విద్యార్థులకు హెండ్లింగ్ ఆఫ్ మైక్రో స్కోప్స్ అండ్ క్రైమ్ సీన్ మేనేజ్మెంట్ అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార క్రమానికి జిల్లా కోర్టు నుంచి అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ పి.బి.ఎస్ సాయి పవిత్ర గౌరవ అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాల రుజువులకు ఫొరెనిక్స్ విభాగం సేకరించిన ఆధారాలు ఏ విధంగా దోహదపడతాయో వివరించారు. ఖరగ్‌పూర్ నుంచి మరో గౌరవ అతిథి అడ్వకేట్ కె.చిన్నరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రమణరావు, డీన్ ప్రొఫెస్ ఎంఎల్ఎస్ ఆచార్యులు, డీన్ డాక్టర్ విజయ్‌బాబు, ప్రవల్లిక, పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏవో క్షేత్రస్థాయి పరిశీలన



**బాడంగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని వీరసాగరం, తెంటువలస, డొంకినవలస గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.శిరీష క్షేత్ర స్థాయి పరిశీలన శుక్రవారం చేశారు. ప్రస్తుతం వారిలో పాముపొడ తెగుళుళ, నివారణ హెక్సకోనాజోల్ 2 ఎంఎల్ మందును లీటర్ నీటలో ఆకు ముడత ఉన్నట్లయితే కార్బొస్లైడోక్లోరైడ్ 2 గ్రాముల మందు లీటర్‌నీటికి కలిపి ఒక ఎకరాకు 200 లీటర్లు మందు ద్రవాణం చేను మొత్తం బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. అనంతరం ఇకెవైసని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు సురేష్, శరత్, మురళీ రైతులు పాల్గొన్నారు.

## రాయపూరాజుపేటలో దోమలు మందు స్ప్రేయింగ్

**కొత్తవలస, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

వియ్యంపేట పరిధిలో గల నిమ్మలపాలెం పంచాయతీలో గల రాయపూరాజుపేట గ్రామంలో జిల్లా మలేరియా అధికారి, వైద్యాదికారి ఆదేశాలు మేరకు సర్పంచ్ నిర్మలాసాయి, సెక్రటరీ అప్పారావు ఆధ్వర్యంలో వర్షకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా నివారణకి గాను ఏ బేట్ దోమల మందు స్ప్రేయింగ్ చేయించినట్లు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో జ్వరాలు ప్రబలకుండా కాలువలు పూడిక తీతలు, జ్వరాలపై ఇంటింటికి సర్వే నిర్వమించినట్లు, నీటి వనరులు క్లోరినేషన్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎం.ఎల్‌హెచ్.పి పావని, ఆశ వర్కర్స్ ఈశ్వరమ్మ, లక్ష్మి అంగన్వాడీ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వందేభారత్ హాల్ట్ కోసం డిఆర్ఎంకి వినతి : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



**పార్వతీపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ఇటీవల కేంద్రం ఆమోదించిన వందేభారత్ రైలు విశాఖపట్నం నుంచి బయలుదేరి పార్వతీపురం మీదుగా దత్తిస్గఢ్లోని దుర్గ్ వెళుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రైలుకు పార్వతీపురంలో హాల్ట్ లేకపోవడంతో ఈ విషయం పార్వతీపురం స్థానికులు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర దృష్టికి తీసుకెళ్ళగా ఆయన దీనిపై స్పందిస్తూ విశాఖ నుంచి దుర్గ్ వెళ్లే వందే భారత్ రైతుకి పార్వతీపురం హాల్ట్ ఇవ్వాలని కోరుతూ, విజయ్‌చంద్ర విశాఖ డిఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. రాయగడ, విజయనగరం, విశాఖలో హాల్ట్‌లు ఉన్నాయని జిల్లా కేంద్రమైన పార్వతీపురం ప్రాంత ప్రజలకు వందేభారత్ సేవలు అవసరం ఉందని కాబట్టి పార్వతీపురంలో హాల్ట్ ఇవ్వాలని డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిఆర్ఎం తెలియజేశారు.

## తప్పుడు పత్రాలతో సృష్టించిన వన్‌బిని తక్షణమే రద్దు చేయాలి

**రామభద్రపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండల పరిధిలో తారాపురం గ్రామంలో చింతలమ్మ తల్లి దేవాలయం భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ఆకుల సులోచనరాణి సంఘటన స్థలానికి వెళ్ళి గ్రామస్తులతో మాట్లాడారు. కొంతమంది తప్పుడు పత్రాలు సృష్టించి వన్‌బిను తక్షణమే రద్దు చేయాలని గ్రామస్తులు కరాకండీగా చెప్పారు. సుమారు 58 సెంట్లు భూమిని ఎన్నోఏళుళగా కిందట చింతలమ్మ తల్లికి దానం ఇచ్చారని అయితే ఆ భూమని అక్రమణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇటువంటి ప్రయత్నాలు తిప్పకొట్టాలని ఎంపిటిసి ప్రతినిధి దేవర చినానరావు, పిల్లా శ్రీనివాసరావు, పొట్టంగి తమ్మినాయుడు బేవర చిన్నమ్మతల్లి, దుంప బాస్కకరూవు, తదితరులు కోరారు. ఎట్టి పరిస్థితిలో ఈ భూమిని అన్యాక్రాతం అయితే గ్రామస్తులందరితో పెద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనిపై తహశీల్దార్ సులోచనరాణి వివరణ కోరగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏచూరికి ఘన నివాళి



**కొత్తవలస, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

కామారెడ్డి సీతారాం ఏచూరి కార్మిక వర ఆగలకు ఆశాజ్యోతి అని జిందాల్ డిజిఎం హెచ్.ఆర్. జి.గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం అప్పన్నపాలెం వద్ద గల జిందాల్ విశ్రాంత గదరిలో యూనిట్ హెడ్ దినేష్ శర్మ ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ సీతారం ఏచూరి కార్మికులకు ఆదర్శ ప్రాయుడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాడి అప్పారావు, నమ్మి చినబాబు, కార్మిక నాయకులు పిల్కా అప్పలరాజు, పి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం సంతాపం

**గజపతినగరం, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం ప్రకటించారు. గజపతినగరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఏచూరి పోరాటం చేసిన నాయకుడు అని గుర్తు చేశారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొంత కాలం అజ్ఞాత వాసం కూడా గడిపారని అన్నారు . రాజకీయ ప్రస్థానంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులుగా, పోలిట్ బ్యూరీ సభ్యుడుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని వివరించారు. రాజ్యసభ సభ్యులుగా రాజకీయాలకు అతీతంగా సేవలందించి మన్ననలు అందుకున్నారని అన్నారు. అనేక సమస్యల మీద పోరాటి సంకీర్ణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ ఏచూరి దేశ భవిష్యత్తు కోసం ఉద్యమాలు నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హరికృష్ణ, వేణి, ఎస్.బంగారునాయుడు, లక్ష్మి, గౌరమ్మ, సిఐటియు నాయకులు అప్పలరాజు, కృష్ణ, గోవింద, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేద్దాం : కలెక్టర్

**మక్కువ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



గిరిజన అరాధ్య దేవతగా పేరొందిన శంబర పోలమాంబ ఆలయ అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం వనంగుడి వద్ద అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శంబర గ్రామానికి సంబందించి ఏడు రహదారులను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే చదురుపూడి సమీపంలో షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయాలకు సంబందించి సుమారు రెండు ఎకరాల 46 సెంట్లు భూమి ఉందని అధికారులకు వివరించారు. ఈ సమీక్షలో ఆర్డీవో హేమలత, దేవాదాయ శాఖ సిబ్బంది, ఆలయ కార్యనిర్వాహక అధికారి, వివిఎస్ నారాయణ, మండల అధికారులు అందరూ పాల్గొన్నారు.




## పాము కాటుకు మహిళ మృతి

బూర్జ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

బూర్జ గ్రామానికి చెందిన కండ్యాపు లక్ష్మి అనే మహిళ పాముకాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం లక్ష్మి ఉదయాన్నే పొలం చూడటానికి వెళ్లింది. సాయంత్రం 6 గంటల వరకు ఆమె ఇంటికి చేరకపోవడంతో భర్త రామారావుతో పాటు కుటుంబ సభ్యులు కంగారు పడ్డారు. భర్త పొలంలోకి వెళ్లి ఆ ప్రాంతమంతా గాలించారు. చివరికి ఒక పొలంలో లక్ష్మి వెల్లకిలపడి కనిపించింది. దీంతో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వెంటనే ఆమెను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించి పాము కాటుకు గురై మరణించిందని స్పష్టం చేశారు. అందరూ వినాయక ఉత్సవాల్లో పాల్గొంటున్న ఈ తరుణంలో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆమెకు భర్త రామారావు, కుమారుడు ఉన్నారు.

## జోరుగా సాగుతున్న రోడ్డు పనులు



ఆమదాలవలస, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలంలోని కొమనాపల్లి బ్రిడ్జి నుంచి సరుబుజ్జిలి జంక్షన్ వరకు తారు రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ రహదారులకు అప్పటి వైకాపా ప్రభుత్వంలో రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్లు పనులు చేయడానికి మందుకు రాకపోవడంతో పాటు బిల్లులు మంజూరు కావని గ్రహించి కాంట్రాక్టర్ ఎవరు ముందుకు రాలేదు. ఎన్డీఏ కూటమి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా బిల్లులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ పనులు త్వరగా పూర్తి చేస్తున్నారు. ఈ రోడ్డు 5.6 కిలోమీటర్లు పొడవున నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తున్నారు. జేఈ ఆంజనేయ నాయక్ పర్యవేక్షణలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా దగ్గరుండి పనులు చేపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయిందని, నేటి ఎన్డీఏ ప్రభుత్వంలో రోడ్డు పనులు చేపట్టడంతో పరిసర ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## రాజభాషను కాపాడుకుందాం

### దేశ సమైక్యతకు వారధి హిందీ -నేడు హిందీ దివస్

కంచిలి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో అన్ని భాషల వారిని ఏకతాటిపై నిలిపేది రాజభాష హిందీ మాత్రమే. జాతీయ భాష హిందీ నేర్చుకోవడం ద్వారా ఉపాధి ఉద్యోగ, ఇతర ప్రయోజనాలతో పాటు దేశంలో ఎక్కడైనా ఉండేందుకు తిరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు హిందీ విషయంలో ఉదాసీనతగా వ్యవహరిస్తే ఉన్నత చదువులు,ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కోవల్సిన పరిస్థితి నెలకొంది. ప్రాథమిక స్థాయిలోనే హిందీ ప్రాచుర్యాన్ని తమ విద్యార్థులకు తెలియజేయగలిగితే జాతీయ భాషను గౌరవించడమే కాకుండా అన్ని రంగాల్లో సంపూర్ణ ప్రగతికి అవకాశం కలిగిందచే పరిస్తితి నెలకొంటుంది. దేశ వ్యాప్తంగా 23 ప్రచార సభలు హిందీ భాషకు సంబంధించిన డిగ్రీలు అందజేస్తున్నాయి. ఆయా ప్రచార సభల ద్వారా జిల్లాలో వందలాది మంది అభ్యర్థులు ప్రయోజనం పొందుతున్నారు. పది రాష్ట్రాల్లో మాతృభాషగా ఉన్న హిందీ మరో ఆరు రాష్ట్రాల్లో ద్వితీయ భాషగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే మూడో భాష మన రాజభాష కావడం గమనార్హం. కంచిలి మండలం బూరగాం ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పని చేస్తున్న నిరంజన్ ఖడంగా రెండు మూడు దశాబ్దాలుగా హిందీ భాషకు అందించే సేవలు ద్వారా వందలాది మంది హిందీ పండిట్‌లుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 2016లో ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు పాదయాత్రను ఏర్పాటు చేసి 78 ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ముఖ్యంగా పదవ తరగతి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి హిందీ పరీక్షలపై భయం పోగొట్టారు.హిందీ భాష నేర్చుకోవడానికి ప్రత్యేక సిలబస్ తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. విదేశీ భాషలకు అవకాశం కల్పిస్తున్న మన ప్రభుత్వాలు దేశ భాష హిందీని పక్కన పెట్టడం సరికాదు. అన్ని ప్రాంతాల వారిని ఒకటిగా నిలిపేందుకు ప్రాంతీయ భాషలకు గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఒకే భాష సూత్రాన్ని అమలు చేయాల్సి ఉంది.

## గ్యాప్ పొలంబడి



కంచిలి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం గ్రామంలో గ్యాప్ పొలంబడిలో శుక్రవారం సేంద్రీయ వ్యవసాయానికి రసాయన వ్యవసాయానికి వ్యత్యాసాలు ఏఓ ధనుంజయ తెలిపారు. 1 ఇన్‌టు 1లో సేంద్రీయ వరిదుబ్బుల సంఖ్య 28 ఉన్నాయి. దుబ్బులో పిలకల సంఖ్య 35 ఉన్నాయి. అదే విధంగా రసాయన ఎరువులు పండించిన వరిలో 30 దుబ్బులలో పిలకల సంఖ్య 24 ఉన్నాయని ఏఓ రైతులకు ఫీల్డ్‌లో చూపించడం జరిగింది. సేంద్రీయ పంట వరికి శుక్రవారం నీమాస్త్రం స్ప్రేయింగ్ చేసి రైతులకు చూపించడం జరిగింది. లీడ్ ఫార్మర్స్, రైతులు, వీఏఏలు, గణేష్ మరియు మౌనిక, మండల యాంకర్ శివానందం, ఐసిఆర్‌పిలు హాజరయ్యారు.

## రవీంద్రభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే



ఆమదాలవలస, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే వేడుకలు నిర్వహించారు. సుమారు 150 మంది తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలు పాల్గొన్నారు. పిల్లవాడిని ఎవరు ఎక్కువగా ముద్దుగా చూసుకుంటారు అని అడిగినప్పుడల్లా చాలా మంది తాతయ్య అనే సమాధానం చెబుతారు. తాతామామలను మనవళ్లు ఎక్కువగా అభిమానిస్తారు మరియు ప్రేమిస్తారు. వాళ్ల మనవలు, మనవరాళ్లు చేసిన తప్పులను సరిదిద్దుతుంటారు. వారు ఏ కుటుంబ వ్యవస్థకైనా మద్ధతు ఇస్తారు. తాతలు మా కథకులు, వ్యక్తిగత గేమ్ సెంటర్, ఇష్టమైన కుక్, మర్యాదపూర్వక ఉపాధ్యాయుల మరియు బేషరతు ప్రేమ సమూహం. వారికి అనేక పాత్రలు ఉంటాయి. మనవళ్లకి వాళ్లే హీరోలు. వారి కష్టాలు మరియు కష్టాలు గురించిన కథలు జీవితాంతం యు మనస్సులకు ఎల్లప్పుడే స్ఫూర్తినిస్తాయి. అవసరం వచ్చినప్పుడల్లా మనవళ్లను రక్షించేందుకు వస్తుంటారు. కలలు మరియు ఊహలను అభివృద్ధి చేయడంలో తాతామామలు సహాయం చేస్తారు. అవి మన ఆత్మను పెంపొందిస్తాయి. మరియు మానసిక ఎదుగుదలకు ప్రోత్సహిస్తాయి. అదే సమయంలో మనకు స్వీయ విలువ భావాన్ని ఇస్తాయి. వారు లీడర్లు మరియు ప్రేరేపకులు.వారు చిన్నారులకు భావోద్వేగ మరియు సామాజిక భద్రతా అవసరాలకు మద్ధతివ్వడం వలన వారు పోషకులుగా ఉంటారు. పెరుగుతున్న విడాకులరేటు, టీనేజ్ హింస, చిన్న వయస్సులో అవాంఛిత సంస్కృతికి అతిగా బహిర్గతం, తల్లిదండ్రుల డిమాండ్లు మరియు ఇతర సామాజిక సమస్యలతో, విలువలు ఇవ్వడంలో తాతామామల పాత్ర చాలా ముఖ్యమైనది. క్యాక్రమంలో వారి వయసును మర్చి చిన్నారులతో గ్రాండ్ పేరెంట్స్ చేసిన నృత్యాలు, ఆటపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్, చిన్నారులు, గ్రాండ్ పేరెంట్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో ఘనంగా భాషా దినోత్సవ వేడుకలు

నరసన్నపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త




సెప్టెంబర్ 14 జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా నరసన్నపేట శ్రీజ్ఞానజ్యోతి సూ క్లల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తరగతివారీగా ప్రతిభ పరీక్ష నిర్వహించారు. అనంతరం హిందీ టీచర్లు అందరికీ కూడా సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారు. విద్యార్థులందరూ కూడా హిందీ దివాస్‌గా అక్షరాల రూపంలో సమకూరి ప్రత్యేక ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మంచి ఉపన్యాసాలు చేసి మేనేజ్‌మెంట్ సభ్యులు ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

వీరఘట్టం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి తరపున వారి కార్యాలయం సిబ్బంది వాసు నాయుడుకి శుక్రవారం యుటిఎఫ్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అర్హత ఉన్న ఉపాధ్యాయులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అమలు చేసి బిల్లును మంజూరు చేయాలని, అలాగే వర్క్ అడ్జస్ట్‌మెంట్ లోపాలను సరి చేయాలని, సింగిల్ టీచర్ పాఠశాలలు కంబరవలస, కుమ్మరిగుంట, చలివేంద్రి, జె.గోపాలపురం, మహాదేవివలస, పాపంపేట, వండువ ఆడారు, నీలానగరం పాఠశాలలకు అలాగే 50రోల్ దాటిన కుంబిడి ఇచ్ఛాపురం, చినగోర పాఠశాలలతో పాటు 50 లోపు రోల్ ఉన్న యూపీ పాఠశాలలు కిమ్మి, గడగమ్మ, తూడి యూపీ పాఠశాలలో ఎస్జీటీ 1 ఉపాధ్యాయులను డివిజన్‌లో కాకుండా వీరఘట్టం మండలంలో సర్దుబాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా పరిషత్ పిఎఫ్ ఏపీజీఎల్ఐసి సమస్యలు పరిష్కరించాలని కాంప్లెక్స్ సమావేశాలన్నీ ఒకే చాట్ నిర్వహించాలని కాంప్లెక్స్ సమావేశాలన్నీ ఒకే చాట్ నిర్వహించాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, మండల శాఖ అధ్యక్షులు బోనంగి దుర్గాప్రసాదరావు, ప్రధానకార్యదర్శి కురమాన గోవిందరావు, పాల్గొన్నారు.



## కోటబొమ్మాళి ఎస్సైగా సత్యనారాయణ

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా వి.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పోలాకి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన షేక్ మహ్మద్ ఆలీ బదిలీపై నందిగాం వెళ్లారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు ఆయన స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్ అమ్మవారి విశిష్టతను ఎస్సైకు వివరించి ప్రసాదం అందజేశారు.



## ఏచూరి మృతి తీరని లోటు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు గొండు నారాయణరావు అన్నారు. ఏచూరి మరణవార్త తెలిసిన వెంటనే కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు కోటబొమ్మాళిలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవజోహార్లు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వై.వాసుదేవరావు, గణపతిరావు, మన్మధరావు, ఆనందరావు తదితరులు ఉన్నారు.

## శతశాతం పొదుపు నిధులను వాడుకుందాం

### ఎంఎంఎస్ కొత్త పాలకవర్గం ప్రమాణం

ఆమదాలవలస, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రభుత్వ సూచనల ప్రకారం పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు మండలంలో గల శతశాతం అన్ని సంఘాల్లో గల పొదుపు నిల్వలను సంఘ సభ్యుల అవసరం మేరకు అప్పుగా వాడుకుని తిరిగి సంఘానికి రీపేమెంట్ చేయడానికి కొత్త పాలకవర్గం ప్రమాణం చేశారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సమాఖ్య మహాజన సభలో కొత్తగా ఏకగ్రీవంగా ఎంపికైన మండల సమాఖ్య కార్యనిర్వాహక వర్గం అందరు గ్రామ సంఘం అధ్యక్షులు సమక్షంలో కొత్తగా ప్రమాణం చేశారు. నూతన అధ్యక్షురాలుగా తొగరాం గ్రామ సంఘం నుంచి తమ్మినేని ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా అక్కివరం గ్రామ సంఘం నుంచి రేణుకా మొహరాన్, కార్యదర్శిగా నిమ్మతొర్లాడ గ్రామ సంఘం నుంచి బోనెల రోజా, ఉప కార్యదర్శిగా కొర్లకోట గ్రామ సంఘం నుంచి అన్నెపు సరోజిని, కోశాధికారిగా మునగవలస గ్రామ సంఘం నుంచి టేకి సూర్యకుమారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా అక్కులపేట గ్రామ సంఘం నుంచి బొడ్డేపల్లి వేణమ్మ వ్యవహరించారు. ఎంపికైన కొత్త పాలకవర్గ సభ్యులతో ఎపిఎం పైడి కూర్మారావు ప్రమాణస్వీకారం చేయించారు. మండల సమైక్య అకౌంటెంట్ రోజాతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండలంలో గల అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ

వీరఘట్టం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం అదే గ్రామానికి చెందిన పొట్నూరు లక్ష్మణరావు, సుమతి దంపతుల కుమారుడు దివంగత పొట్నూరు ముఖేష్ జన్మదినం సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. సుమారు 18వేలు రూపాయలు విలువ చేసే వాటర్ బాటిల్స్‌ను ఉచితంగా పంపిణీ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు లక్ష్మణరావు సుమతి దంపతులు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ వారి కుమారుడు జ్ఞాపకార్థం విద్యార్థులకు అవసరమయ్యే వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేయడం ఎంతైనా ఆదర్శనీయమని వారన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదే విధంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా వారికి అవసరమయ్యే పెన్నులు, మిఠాయిలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సతివాడ చిన్ననాయుడు, పొట్నూరు పరిసనాయుడు ఎలియాతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి సహచర సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీడి రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణీ

### లక్షా 50 వేలు ఉద్యానవన శాఖకు అందజేత : మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



జిల్లాలో జీడి సాగు చేస్తున్న రైతులకు ఉచితంగా జీడి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంత్రి అచ్చెన్న క్యాంప్ కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా ఉద్యానవన శాఖకు 1.50 లక్షల రూపాయలు సంతబొమ్మాళి జీడి ఉత్పత్తిదారుల సంఘం ఆర్థిక భరోసా నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 150 హెక్టార్లలో జీడి సాగు చేస్తున్న రైతులందరికీ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రత్నాల ప్రసాదరావు ఆధ్వర్యంలో 30 వేలు మొక్కలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్క జీడిరైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే జీడి రైతులకు సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సాగు పరికరాలు అందజేయడానికి సిద్ధంగా ఉందని,మరికొద్ది రోజుల్లో ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా జీడి, వ్యవసాయ రైతులకు అన్ని రకాల పరికరాల కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఉద్యానవన శాఖ అధికారిణి సునీత, ఎహెచ్ఓ మంగమ్మ శంకర్‌దాసు, మాధవి, మాజీ సర్పంచ్‌లు కె.కాంతారావు, మెండ అప్పారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరిస్తా..! : మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



వివిధ పనుల కోసం తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించి న్యాయం చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మత్స్యకార శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు సూచించారు. ఇక నుంచి నేను ఉదయం పూట కార్యకర్తలు, ప్రజల సమస్యలు, వినతులు తీసుకుంటానని, రెండవ పూట గ్రామాల్లో పర్యటించి గ్రామ పరిస్థితులను తెలుసుకుని పరిష్కరిస్తానని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఎసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, పార్టీ నాయకులు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టేకుచెట్లు నరికివేతపై దర్యాప్తు



బూర్జ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని తోటవాడ పంచాయతీ పరిధిలో కొల్లివలస సమీపంలో వున్న రియల్ ఎస్టేట్ సైట్‌లో ఉన్న టేకు చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా నరికి వేయడంతో అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఆర్ రియల్ ఎస్టేట్‌ను సందర్శించారు. అక్కడ టేకు చెట్లు నరికివేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నాయని, సంబంధిత శాఖ అధికారులు అనుమతులు పొందారా లేదా అనే అంశాలపై అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ సాయికుమార్ ఆరా తీశారు. ఎక్కడైనా ఎవరైనా అనుమతులు లేకుండా చెట్లు నరికి వేసినా తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రజలు కూడా తమకు సమాచారం అందివ్వాలని కోరారు. రియల్ ఎస్టేట్‌లో టేకు చెట్లును నరికి వేయడంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం వార్త



## ఎస్టీ మాకివలసకు రాష్ట్ర కమిషన్ సభ్యులు

జలుమూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని ఎస్టీ మాకివలసలో గిరిజనులకు జరిగిన అన్యాయం గురించి పరిశీలించడానికి మరోమారు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ శనివారం రానున్నారని రాష్ట్ర ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబ యోగి తెలిపారు. అనంతరం మెళియాపుట్టి మండలం కేరాసింగివాడ గిరిజనులతో ముఖా ముఖి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం నాయకులు బెజ్జి కృష్ణ, జన్ని దాలయ్య, మన్మధరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

వీరఘట్టం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని కిమ్మి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గ్రామసర్పంచ్ గురాన రామ్మోహన్‌నాయుడు కుమారుడు గురాన జ్యోతిష్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు, పెన్నులను ఉచితంగా పంపిణీ చేస్తూ స్వీట్స్‌ను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఇటువంటి పుట్టిన రోజుల్లో విద్యార్థులకు అవసరమయ్యే వాటిని అందజేస్తే ఎంతో మేలు చేకూరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు ఎం.సునీల్, బి.వాసుదేవరావు, గ్రామ మాజీ సర్పంచ్ జి.వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం

కొత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రం కొత్తూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు సిహెచ్. అరుణ, లుకలాపు శంకరరావుల సౌజన్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు అధ్యక్షతన శుక్రవారం హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాస్థాయిలో హిందీ దివస్ సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీలలో జూనియర్ల విభాగం నుంచి జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో కాశిన సౌమ్యశ్రీ (8వ తరగతి), సీనియర్ల విభాగంలో డి.లిఖిత ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గోవిందరావు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన హిందీ దివస్ కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థినిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవాలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 4, 5 వార్డుల్లో కంద్రవీధి, కంద్రకాలనీ, అమ్మవారి గుడి, పురుషోత్తపురం, భవానీపురం అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవాలు నిర్వహించారు. పాలు, గుడ్లు పంపిణీ చేశారు. తీవ్ర పోషణ లోపం ఉన్న చిన్నారులను పునరావాస కేంద్రానికి తప్పనిసరిగా పంపాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, సూపర్‌వైజర్ నీలవేణి, కర్రి నాగరాజు, రోకళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## బొడ్డఖాళిలో ఘనంగా కుంకుమపూజలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

బొడ్డఖాళి గ్రామంలో వరసిద్ధి వినాయక మండపంలో కుంకుమపూజలు ఘనంగా నిర్వహించారు. ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 80 మంది మహిళలు పాల్గొన్నారు. కృష్ణానగర్ ప్రైవేటు మండపంలో జరిగిన కుంకుమపూజల్లో 54 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు యు.ఎస్.ఎస్. ఎస్.దేవిలను రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పశు సంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువతో సత్కరించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి నేడు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ఆదర్శంగా నిలవడంతో వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కింజరాపు సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగి వెంకటరమణమూర్తి, శ్రీనివాసరావు, గోవిందబాబా, చిన్నారావు, గిరిజాలక్ష్మిలు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. 17వ తేదీన నిర్వహించనున్న నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా పాఠశాలలకు అల్బెండజోల్ (నులిపురుగుల మాత్రలు) స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పరిషత్, వంశధార, నలంద, బ్లూమింగ్‌బడ్స్, తదితర పాఠశాలలకు కళాశాలలకు పంపిణీ చేశారు. వీటిని 17వ తేదీన అన్ని పాఠశాలల్లోను గోరువెచ్చని నీటితో విద్యార్థులకు వేయించాలని ఇందుకోసం అన్ని పాఠశాలలకు ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు వచ్చి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పలువురు ఎఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను అనగా **ఉప్పాడ శ్యామల భర్త లేటు జనార్ధన రావు బి.ఆర్.నగర్, ఆమదాలవలస పట్టణం, శ్రీకాకుళం జిల్లా** లో నా నివాసగృహం నుండి నేను వేరే ఇంటికి వెళ్లే మార్గ మధ్యలో విశాఖపట్నం, మధురవాడ గల సర్వే నెంబర్స్ **151/2బి, 151/3, 151/4బి, 151/8బి, 153/3లో** ఉన్న బ్లాక్ నెం. 26, ప్లాట్ నెం.57, మల్లయ్యపాలెం దగ్గర గల ఖాళీ స్థలంకు సంబంధించిన లింక్ **డాక్యుమెంట్ నెంబర్ :16/2004 తేది 02.01.2004** పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికి దొరికినా నా యొక్క ఫోన్ నెంబర్ **9989592379**కు లేదా పైన తెలిపిన అడ్రసుకు తెలియ జేయగలరని మనవి.

ఇట్లు

ఉప్పాడ శ్యామల, W/o లేటు జనార్ధన రావు

సెల్: 9989592379

14-9pg10.qxd:14-9pg10.qxd 1/1/02 6:16 AM Page 1



# ఈ ప్లేయర్ల స్టయిలే వేరు



## • ఒకే ఫ్రాంచైజీకి కమిట్మెంట్ • వేలంలో ఎక్కువ ధర పెట్టినా ఇతరులకు నో • ఐపిఎల్ హిస్టరీలో ఈ ఆటగాళ్లు రికార్డు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టి20 లీగ్‌లో ఒకటిగా పరిగణిస్తున్నారు. అంతే కాకుండా వరల్డ్‌లోనే అత్యంత ఖరీదైన లీగ్ హోదానుకూడా కలిగి ఉంది. ప్రతీ దేశంలోని యువ, వెటరన్ ఆటగాళ్లు ఇందులో ఆడేందుకు ఆసక్తి చూపుతారు. అయితే వీరిలో ఎంపిక చేసిన కొంత మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం వస్తుంది. ఇప్పటి వరకూ ఐపిఎల్ 17 సీజన్లలో వివిధ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించిన చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే కొంత మంది భారత్ ఆటగాళ్లు మాత్రం ఎప్పుడూ ఒకే జట్టు కోసం ఆడుతుండటం ఐపిఎల్ చరిత్రలోనే ఒక రికార్డు. మెగా వేలంలో ఇతర ఫ్రాంచైజీలు ఎక్కువ ధర పెట్టినా తన జట్టును విడిచిపెట్టే ఆలోచన చేయలేదు. వాటికి వెళ్లకుండా ఒకే జట్టులో కొనసాగుతున్న ఐదుగురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు.

ఐపిఎల్ ప్రారంభం నుండి విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంఛైజీలో భాగమైపోయాడు. ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తప్ప మరే ఇతర ఫ్రాంచైజీల తరపున ఆడకుండా ఒకే టీమ్‌లో కొనసాగుతున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిట నమోదైంది. అలాగే భారత్ జట్టు ప్రముఖ ఫాస్ట్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా స్టైల్ వేరు. మెగా వేలంలో బుమ్రా వేలంలోకి వస్తే పెద్ద ఎత్తున రేటు పెట్టి సొంతం చేసుకోవాలని పలు ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నా వారికి అటువంటి అవకాశం ఇవ్వడం లేదు. కానీ ఇతనిని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇప్పటికీ అట్టిపెట్టుకుంది. ఆ జట్టును తప్ప వేరే వాటికి వెళ్లే ఆలోచనే చేయకుండా కొనసాగుతున్నాడు. ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ తన ఐపిఎల్ కెరీర్‌ను 2013లో ముంబై ఇండియన్స్ కోసం ఆడటం ప్రారంభించాడు. ఇదే ఒరవడిలో ఇప్పటకీ కొనసాగుతూ జట్టులో భాగమయ్యాడు.

ఇక గాడ్ ఆఫ్ క్రికెట్‌గా గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ తన ఐపిఎల్ కెరీర్‌లో ముంబై ఇండియన్స్ తరపున మాత్రమే ఆడాడు. అతని ఐపిఎల్ కెరీర్ 6 సంవత్సరాలు కొనసాగింది. టెండూల్కర్ 78 మ్యాచ్‌లు ఆడి 34.84 సగటుతో 2334 పరుగులు చేశారు. అలాగే భారత్ జట్టు వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కూడా చాలా కాలంగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో భాగంగా ఉన్నాడు. ప్రస్తుతం అతను ఆ జట్టు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 2016లో రిషబ్ పంబ్ పంత్‌ను తమ జట్టులో చేర్చుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీని విడిచి పెట్టి వెళ్ల లేదు.. ఇప్పటి వరకూ 111 మ్యాచ్‌లు ఆడిన పంత్ 3284 పరుగులు చేశాడు. మరో యువ బ్యాట్స్‌మెన్ పృధ్వీ షా సారథ్యంలో 2018లో అండర్-19 ప్రపంచ కప్‌ను భారత్‌కు అందించాడు. ఆ సంవత్సరం జరిగిన ఐపీఎల్ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. అతను ఇప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగమై కీలంగా మారాడు. అతని కెరీర్‌లో 79 మ్యాచ్‌లు ఆడి 23.95 సగటుతో 1892 పరుగులు చేశాడు.



## న్యూజిలాండ్-అఫ్ఘాన్ టెస్ట్ రద్దు

### రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంకకు పయనం

**న్యూఢిల్లీ:** భారత్‌లోని నోయిడా వేదికగా ఆఫ్గనిస్థాన్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దయింది. ఈ నెల 9న ప్రారంభమై 13వ తేదీ వరకూ మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, వర్షం, నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఐదవ రోజు శుక్రవారం ఆట కూడా రద్దుయింది. దీంతో 5 రోజుల పాటు జరగాల్సిన ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ కనీసం టాస్ కూడా పడకుండానే తుడిచిపెట్టుకుపోయింది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు స్పందిస్తూ నోయిడాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆఫ్గనిస్థాన్‌తో జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు చేయబడిందని ప్రకటించింది. ఐదవ రోజు ప్రారంభంలోనే అంపైర్లు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపింది. ఈ నెల 18న ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్ కోసం బ్లాక్ క్యాప్స్ శ్రీలంకకు పయనం కానున్నారని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోపక్క నోయిడా మైదానంలోని సౌకర్యాలపై ఇప్పటికే ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు, ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇక నోయిడాకు ఎన్నడూ వచ్చేది లేదని స్పష్టం చేసింది. కాగా ఈ సిరీస్ వాస్తవానికి ఈ నెల 9న ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కుండపోత వర్షం వల్ల మైదానం ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అయితే తొలి రెండు రోజులు పగలు సమయంలో పెద్దగా వర్షం కురవనప్పటికీ మైదానాన్ని గ్రౌండ్ స్టాఫ్ సిద్ధం చేయలేకపోయారు. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే అందుకు కారణం. గ్రౌండ్‌లో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేవు. ఆ తర్వాత మరింత వర్షాలు కురియడంతో గ్రౌండ్ మొత్తం చిన్న పాటి చెరువులా తయారైంది. ఆఖరి మూడు రోజులు కనీసం ఆటగాళ్లు ఎవరూ హోటల్ నుండి స్టేడియంకు కూడా రాలేదు. అంటే నోయిడా మైదానంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. చివరకు 5 రోజులూ జరగాల్సిన ఐదు మ్యాచ్‌లు ఒక్క బాల్ కూడా పడకుండానే ముగిసిపోయాయి. ఈ టెస్ట్ క్రికెట్‌లో తమ ఉనికి చాటుకుందామని భావించిన రెండు జట్లకు నిరాశే ఎదురైంది. దీంతో న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్ జట్లు నోయిడా మైదానంలో సౌకర్యాలు లేకపోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.



## హాంకాంగ్ ఓపెన్‌లో.. భారత్ మహిళా షట్లర్లకు షాక్

**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్‌లో భారత్ మహిళా షట్లర్లకు ఊహించని షాక్ తగిలింది. త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ ద్వయం ప్రీ క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఈ మ్యాచ్‌లో రెండో సీడ్ చైనా జంట చేతిలో త్రీసా, గాయత్రీజోడీ ఓటమి పాలైంది. లీ షెంగ్, టాన్‌నింగ్‌ల ధాటికి తొలి సెట్ కోల్పోయిన భారత్ అమ్మాయిలు రెండో సెట్‌లో పుంజుకున్నారు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చారు. కానీ చివరకు 11-21, 20-22తో భారత్ జోడీ పరాజయంపాలైంది. కాగా ఇప్పటికే పురుషుల సింగిల్స్‌లో భారత్ యువకెరటం చిరాగ్ సేన్ క్వాలిఫయింగ్ రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఇక మహిళల విభాగంలో పాండా సిస్టర్స్ రుతుపర్ణ, శ్వేతపర్ణ జోడీ చైనీస్ తైపీ ద్వయం చేతిలో కంగు తింది.

## హైదరాబాద్ క్రికెట్ జట్టుకు 25 లక్షల నజరానా

### -హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు



విజేత జట్టుతో హెచ్‌సిఎ కార్యవర్గం

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ జట్టుకు హెచ్‌సిఎ అధ్యక్షులు అర్శినపల్లి జగన్మోహన్ భారీ నగదు బహుమతిని ప్రకటించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఆల్‌ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ఛాంపియన్‌గా అవతరించింది. గత రంజీ సీజన్‌లో ప్లేట్ డివిజన్‌లో అజేయ విజేతగా నిలిచిన హైదరాబాద్ ...బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ మేటి జట్లను చిత్తు చేసింది. గత సీజన్ నుంచి ఇప్పటి వరకు అజేయ రికార్డును కొనసాగించింది. దీంతో సీనియర్ మెన్స్ జట్టుకు రూ.25లక్షల బహుమతి అందజేస్తున్నట్లు హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్మోహన్‌రావు ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ ప్లేయర్లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ ఈ సీజన్‌లో గెలవడం అలవాటుగా మార్చుకుంది. సొంతగడ్డకు అవల సాధించిన విజయం ఎప్పుడు ప్రత్యేకమే. బుచ్చిబాబు ట్రోఫీసైతం ఈకోవలోకే వస్తుంది. రానున్న రంజీ సీజన్‌కు హైదరాబాద్ సిద్ధం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షులు దల్జీత్‌సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, ట్రేజరర్ సీజే శ్రీనివాస్, హెచ్‌సిఏ సీనియర్ సభ్యులు ఆగమ్‌రావు,సిఈవో సునీల్ తదతరులు పాల్గొన్నారు.

## కరేబియన్ లీగ్‌లో లూసియా కింగ్స్ హ్యాట్రిక్


### సెయింట్ కిట్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2024లో సెయింట్‌లూసియా కింగ్స్ హ్యాట్రిక్ దిశగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా లూసియా కింగ్ తమ మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రాస్ ఐలెట్ వేదికగా శుక్రవారం జరిగిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. సెయింట్ కిట్స్ బ్యాటర్లలో ఆండ్రీ ఫ్లెచర్ 62 పరుగులు, రూసోలు హాఫ్ సెంచరీలతో మెరిశారు. సెయింట్ లూసియా బౌలర్లలో అల్జారీ జోషఫ్ 2 వికెట్లు పడగొట్టగా, ఛేజ్, వీస్, సద్రక్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 174 పరుగుల లక్ష్యాన్ని సెయింట్ లూసియా కింగ్స్ 16.3 ఓవర్లలో కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ఊదిపడేసింది. లక్ష్య ఛేదనలో ఓపెనర్లు ఫాప్ డుప్లెసిస్, జాన్సెన్ చార్లెస్ విధ్వంసం సృష్టించారు. ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. చార్లెస్ 42 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 74 పరుగులు చేయగా, డుప్లెసిస్ 31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62 పరుగులు చేసి ఔటయ్యారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో హసరంగా, క్లార్క్‌సన్ తలా 2 వికెట్లు సాధించారు.

## వడ్డీరేట్ల కోతపై ఆర్‌బిఐ గవర్నర్ సమాధానం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్ల కోత ప్రారంభిస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడారు. సింగపూర్‌లో నిర్వహించిన ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరం 2024లో పాల్గొన్న ఆయన రేట్ల కోతతో పాటు వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న లక్ష్యాన్ని చేరుకోగలిగామని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. అయితే తమ లక్ష్యం 4శాతమని చెప్పారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లోనూ దీనిపై చర్చించామని తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినంతమాత్రాన, వడ్డీరేట్ల కోత వైపు తొందరపడి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఇతర కేంద్ర బ్యాంకు విధానకర్తలూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయట పడి వేగంగా పుంజుకుందన్నారు. 2021-24 మధ్య సగటున 8శాతం కంటే ఎక్కువ వాస్తవ జిడిపి వృద్ధిని నమోదు చేసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 జిడిపి వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. అతిపెద్ద వాణిజ్య రియల్ ఎస్టేట్ సంస్థలకు రుణాలు అందిస్తున్న బ్యాంకులకు షార్ట్‌సెల్లర్ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉందని, ఆయా సంస్థలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ రీతిలో పెరిగిపోతున్న ఈ రుణాలు అభివృద్ధి చెందిన, అతి తక్కువ, మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలకు ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.



## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 13:** అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల మధ్య శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా దాదాపు అదే బాటలోనే పయనించాయి. చివరకు స్వల్ప నష్టాలతో ముగిసాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణ ఇందుకు కారణం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 83,091.55 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,653.22 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 71.77 పాయింట్ల నష్టంతో 82,890 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 32.40 పాయింట్లు నష్టపోయి 25,356 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.90 డాలర్లుగా ఉంది. అదానీ పోర్ట్స్, ఐటిసి, భారతీఎయిర్ టెల్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్‌యూనిలీవర్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.62 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్సు 2,595.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## 'అవన్నీ తప్పుడు ఆరోపణలు': సెబీ చీఫ్

**ముంబై, సెప్టెంబరు 13:** తనపై వచ్చిన ఆరోపణలపై సెబి చీఫ్‌మాధవీ పురీ బచ్ తొలిసారి స్పందించారు. సెబి చీఫ్‌గా ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఆ ఆరోపణలు తప్పని, దురుద్దేశాలతో కూడినవని పేర్కొన్నారు. సెబి నిబంధనలు, మార్గదర్శకాలకు కట్టుబడి ఉన్నానంటూ పేర్కొన్నారు. ఈ మేరకు వ్యక్తిగతంగా శుక్రవారం ఓ ప్రకటన జారీ చేశారు. అదానీ గ్రూప్‌తో పాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల వ్యవహారంలో సెబి చీఫ్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీలై కావాలనే ఆమె నెమ్మదిగా దర్యాప్తు చేస్తున్నారని, ఇందుకు కారణం బచ్ గతంలో ఆ గ్రూప్‌లో పెట్టిన పెట్టుబడులు, ఒప్పందాలే కారణమని హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. ఆ పై కాంగ్రెస్ కూడా ఆమెపై విర్చలు ఎక్కుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారని, అలాగే మాధవి దర్యాప్తు చేస్తున్న కంపెనీల నుంచి ఆమె భర్త ధావల్ బచ్‌కు చెందిన కన్సల్టెన్సీ సంస్థ ఆదాయాలను ఆర్జిస్తోందన్నది ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలపై ఇంకా బచ్ స్పందించలేదంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించిన వేళ ఆమె ప్రకటన విడుదల చేయడం విశేషం.




## హిండెన్ బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్

# వాణిజ్యం

**ముంబై, సెప్టెంబర్ 13:** అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్ బర్గ్ మరోసారి తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం ఫ్రీజ్ చేసిందని ఆరోపించింది. కుట్రపూరితంగానే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని తెలిపింది. ఆ నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. గోథమ్ సిటీ స్టోరీలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేకాకుండా అకౌంట్లకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకంగా చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూపన తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ ప్రతిష్ట మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. అదానీగ్రూప్‌తో సంబంధముందని చెబుతున్నకంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్లకుపైగా నిధులను ఫ్రీజే చేసినట్లు స్విస్ సంస్థ గోథమ్ సిటీ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ స్టోరీ లింక్‌ని హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఫెడరల్ క్రిమినల్ కోర్ట్ (ఎఫ్‌సిసి) నుంచి వచ్చిన ఉత్తర్వు ప్రకారం అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జెనీవా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు చేస్తోందని తెలిపింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని వెల్లడించింది. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తులో తేలిందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ విరుచుకుపడింది.




## టిసిఎస్ ఉద్యోగులకు ఐటి శాఖ పన్ను నోటీసులు

**ముంబై, సెప్టెంబర్ 13:** ప్రముఖ ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది. సుమారు 30 నుంచి 40వేల మందికి ఈ నోటీసులు అందినట్లుతెలిసింది. మూలం వద్ద పన్ను కోత విషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్నుశాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ కథనంలోపేర్కొంది. సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టిడిఎస్‌కు సంబందించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టిడిఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటి చట్టం సెక్షన్ 143కి లోబడి సెప్టెంబరు 9న ఐటి శాఖ ఈ నోటీసులు జారీచేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు కూడా నిలిపివేసినట్లు తెలిసింది. ఐటి శాఖ నోటీసులపై స్పందించిన టిసిఎస్, అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.




## దేశీయంగా మళ్లీ ఫోర్డ్ వాహన తయారీ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 13:** అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ దేశీయ మార్కెట్లోకి మరోసారి ఎంట్రీ ఇవ్వనుంది. తమిళనాడులోని చెన్నై ప్లాంట్‌లో వాహన తయారీ చేపట్టనుంది. ఇక్కడ తయారైన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేయాలని నిర్ణయించింది. చెన్నైలో తయారీ చేపట్టనున్న విషయాన్ని తమిళనాడు ప్రభుత్వానికి తాజాగా తెలియచేసింది. ఫోర్డ్ సంస్థ 2021లోనే దేశీయంగా తయారీ నిలిపివేసింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా దిగుమతి చేసుకున్న వాహనాలు మాత్రమే విక్రయించాలని నిర్ణయించింది. గుజరాత్‌లోనిసనంద్ ప్లాంట్‌ను టాటా మోటార్స్‌కు విక్రయించేసింది. చెన్నైలోని ప్లాంట్‌ను కూడా విక్రయించాలని నిర్ణయించినప్పటికీ, ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనలో స్టాలిన్‌తో ఫోర్డ్ యాజమాన్యం చర్చలు జరిపింది. ఈక్రమంలోనే తాజా ప్రకటన వెలువడింది. కంపెనీ ఫోర్ట్ ప్లస్ గ్రోత్ ప్లాన్‌లో భాగంగా చెన్నైలోని తయారీ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. అయితే ఏ తరహా వాహనా తయారీ చేపట్టనున్నారనేది త్వరలో వెల్లడి కానుంది. ప్రస్తుతం గ్లోబల్ బిజినెస్ ఆపరేషన్స్‌లో భాగంగా తమిళనాడులో 12వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఫోర్డ్ తాజా నిర్ణయంతో రాబోయే మూడేళ్లలో 2,500 నుంచి 3వేల మేర పెరిగే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.